# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 19 నవంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 56 | వెల: రూ.6 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## ఐబొమ్మ కేసులో ఈడీ ఆరా

### హైదరాబాద్ సీపీకి ఈడీ లేఖ




**హైదరాబాద్, నవంబర్ 18 (నినాదం):** 'ఐ బొమ్మ' కేసులోకి ఈడీ రంగంలోకి దిగింది. దీనికి సంబంధించి హైదరాబాద్ సీపీకి ఈడీ లేఖ రాసింది. ఐ బొమ్మ కేసులో మనీ లాండరింగ్ జరిగినట్టు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ కేసుకి సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఈడీ రాసిన లేఖలో పేర్కొంది. ఇప్పటికే ఐ బొమ్మ యజమాని ఇమ్మడి రవి, అలియాస్ ఐబొమ్మ రవి బ్యాంక్ ఖాతా నుంచి రూ.3.5 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు.. విదేశీ బ్యాంక్ అకౌంట్ల నుంచి పెద్దమొత్తంలో రవి ఖాతాకు నిధులు ..మిగతా 2లో

# హిడ్మా ఎన్‌కౌంటర్

## అమిత్ షా డెడ్‌లైన్ కంటే ముందే..

ఏవోబీలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతి

అమిత్ షా విధించిన గడువుకు 12 రోజుల ముందే ఆపరేషన్ సక్సెస్

అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భీకర కాల్పులు

నక్సలిజం నిర్మూలనే లక్ష్యంగా కేంద్రం ఆపరేషన్

హిడ్మా మృతిని ధృవీకరించిన ఏపీ డీజీపీ



**మారేడుమిల్లి, నవంబర్ 18 (నినాదం):** మావోయిస్టు ఉద్యమానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. కేంద్ర కమిటీ సభ్యుడు, మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్ మడ్వి హిడ్మా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర కాల్పుల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. విశేషమేమిటంటే, నవంబర్ 30లోపు హిడ్మాను పట్టుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విధించిన గడువుకు 12 రోజుల ముందే భద్రతా బలగాలు ఈ లక్ష్యాన్ని ఛేదించాయి. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్-ఛత్తీస్‌గఢ్-ఒడిశా ..మిగతా 2లో



## జోరుగా ధాన్యం కొనుగోళ్లు

### ఇప్పటికే 2 లక్షల 36 వేల మెట్రిక్ టన్నులు

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, నవంబర్18(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో నేటి వరకు 2 లక్షల 36 వేల మెట్రిక్ టన్నులు సేకరించాం.. గత ఏడాదితో పోల్చితే 36 శాతం అదనంగా కొనుగోలు చేశామన్నారు. గత ఏడాది ఈ సమయానికి లక్షా 81 వేల మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగింది.. క్షేత్ర స్థాయిలో 16 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు.. గత ఏడాది 48 గంటల్లో రైతుల అకౌంట్లలో నగదు జమ చేస్తే, ఈ ఏడాది 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం.. ఇప్పటి వరకు 560 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.. అలాగే, 32 వేల 793 మంది రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది అని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఇక, ఈ సారి 6 వేల 600 మంది కౌలు రైతుల నుంచి కూడా ధ్యానం కొనుగోలు ..మిగతా 2లో



### పదిరోజుల పాటు

## వైకుంఠ ఏకాదశి దర్శనాలు

### డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు అవకాశం

మొదటి మూడు రోజులు 300, శ్రీవాణి దర్శనాలు రద్దు

పరకామణి కేసులో కుట్రదారులను చేదించాలని తీర్మానం

టిటిడి బోర్డు సమావేశ వివరాలు వెల్లడించిన ఛైర్మన్

**తిరుమల, నవంబర్ 18 (నినాదం):** శ్రీవారి భక్తులకు శుభవార్త చెబుతూ తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈసారి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నట్లు టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30వ తేదీ నుండి వచ్చే సంవత్సరం జనవరి 8వ తేదీ వరకు భక్తులకు ఈ ప్రత్యేక దర్శనావకాశం అందుబాటులో ఉండనుంది. టిటిడి బోర్డు సమావేశ వివరాలను ఛైర్మన్ బిఆర్ నాయుడు మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. పది రోజుల కాలంలో 182 గంటల దర్శన సమయం ఉండగా.. అందులో 164 గంటలు సాధారణ భక్తులకే ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు ..మిగతా 2లో

### ఇక ప్రతి కుటుంబానికి

## రూ.25 లక్షల ఆరోగ్య బీమా

### నీలాయపాలెం విజయ్ కుమార్

ఏపీలో ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ పాలసీ

వైద్య సేవల కవరేజ్ రూ.25 లక్షలకు పెంపు

పేద, ధనిక వర్గాలందరికీ ఈ పథకం వర్తింపు

గతంలోని వేర్వేరు ప్యాకేజీల విధానానికి స్వస్తి

రాష్ట్రవ్యాప్తంగా 1.63 కోట్ల కుటుంబాలకు మేలు



**విజయవాడ, నవంబరు 18 (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' అనే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టిందని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ ..మిగతా 2లో



### సత్యసాయి

## శతజయంతి ఉత్సవాలు

### హాజరైన నటి ఐశ్వర్యా రాయ్, సచిన్ టెండుల్కర్

**పుట్టపర్తి, నవంబర్ 18 (నినాదం):** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తికి ప్రముఖ సినీ నటి ఐశ్వర్యరాయ్, భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తరలివచ్చారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు హాజరయ్యారు. సాయి కుల్వంత్ హాల్‌లో బాబా మహా సమాధిని సినీ నటి ఐశ్వర్యరాయ్ దర్శించుకున్నారు. అటు, సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు హాజరయ్యేందుకు భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కూడా పుట్టపర్తి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయంలో సచిన్ టెండూల్కర్‌తో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అంతకుముందు, సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని సచిన్ టెండూల్కర్ దర్శించుకున్నారు.

### నేడు సత్యసాయి, కడప జిల్లాల్లో

## సీఎం చంద్రబాబు పర్యటన

పుట్టపర్తిలో ప్రధాని మోదీతో కలిసి సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరు 2

కడప జిల్లా నుంచి 'అన్నదాత సుఖీభవ' నిధుల విడుదల

### హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ

## బెజవాడలో కలకలం

### భారీగా నక్సల్స్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

27 మంది మావోలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడి

**విజయవాడ, నవంబరు 18 (నినాదం):** మావోయిస్టు అగ్రనేత మడ్వి హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ విజయవాడలో మావోయిస్టుల కలకలం రేగింది. కానూరు కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ నిర్వహించారు. మావోయిస్టులు ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఈ క్రమంలో విజయవాడ నగరంలో భారీగా 27మంది మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో అక్టోపస్, గ్రే హౌండ్స్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి 27 మంది మావోలను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై కృష్ణా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా ఎన్ కౌంటర్ అనంతరం కొత్త ఆటోనగర్‌లో 27 మందిని అదుపులోకి తీసుకున్నామని.. నేడు ఇది చాలా మేజర్ ఆపరేషన్ అని చెప్పుకొచ్చారు. దేవ్ జీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు, అతనితో పాటు ఉన్న తొమ్మిది మంది ప్రొటెక్షన్ టీంను పట్టుకున్నామన్నారు. మిగతా వారు కూడా ..మిగతా 2లో



### ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధంతో

## ఏపీలోకి మావోలు

2

ముందస్తు సమాచారంతోనే కూంబింగ్

అదే క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా హతం

అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడి

### 21న జాతీయ రహదారుల

## దిగ్బంధం

### పత్తి, సోయాబిన్ పంటలను వెంటనే కొనాలి

పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి

ఆదిలాబాద్ పత్తి మార్కెట్ సందర్శించిన కెటిఆర్



**ఆదిలాబాద్, నవంబరు 18 (నినాదం):** అన్నదాతలకు మద్దతుగా ఈ నెల 21న జాతీయ రహదారుల దిగ్బంధం నిర్వహించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ అన్నదాతలు భారీగా తరలి రావాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతాంగం ముఖ్యంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆందోళన చేపడుతున్నామని అన్నారు. ఈ క్రమంలో ..మిగతా 2లో

## కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం



### 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో 10శాతం ఉంటాం

ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్‌తో మార్పు

వేగంగా అనుమతులు లభిస్తేనే పురోగతి సాధ్యం

పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 18 (నినాదం):** హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నట్లు సిఎం రేవంత రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు. హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం వెల్లడించారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయి. కేంద్రం సహకరించకుంటే ..మిగతా 2లో



# నేడు సత్యసాయి, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

**పుట్టపర్తిలో ప్రధాని మోదీతో కలిసి సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరు**

**కడప జిల్లా నుంచి 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధుల విడుదల**

**46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ**

**రైతులతో ముఖాముఖి, స్థానిక కేడర్‌తో సమావేశం కానున్న ముఖ్యమంత్రి**

**అమరావతి, నవంబర్18(నినాదం):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొననుండగా, కడప జిల్లాలో 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు. సీఎం చంద్రబాబు మంగళ వారం సాయంత్రమే హైదరాబాద్ నుంచి నేరుగా పుట్టపర్తికి చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. బుధవారం ఉదయం 9:25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి రానున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 10 గంటలకు ప్రధానితో కలిసి సాయి కుల్వంత్ హాల్‌లోని భగవాన్ శ్రీ సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటారు. ఆ తర్వాత శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల్లో ఇరువురు నేతలు పాల్గొంటారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం, మధ్యాహ్నం 1:15 గంటలకు ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనకు బయలుదేరుతారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రికి చేరుకుని అక్కడ 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేసి, అనంతరం ప్రసంగిస్తారు. ఈ రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 7,000 చొప్పున మొత్తం రూ. 3,135 కోట్లను ప్రభుత్వం జమ చేయనుంది. ఇప్పటికే ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన తొలి విడతగా అర్హులైన రైతులకు రూ. 7,000 చొప్పున ప్రభుత్వం అందిం చింది. తాజా విడతతో కలిపి ఈ పథకం ద్వారా రెండు విడతల్లో రైతులకు మొత్తం రూ. 6,309.44 కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది. పెండ్లిమర్రిలో నిధుల విడుదల కార్యక్రమానికి ముందు సీఎం స్థానిక గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటారు. ప్రభుత్వ కార్యక్రమం ముగిసిన తర్వాత స్థానిక పార్టీ కేడర్‌తో సమావేశమై, రాత్రికి అమరావతికి తిరిగి రానున్నారు.



## జోరుగా ధాన్యం కొనుగోళ్లు

మొదటి పేజీ తరువాయి...

చేశామని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. రైతులకి ఇబ్బందులు కలగకుండా అవసరమైన రూ. 6 కోట్ల 34 లక్షల గన్ని బ్యాగ్స్ సిద్ధంగా ఉంచాం.. 32 వేల లారీలకు జీపీఎస్ అనుసంధానం చేసాం.. 50 వేల టార్పాలిలను సిద్ధం చేశాం.. ఇందులో 19 వేల టార్పాన్లను రైతు సేవ కేంద్రాల ద్వారా ఉచితంగా అందిస్తున్నాం.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పెట్టుకుందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు.

## ఐబొమ్మ కేసులో ఇడి ఆరా

మొదటి పేజీ తరువాయి...

బదిలీ అయినట్టు భావిస్తున్నారు. నెలకు రూ.15లక్షలు క్రిప్టో వాలెట్ నుంచి రవి ఖాతాకు బదిలీ అయినట్టు తెలుస్తోంది. వీటిపై ఈడీ దర్యాప్తు చేయనుంది. మరోవైపు.. ఈ కేసుకి సంబంధించిన రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఐ బొమ్మ రవి నేరాన్ని అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఐ బొమ్మ, బప్పం టీవీ పేరు మీద 17 వెబ్సైట్లు నిర్వహించినట్లు గుర్తింపు. క్రిప్టో కరెన్సీ వాలెట్ నుంచి రవి ఎన్నారై ఖాతాలకు నగదు బదిలీ చేశాడు. ఐబొమ్మ రవిని పట్టించిన రెండు డొమైన్లు ఒక డొమైన్ అమెరికాలో.. మరొక డొమైన్ అమీర్‌పేట్‌లో రిజిస్టర్ చేసిన రవి. విదేశీ పౌరసత్వం తీసుకున్న ఐ బొమ్మ రవి. దేశ డిజిటల్ భద్రతకు రవి ప్రమాదకరం అని పోలీసులు తెలిపారు.

## ఐబొమ్మ రవిని ఎన్‌కౌంటర్ చేయాలి

**నిర్మాత సి.కళ్యాణ్ సంచనల వ్యాఖ్య**

**హైదరాబాద్, నవంబర్18(నినాదం):** మూవీ పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు రవిని ఎన్ కౌంటర్ చేయాలని ప్రముఖ నిర్మాత సీ. కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలుగు ఫిలిం ఛాంబర్ మీడియా సమావేశం నిర్వహించింది. మూవీ పైరసీకి పాల్పడుతోన్న ఐబొమ్మ రవిని అరెస్ట్ చేసినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్ చెప్పారు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులు. అనంతరం ఛాంబర్ ప్రతినిధులు మూవీ పైరసీపై మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్మాత సీ. కల్యాణ్ మాట్లాడుతూ.. కోట్లు పెట్టి సినిమా తీస్తే పైరసీ చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైరసీతో మూవీ ఇండస్ట్రీకి వేల కోట్ల నష్టం వాటిల్లేలా చేసిన రవిని అరెస్ట్ చేసిన ప్రభుత్వానికి, పోలీస్ డిపాటమెంట్ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సినీ ఇండస్ట్రీ తరుఫున త్వరలో సన్మానిస్తామని చెప్పారు. నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలోనే అత్యుత్తమంగా తెలంగాణ పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని ప్రశంసించారు. ఐబొమ్మ సైట్ నిర్వాహకుడు రవిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు చాలా కష్టపడ్డారని కొనియాడారు. బడ్జె పెంచి సినిమా టికెట్ రేట్లు భారీగా పెంచుతున్నారని.. ఇది తప్పన్నారు. బ్జడెట్‌లో 90 శాతం ఆర్టిస్టులకి ఇస్తున్నారని.. ఆ భారం ప్రేక్షకుల మీద పడుతుందని అన్నారు. చిత్ర పరిశ్రమకు పెను సవాలుగా మారిన 'ఐబొమ్మ' పైరసీ వెబ్‌సైట్ కింగ్‌పిన్ ఇమ్మడి రవి అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. దమ్ముంటే నన్ను పట్టుకోండి అంటూ పోలీసులకే సవాల్ విసిరిన రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. విదేశాల నుంచి హైదరాబాద్ వచ్చిన రవిని కూకట్‌పల్లిలో అదుపులోకి తీసుకుని కటకటాల్లోకి నెట్టారు.

# 21న జాతీయ రహదారుల దిగ్బంధం

మొదటి పేజీ తరువాయి...



కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో పత్తి, సోయా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కేటీఆర్‌కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతన్నలకు ఇచ్చిన హామీలన్నింటిని పక్కన పెట్టిందని, కనీసం పండిన పంటలను అమ్ముకోవడంలో కూడా సహకారం అందించడం లేదని తెలిపారు. రైతన్నల సమస్యల పరిష్కారానికి పోరాటాలు మాత్రమే మార్గం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని రకాల పోరాటాలను చేసేందుకు మా పార్టీ సంసిద్ధంగా ఉన్నది. పార్టీ రైతన్నలకు అండగా ఉంటుంది. మొన్న ఆత్మహత్య చేసుకున్న హడావు దీపక్ కుటుంబానికి పార్టీ తరఫున కొంత ఆర్థిక సహాయం చేస్తాం. వెంటనే ప్రభుత్వం పంటల కొనుగోలు కోసం ఫింగర్‌ప్రింట్ల నిబంధన, కేవలం 12 శాతం తేమ ఉండాలన్న నిబంధన, ఎకరానికి ఏడు క్వింటాల మాత్రమే కొంటామన్న నిబంధన ఇవన్నీటిని వెంటనే ఎత్తివేయాలి. కిసాన్ కపాస్ యాప్ సంబంధం లేకుండా పంట కొనుగోలు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు అని అంటే ఎందుకు ఈ రోజు అదిలాబాద్ మార్కెట్ యార్డ్‌ని బంద్ పెట్టారు. మార్కెట్ యార్డులో రైతన్నలను కలుస్తామంటే ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు కల్పించింది. చరిత్రలో ఎప్పుడు లేనంత దారుణంగా పత్తి కొనుగోలు సోయా రైతుల పరిస్థితి మారింది. కిసాన్ కపాస్ మొబైల్ అప్లికేషన్ అని తీసుకువచ్చి దాని ద్వారానే పంటలు కొంటాం అంటున్నారు. మరి కనీసం ఫోన్లు లేని రైతన్నల పరిస్థితి ఏమిటి? ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ అన్నిచోట్ల ఉండదు. మరి ఇలాంటి సందర్భంలో రైతన్నల పరిస్థితి ఏమిటో చెప్పాలి అని కేటీఆర్ అడిగారు. రాష్ట్రంలో భారీగా అకాల వర్షాలు పడినందు వలన పత్తి తేమశాతం ఎక్కువగా ఉన్నది. చలి కూడా గతంలో కంటే ఎక్కువగా ఉన్నది అందుకే పత్తిలో తేమశాతం ఉన్నది. గతంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం పైన ఒత్తిడి తీసుకొచ్చి 20 నుంచి 22 శాతం తేమ ఉన్న పంటను కూడా కొనిపించాము. కానీ ఇప్పుడు కేవలం 12 శాతం తేమ ఉంటే కూడా కొనుగోలు చేయము అని చేతులు ఎత్తేసింది. రైతులు పంటలు అమ్ముకోలేక ఆత్మహత్యలు చేసుకుంటే కూడా పట్టించుకునే వారు లేరు కనీసం అడిగే వారు కూడా లేరు. కనీసం ఇప్పటిదాకా లక్ష క్వింటాళ్ల పంట కూడా కొనలేదు. ప్రైవేట్ వాళ్లతో ప్రభుత్వం కుమ్మక్కై రైతుల పంటను దోచుకుంటున్నది అని అనిపిస్తున్నది. లేకుంటే రైతన్నలకు ఎన్ని సమస్యలు వచ్చిన స్పందించకుండా ఉండదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కనీస మద్దతు ధర రూ. 8, 100 రైతుకు దక్కాల్సింది కానీ ఐదారు వేలు కూడా దక్కడం లేదు. సోయాబీన్ అమ్మకానికి సంబంధించి ఫింగర్ ప్రింట్ కావాలని చెప్పి ఒక నిబంధన పెట్టి అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారు. సొంత తల్లిదండ్రుల పేరు మీద ఉన్న పంటలు బిడ్డలు అమ్మాలంటే కూడా కొనుగోలు చేయడం లేదు. పత్తి పంట ఎకరానికి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొంటామనే ఒక అర్థరహితమైన నిబంధన పెట్టారు. ఆదిలాబాద్‌లో ఉన్న భూసార పరిస్థితుల వలన పది పదిహేను క్వింటాళ్ల వరకు ఎకరానికి పండుతుంది మరి మిగిలిన పంటను ఎక్కడ అమ్ముకోవాలి. ఈరోజు మేము రైతన్నలను కలవడానికి వెళ్తున్నామని తెలుసుకున్న ప్రభుత్వం నాటకాలు మొదలుపెట్టారు అని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రంతో వీడియో కాన్ఫరెన్స్ అంటూ నాటకాలు మొదలుపెట్టారు. కానీ నిన్న జరిగిన క్యాబినెట్లో 50 శాతానికి పైగా తెలంగాణ జిల్లాలో పండుతున్న పత్తి పంట పైన కనీసం మాట్లాడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు సరఫరా నుంచి మొదలుకొని యూరియా సప్లై దాకా చివరికి పంట అమ్మకానికి సంబంధించి కూడా తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. రాష్ట్రంలో రైతన్నల పంటలు కొనుగోలు చేసే పరిస్థితులు కూడా లేవు. దేశంలోనే అత్యుత్తమ పంటను పండించే రాష్ట్రం తెలంగాణ కానీ ఇక్కడి తెలంగాణ ప్రభుత్వం మాత్రం పట్టి రైతన్నలను పట్టించుకోవడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. దేశంలో అద్భుతమైన నాణ్యత కలిగిన పత్తి పంట పండుతుంటే కేంద్రంలోని బిజెపి మాత్రం విదేశాల నుంచి పత్తిని దిగుమతి చేయించుకుంటుంది. పైగా ఇప్పటిదాకా ఉన్న దిగుమతి సుంకాలన్నింటిని ఎత్తివేసింది. కేవలం ఇతర దేశాల్లోని సరఫరాదారులతో చేసుకున్న ఒప్పందాల కోసమే తేమ శాతం, మొబైల్ అప్లికేషన్ , ఎకరాకు 7 క్వింటాళ్ల వంటి అర్థరహితమైన నిబంధనలు పెట్టి విదేశీ సరఫరాదారులతో చేతులు కలిపేందుకే దేశంలోని రైతన్నల నుంచి బిజెపి దేశంలోని రైతన్నల నుంచి పత్తి పంట కొనుగోలు చేయడం లేదు. కేంద్రం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురాకుండా కేవలం ఎన్నికలు, రాజకీయాలపైన మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం వలన ఇన్ని సమస్యలు వచ్చాయి. ఇప్పటిదాకా పత్తి కొనుగోలు చేయాలని కనీసం కేంద్రం పైన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురాలేదు అని కేటీఆర్ నిలదీశారు. అధిక వర్షాల వలన నష్టపోయిన రైతన్నలందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం చెల్లించాలి. నష్టపోయిన ప్రతి రైతన్నకు ఎకరానికి 20000 చొప్పున కనీస నష్టపరిహారం చెల్లించాలని పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. స్థానిక బిజెపి, కాంగ్రెస్ నేతలు తమ ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చి రైతన్నలకు న్యాయం చేయాలి. వెంటనే ఇక్కడి కేంద్ర మంత్రులు, తెలంగాణ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేలా స్థానిక రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుపోవాలి. లేకుంటే వారి పైన రైతన్నల పోరాటం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.



## కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్‌ఆర్‌ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సి ఉందన్నారు దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించుకున్నట్లే మేం తెలంగాణ మోడల్ తీసుకొచ్చాం. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్లే మేం మూసీ పునరుజ్జీవం చేస్తున్నాం. గుజరాత్‌కు మోదీ ఇచ్చిన సహకారాన్నే మేం తెలంగాణకు కోరుతున్నాం అని వివరించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. తరవాత అభివృద్ధి గురించే మాట్లాడుతామని అన్నారు. అభివృద్ధిలో దూసుకు వెళ్లాలన్నదే తమ అభిమతమని అన్నారు. మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదని, టోక్యో, సింగపూర్ లాంటి వాటితోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఏపీ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభాయ్ మోహన్‌లాల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధంతో ఏపీలోకి మావోలు

**ముందస్తు సమాచారంతోనే కూంబింగ్**

**అదే క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా హతం**

**అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడి**

పాడేరు, నవంబర్ 18 (నినాదం): ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధం, దాడులు పెరగడంతోనే మావోలు ఎపి వైపు వచ్చారని, అలా ఇక్కడ ఎన్‌కౌంటర్‌కు గురయ్యారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై పోలీసులు ఉక్కుపాదం మోపటం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అటవీ ప్రాంతానికి వారు చేరుకున్నారన్నారు. మావోయిస్టుల ఉద్యమాలకు ప్రజాదరణ లేదని పేర్కొన్నారు. జనజీవనస్రవంతిలోకి రావాలంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన పిలుపు నిచ్చారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. ఇప్పటికే మృతి చెందిన మావోయిస్టుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని చెప్పారు. మంగళవారం ఉదయం 6.30 నుంచి 7.30 గంటల మధ్య ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్ వివరాలను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్.. వివరించారు. మరో ఐదుగురు మావోయిస్టులు ఘటనా స్థలం నుంచి తప్పించు కున్నారన్నారు. వారి కోసం కూంబింగ్ కొనసాగుతోందని చెప్పారు. మరణించిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా 28 హింసాత్మక సంఘటనల్లో పాల్గొన్నారని వివరించారు. అతడిపై అనేక రివార్డులు ఉన్నాయని గుర్తు చేశారు. హిడ్మా కదలికలపై గత మూడు వారాలు నుంచే సమాచారం ఉందన్నారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతోపాటు అతడి అనుచరులు మరణించారని విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి ధృవీకరించారు. మంగళవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కోసం కూంబింగ్ నిరంతర పక్రియగా కొనసాగుతుందన్నారు. అలాగే మావోయిస్టుల కదిలకపై నిఘా ఉంటుందని తెలిపారు. మావోయిస్టులపై ఇతర రాష్ట్రాల్లో పోలీస్ నిఘా అధికంగా ఉండడంతో అగ్రనేతలంతా ఏవోబీలోకి ప్రవేశిస్తున్నారని వివరించారు. విశాఖ రేంజ్‌లో మావోయిస్టులకు ఆశ్రమ పొందేందుకు చోటు లేదన్నారు. భవిష్యత్తు ముందని..గంజాయి వద్దని యువత ఆయన సూచించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా చైతన్యం కల్పించడం కోసం అభ్యుదయ సైకిల్ యాత్ర చేపట్టామని డీఐజీ స్పష్టం చేశారు. అనంతరం నర్సీపట్నం డి.ఎస్.పి కార్యాలయంలో వార్షిక తనిఖీల్లో భాగంగా వివిధ నేర చరిత్రలపై రికార్డులను విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి పరిశీలించారు.

## హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ బెజవాడలో కలకలం

మొదటి పేజీ తరువాయి...

నక్సల్ ఆపరేషన్‌లో కీలకంగా ఉన్నట్లు చెప్పారు. డీజీపీ పర్యవేక్షణలో ఈ మొత్తం నడిచిందని తెలిపారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను బుధవారం డీజీపీ వెల్లడిస్తారని అన్నారు. వెపన్స్ కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచే వారంతా వివిధ మార్గాల్లో విజయవాడకు వచ్చినట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో 21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నారన్నారు. రాష్ట్ర పోలీసుకు వచ్చిన సమాచారంతో ఈ ఆపరేషన్ మొత్తం సాగిందని తెలిపారు.హిడ్మా ఇక్కడ నుంచే వెళ్లారనేది ఇంకా స్పష్టత లేదని ఎస్పీ అన్నారు. వారందరినీ పూర్తిగా విచారణ చేశాక వివరాలు తెలుపుతామని.. పోలీసులకు ఉండే ఫోర్స్‌తో వారు ఎదురు తిరిగలేరన్నారు. ఐదు జిల్లాల్లో నేడు ఈ ఆపరేషన్ జరిగిందని.. కృష్ణా జిల్లా పరంగా తమ ఆపరేషన్ వివరాలు తెలియజేసినట్లు చెప్పారు. డేటా మొత్తం తీసుకుని, విచారణ ముగిశాక అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. ఇది ఇండస్ట్రియల్ ఏరియా అని.. లేబర్ చాలా మంది ఉంటారని తెలిపారు. బయటి రాష్ట్రాల నుంచి వచ్చే వాళ్ల లాగానే మావోయిస్టులు కూడా వచ్చారని.. తమకు సమాచారం వచ్చాక నిఘా పెట్టి నేడు పట్టుకున్నామని వెల్లడించారు. గన్నవరం, పెనమలూరు, కంకిపాడు పోలీసు టీంలు పాల్గొన్నాయన్నారు. మావోయిస్టులు ఏదో ప్రణాళికతోనే ఇక్కడ మకాం వేశారని.. అన్ని విషయాలు విచారణ అయ్యాక చెబుతామని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు.

## హిడ్మా ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

సరిహద్దుల్లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో హిడ్మా తీవ్ర గాయాలతో మరణించాడు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కీలకమైన మావోయిస్టు డాక్యుమెంట్లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ పరిణామంపై ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా స్పందించారు. "ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతోనే ఈ ఆపరేషన్ చేపట్టాం. నక్సలిజం నిర్మూలనలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది" అని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రణాళికలో భాగంగానే హిడ్మా లాంటి అగ్రనేతలే లక్ష్యంగా బలగాలు ముందుకు సాగుతున్నాయి. హిడ్మా మృతితో మావోయిస్టు అండర్‌గ్రౌండ్ నెట్‌వర్క్‌కు కోలుకోలేని దెబ్బ తగిలినట్లయిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ విజయంతో బలగాలు ఆ ప్రాంతంలో కూంబింగ్‌ను మరింత ముమ్మరం చేశాయి.

# పదిరోజుల పాటు వైకుంఠ ఏకాదశి దర్శనాలు

మొదటి పేజీ తరువాయి...



టీటీడీ తెలిపింది. మొదటి 3 రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.. వైకుంఠ దర్శనాల ప్రారంభయ్యే మూడు రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనం రద్దు చేయబడ్డాయని.. జనవరి 2 నుండి టికెట్ కేటాయింపు ఉంటుందని ప్రకటించింది.. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రూ.300 దర్శన టికెట్లు 15, 000 వేల చొప్పున విడుదల చేయనున్నారు.. శ్రీవాణి దర్శనాలకు సంబంధించిన టికెట్లు 1, 000 చొప్పున అందుబాటులో ఉంచుతారు.. ఈ టికెట్లు సాధారణ పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా జారీ అవుతాయి. మొదటి మూడు రోజులకు ఈ-డిప్ సిస్టమ్ ద్వారా అంటే, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1వ తేదీల దర్శనాలకు అనుమతి ఇస్తారు.. ఈ-డిప్ ద్వారా టికెట్లు కేటాయింపు జరుగుతుంది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేన్ అవకాశం ఉంటుంది.. డిసెంబర్ 2న లాటరీ విధానంలో ఎంపికైన వారికి టోకెన్ల కేటాయిస్తారు.. టీటీడీ వెబ్‌సైట్‌తో పాటు.. మొబైల్ యాప్, వాట్సాప్ సిస్టమ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, టోకెన్ కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. వైకుంఠ ద్వారా దర్శనం సందర్భంగా స్థానికులకు ప్రత్యేక కేటాయింపులు చేసింది టీటీడీ.. తిరుమల?తిరుపతి ప్రాంత భక్తులకు.. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకి 5, 000 టోకెన్లు కేటాయించ నున్నారు. ఈ ఏడాది వైకుంఠ దర్శనాల సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనం, ప్రత్యేక దర్శనం ఏడు రోజులపాటు రద్దు చేయబడింది. అత్యవసరంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే దర్శనం కల్పించబడుతుంది అని టీటీడీ స్పష్టం చేసింది.. క్యూలైన్‌లో నేరుగా నిల్చుని వచ్చే భక్తులకు కూడా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. తిరుమలలో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కాగా, వైకుంఠ ద్వారా దర్శనానికి ప్రతీ ఏడాది భక్తులు తిరుమలకు పెద్ద సంఖ్యలు తరలివచ్చే విషయం విదితమే. ఇకపోతే పరకామణి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, ఎవ్వరినీ వదలరాదని బోర్డు కోరింది.తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. పరకామణి చోరీ ఘటనపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోక్ అదాలత్‌లో రాజీ వెనుక కుట్రదారులను తేల్చేలా విచారణ జరపాలని తీర్మానం చేశారు. గతంలో నమోదైన కేసు పరిధి పరిమితంగా ఉండటంతోపాటు, ఇటీవల కాలంలోనూ మరికొన్ని చోరీ ఘటనల దృష్ట్యా మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. అలాగే అమరావతిలో వేంకటేశ్వరాలయం శంకుస్థాపనలో సిఎం పాల్గొంటారని ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు.

# ఇక ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఈ విధానం ద్వారా పేద, ధనిక అనే తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల వరకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు బీమా సంస్థ ద్వారా క్యాష్‌లెస్ వైద్యం అందుతుందని, ఆపై అయ్యే ఖర్చును రూ.25 లక్షల వరకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరిస్తుందని వివరించారు. ఈ పాలసీతో రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ కింద వేర్వేరు ప్యాకేజీలు, రేట్లతో ప్రజలను గందరగోళానికి గురిచేశారని విజయ్ కుమార్ ఆరోపించారు. కానీ, కూటమి ప్రభుత్వం అన్నింటినీ ఒకే ప్యాకేజీ కిందకు తీసుకొచ్చి, అందరికీ ఒకే ప్రమాణాలతో నాణ్యమైన వైద్యం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2, 493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లోని 31 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

ఈ మార్పుల వల్ల ప్రస్తుత లబ్ధిదారులకు ఎలాంటి నష్టం జరగదని, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల భద్రతకు కూడా ఢోకా లేదని హామీ ఇచ్చారు. పాలసీ నిర్వహణ కోసం రాష్ట్రాన్ని శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు జోన్-1గా, గుంటూరు నుంచి రాయలసీమ వరకు జోన్-2గా విభజించినట్లు చెప్పారు. "ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీతో ఏపీని దేశంలోనే ఆరోగ్య రోల్ మోడల్‌గా నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని విజయ్ కుమార్ అన్నారు.

# BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా HYDERABAD - GAJULA RAMA RAM బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 17.02.2026 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, H No. 02/129. Plot. No: 11,12, Near Gajularamaram Chowrasta, KPHB Road, Gajularamaram, Telangana State, Pin - 500055.
Ph: 04023090459 / 09188902259 / 08138911767.
Email: mggaj3645@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise



IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE:MEDCHAL MALKAJGIRI:AT KUSHAIGUDA.
SOP. No. 41 OF 2025

Between:
Madhusudan Chakravarthy & another ..PETITIONERS
All other concerned
AND
..RESPONDENTS

TO.
All others concern.

Please take notice that the above named PETITIONERS, as the legal heirs of late K. INDUMATHI, filed the above SOP NO. 41 OF 2025 for grant of succession certificate. The said case was posted to 10-12-2025 for the appearance of general public. If any person/s interest or claim hereby required to be appeared before the above said court on 10-12-2025 at 10:30 AM failing which the matter will be decided as per record.

(BY ORDER OF THE COURT)

G.V.R.V.REDDY
J.B.KAVITHA
Advocate s
6-3-609/10,
ANAND NAGAR,
Hyderabad-4
(9849030620)



# చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకము)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి) లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/తనఖాదారు(లు)/సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినందున) వారి యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైనీ(లు)కు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ. లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం(లు): HL21HBD000093754<br>1. శ్రీ/శ్రీమతి బీసు శ్రీకాంత్<br>2. శ్రీ/శ్రీమతి బీసు భావన<br>క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 2-6-88/6/1సి, రాం నగర్, భువనగిరి, నల్గొండ, బస్టాప్ దగ్గర, నల్గొండ, తెలంగాణ-508116 క్ర.సం. 1 & 2 ల చిరునామా: ఫ్లాట్ నెం. 206, 2వ అంతస్తు, భువనగిరి గ్రా॥, భువనగిరి గ్రా॥, భువనగిరి మం॥, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508116. | 11-03-2025 నాటికి బకాయి రూ. 31,18,780/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల పద్దెనిమిది వేల ఏడు వందల ఎనభై మాత్రమే) | తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి గ్రా॥ మరియు మం॥ వద్ద భూమి ఆవరణ సర్వే నెం. 201/భాగములో ఎ. 0-31 గుంటల విస్తీర్ణము, సర్వే నెం. 202/భాగములో ఎ. 1-00 గుంటల ఏరియా మరియు సర్వే నెం. 203/భాగములో ఎ. 0-07 గుంటలు, మొత్తం భూమి ఎ. 1-38 గుంటల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం. 201 లోని భూమి, దక్షిణం: సర్వే నెంలు. 202 & 203 లలోని భూమి, తూర్పు: రోడ్డు, పడమర: సర్వే నెంలు. 201 & 202 లలోని భూమి. | [illegible] | రూ. 32,40,000/- (రూపాయలు ముప్పై రెండు లక్షల నలభై వేలు మాత్రమే)<br>రూ. 3,24,000/- (రూపాయలు మూడు లక్షల ఇరవై నాలుగు వేలు మాత్రమే) | 08-12-2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 2 | రుణ ఖాతా నెం(లు): HL21AON000115813<br>1. శ్రీ/శ్రీమతి ఏదుల కిరణ్ కుమార్ (అలియాస్) ఏదుల కుమార్<br>2. శ్రీ/శ్రీమతి సిహెచ్ సంధ్యా రాణి (అలియాస్) సిహెచ్ రాణి<br>క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 102/బి, పై గ్రౌండ్ ఫ్లోర్, సీనియర్ నగర్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ, బచ్‌పన్ స్కూల్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500038. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఫ్లాట్ నెం. 103, 1వ అంతస్తు, వార్డ్ నెం. 03, బ్లాక్ నెం. 05, హనుమాన్ నగర్, సూర్యాపేట-మునిసిపాలిటీ, స్వీట్ హోమ్స్, సూర్యాపేట గ్రా॥, సూర్యాపేట మం॥ మరియు జిల్లా, తెలంగాణ-508213. | 11-02-2025 నాటికి బకాయి రూ. 27,51,806/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల యాభై ఒక్క వేల ఎనిమిది వందల ఆరు మాత్రమే) | సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట అధికార పరిధి, తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట టౌన్ & జిల్లా మున్సిపల్ పరిధి క్రింద, లైన్స్ ఐ హాస్పిటల్ వెనుక వైపు నివాస ఏరియా మరియు జమ్మిగడ్డ, బ్లాక్ నెం. 5, వార్డు నెం. 3లో సూర్యాపేట రెవెన్యూ గ్రా॥లోని సర్వే నెం. 134 వద్ద మొత్తం 695 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్‌పై నిర్మించబడిన "స్వీట్ హోమ్స్" కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. 103 యావదాస్తి. మొదటి అంతస్తులోని ఫ్లాట్ 103 సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కారిడార్ & లిఫ్ట్, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: కె. అమరేందర్ రెడ్డి స్థలం, దక్షిణం: చంద్రశేకర్ రెడ్డి స్థలం, తూర్పు: వెంకటేశ్వర్లు మరియు ఇతరుల స్థలం, పడమర: 50-0 వెడల్పు హనుమాన్ నగర్ రోడ్డు. | [illegible] | రూ. 37,70,550/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల డెబ్బై వేల ఐదు వందల యాభై మాత్రమే)<br>రూ. 3,77,055/- (రూపాయలు మూడు లక్షల డెబ్బై ఏడు వేల యాభై ఐదు మాత్రమే) | 08-12-2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 3 | రుణ ఖాతా నెం(లు): LAP4SUR000124065<br>1. శ్రీ/శ్రీమతి షేక్ నజీర్<br>2. శ్రీ/శ్రీమతి షేక్ అజీమ<br>క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 2-76, పిల్లలమర్రి గ్రా॥, సూర్యాపేట మం॥, సూర్యాపేట జిల్లా, ప్రభుత్వ పాఠశాల దగ్గర, నల్గొండ, తెలంగాణ-508213. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: 2-76, పిల్లలమర్రి గ్రా॥, ల్యాప్ బిటి లోన్, పిల్లలమర్రి, సూర్యాపేట, నల్గొండ, తెలంగాణ-508213. | 11-02-2025 నాటికి బకాయి రూ. 21,77,571/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల డెబ్బై ఒక్కటి మాత్రమే) | సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట మరియు జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ అధికార పరిధి క్రింద, తెలంగాణ, సూర్యాపేట జిల్లా, పిల్లలమర్రి రెవెన్యూ గ్రా॥, సర్వే నెం. 770, సూర్యాపేట మున్సిపల్ పరిధి, పిల్లలమర్రివద్ద 152.91 చ॥గ॥ల లేదా 127.85 చ॥మీ॥ల విస్తీర్ణములో 467.25 చ॥అ॥ల ఆర్‌సి. ప్లింత్ ఏరియాతో నిర్మించబడిన ఇంటి నెం. 2-76 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25 అడుగుల రోడ్డు, దక్షిణం: గవ్వ సత్తి రెడ్డి ఖాళీ స్థలం, తూర్పు: ముదిగొండ యాదగిరి ఇల్లు, పడమర: 15 అడుగుల రోడ్డు. | [illegible] | రూ. 37,63,131/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల అరవై మూడు వేల నూట ముప్పై ఒక్కటి మాత్రమే)<br>రూ. 3,76,313/- (రూపాయలు మూడు లక్షల డెబ్బై ఆరు వేల మూడు వందల పదమూడు మాత్రమే) | 08-12-2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| | తనిఖీ తేది మరియు సమయం: 05.12.2025న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల మధ్య | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | | | |
| | బిడ్/ధరావత్తు/పాల్గొనుటకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 06.12.2025న సా. 05.00 గం॥ల వరకు | | | | | |

* చెల్లింపు తేది మరియు/లేదా రుణ బకాయి వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారులు శ్రీ షేక్ అల్తాఫ్, ఇమెయిల్: <shaikau@chola.murugappa.com>, ఫోన్ నెం. 9966867687, శ్రీ కొయ్యాడ దుశ్యంత్, ఇమెయిల్: <dushyantht@chola.murugappa.com>, ఫోన్ నెం. 9912181031 మరియు శ్రీ నూకాల సైదులు, ఇమెయిల్: <nukalasaidulu@chola.murugappa.com>, ఫోన్ నెం. 9000127308, శ్రీ అంబాల నరేష్, ఇమెయిల్: <ambalanaresh@chola.murugappa.com>, ఫోన్ నెం. 9701034031, శ్రీమతి కోమల్ శర్మ, ఫక్షన్ నెం. 870464652 వారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఎటువంటి ఆక్రమణలు లేవు.

తేది: 18.11.2025
ప్రదేశం: యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్గొండ, తెలంగాణ

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున




# కంటిచూపు ప్రధానమైనది

**శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు**

**250 మందికి ఉచిత పరీక్షలు .. 66 మందికి కంటి సమస్యలు**



కొడంగల్, నవంబర్ 18(నినాదం) : జీవరాసులకు కంటిచూపు ప్రధానమైనది వైద్యులు అన్నారు. శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మంగళవారం బొంరాస్ పేట్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో మండల పరిధిలోని 250 మందికి పాల్గొనగా, అందరికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. 66మందికి కంటి సమస్యలు ఉన్నాయని, కంటి సమస్యలు ఉన్నవారిని హైదరాబాద్ లింగంపల్లి తమ ఆసుపత్రి లో ఉచిత వైద్యం అందించి, కళ్ళ అద్దాలు, మందులు ఇచ్చి పంపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో శంకరకంటి ఆసుపత్రి వైద్యులు బాలరాజు, వికారాబాద్ జిల్లా ఆరోగ్య విద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్ యాదవ్, బొంరాస్ పేట్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హేమంత్ కుమార్, ఎంపిడిఓ వెంకన్న గౌడ్,తదితరులు పాల్గొన్నారు.


# మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, "కనాకియా వాల్ స్ట్రీట్", అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**డిమాండ్ నోటీసు**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E), తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా వ్యవహరించబడును)లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్ (1)లోని క్లాజ్ (m) లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశములలో బ్రాంచ్‌లు కలిగి ఉండి మరియు నమోదిత కార్యాలయము IV/470ఎ (పాతది) w/638ఎ (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567 కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి నివాస యూనిట్ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ముందస్తు రుణముల యొక్క వ్యాపారమును చేయుచున్నారు. దిగువ తెలిపిన టేబుల్‌లోని కాలమ్ నెం. 2 లో తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFIN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ అట్టి నోటీసులు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. వారి కొరకు మరియు అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచారం కొరకు ఈ బహిరంగ నోటీసు జారీ చేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/రుణ ఖాతా నెం./బ్రాంచ్ | ఆసక్తి వ్యక్తీకరించిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ | ఎన్‌పి తేది | నోటీసు పంపిన తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | ఆత్మకూరి లక్ష్మి, ఆత్మకూరి రమేష్ /MLAP0109036787/ కరీంనగర్ | పిన్: 505305, తెలంగాణ, కరీంనగర్, పి.ఓ. వీర్లపల్లి, కరీంనగర్, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ దగ్గర, రాజన్న సిరిసిల్ల, వీర్లపల్లి, ఐంజేరు, డోర్ నెం. 1-73/ఎ, 214 చ॥గ॥ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అమ్మకందారు యొక్క 9 అడుగుల ఉమ్మడి దారి మరియు కొనుగోలుదారు రోడ్డు యొక్క చివర, పడమర: బొంగు బాలయ్య వ్యవసాయ భూమి, దక్షిణం: ఆత్మకూరి కావ్య యొక్క ఇంటి నెం. 1-73/ఎలోని ప్రస్తుత భాగము, ఉత్తరం: తుడుము చందు తండ్రినర్సయ్య యొక్క ఇంటి నెం. 1-88. | 16-10-2025 | 21-10-2025 & రూ. 467253/- |
| 2 | తమ్మాడపల్లి వాణి, తమ్మాడపల్లి ఏలేందర్ /MLAP0072011310 /వరంగల్ | పిన్: 506003, తెలంగాణ, వరంగల్, పి.ఓ. కొండపర్తి, హనమకొండ మం॥, ప్రభుత్వ పాఠశాల దగ్గర, హనమకొండ, ఐనవోలు, కొండపర్తి, జిపి ఇంటి నెం. 8-53. 202.22 చ॥గ॥ల విస్తీర్ణము. తూర్పు: కట్కూరి ఆనందం ఆస్తి, పడమర: సిసిరోడ్డు, దక్షిణం: బొర్ల ఉప్పుస్వామి ఆస్తి, ఉత్తరం: కట్కూరి ఎల్లస్వామి ఆస్తి. | 16-10-2025 | 21-10-2025 & రూ. 457516/- |
| 3 | భూక్య లక్ష్మి, భూక్య రాజు /MHL01090024293/ కరీంనగర్ | పిన్: 505305, తెలంగాణ, కరీంనగర్, పి.ఓ. అల్మాస్‌పూర్, కరీంనగర్, మణికంఠ ఫంక్షన్ హాల్ దగ్గర, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట్ మం॥, అల్మాస్‌పూర్ గ్రా॥, రాజన్నపేట, ప్లాట్ నెం. 9, సర్వే నెం. 158బి/సి/ఎ, 10 221/1. 163.625 చ॥గ॥ల విస్తీర్ణము. తూర్పు: 33' వెడల్పు రోడ్డు, పడమర: 12' వెడల్పు రోడ్డు, దక్షిణం: గన్న బాల్ రెడ్డి ఖాళీ స్థలం, ఉత్తరం: ఇతరుల ఖాళీ స్థలం. | 16-10-2025 | 21-10-2025 & రూ. 530174/- |
| 4 | నరేష్ దామ, కృష్ణవేణి దామ, రజిని దామ /NHL01110012211/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | పి.ఓ. పర్కాల్, పిన్: 506164, తెలంగాణ, వరంగల్, వరంగల్, ఆర్‌డిఓ ఆఫీస్ దగ్గర, నివాస/వాణిజ్య భవనము/ఖాళీ ప్లాట్ 94.50 చ॥గ॥లు. తెలంగాణ- 506164, తెలంగాణ రాష్ట్రం & పిన్, హనుమకొండ జిల్లా, పర్కాల్ తాలూకా, పర్కాల్ గ్రా॥, వికాస్‌నగర్, వీధి & వార్డు: 5వ వార్డు, ఇంటి నెం. 1. బి27. తూర్పు: దామ వినయ్ ఇల్లు, పడమర: పిట్టల సమ్మయ్య ఇల్లు, దక్షిణం: ఇస్రాది నరేష్ ప్లాటు, ఉత్తరం: రోడ్డు. | 16-10-2025 | 21-10-2025 & రూ. 280757/- |
| 5 | గజ్జెల లక్ష్మి, గజ్జెల రాజు /MHL01090027605/ కరీంనగర్ | జిపి విలాసాగర్ పరిధి, పిన్: 505524, తెలంగాణ, రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మం॥, విలాసాగర్ గ్రా॥వద్ద 87.23 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణముతో ఇంటి డోర్ నెం. 7-13. తూర్పు: రోడ్డు, పడమర: చిట్టి బాబు ఖాళీ స్థలం, దక్షిణం: మొగిలి రాజయ్య ఇల్లు, ఉత్తరం: గజ్జెల బాపు పార్టీ నెం. 1 యొక్క ఖాళీ స్థలం. | 16-10-2025 | 21-10-2025 & రూ. 527696/- |
| 6 | తూరుగంటి రాంబాబు, తూరుగంటి రమా దేవి, దంతనపల్లి నాగేశ్వర రావ్, /NHL01110028219/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | పి.ఓ రఘునాథపాలెం, పిన్: 507002, తెలంగాణ, ఖమ్మం (రూరల్), ఖమ్మం, చర్చి దగ్గర, ఖమ్మం జిల్లా, ఎస్ఆర్ఓ కుసుమంచి పరిధి క్రింద, రఘునాథపాలెం మం॥, రఘునాథపాలెం రెవెన్యూ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద షెడ్యూల్ ఆస్తి. భూమి విస్తీర్ణము 99.30 చ॥గ॥లు, ఆర్‌సిసి రూఫ్ టాయిలెట్ 38.10 చ॥అ॥లు, ఆర్‌సిసి రూఫ్ గృహము 380.24 చ॥అ॥లు, ఇంటి నెం. 2-79/2 (అసెస్‌మెంట్ నెం. 1625), ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, శానిటరీ మరియు అన్ని ఫిక్చర్‌లతో సహా. తూర్పు: టి. రాంబాబు ఇల్లు, పడమర: టి. కుమారి ఇల్లు, దక్షిణం: గ్రామపంచాయతీ రోడ్డు, ఉత్తరం: దాసరి ముత్తమ్మ ఇల్లు. | 16-10-2025 | 21-10-2025 & రూ. 513575/- |

కావున ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావలసిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీసు సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా ఏ సమయములోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనవచ్చునని మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 19/11/2025, ప్రదేశం: తెలంగాణ, సం/- అధీకృత అధికారి - మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్


# హాస్టల్ డే వేడుకల్లో డిప్యూటీ మేయర్





హైదరాబాద్, నవంబర్ 18(నినాదం) : కాచిగూడలోని వాసవి విద్యార్థినీ వసతి గృహం 43వ వార్షిక హాస్టల్ డే వేడుకల్లో ఘనంగా పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి విద్యార్థినులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, విద్యార్థినులు విద్యాభ్యాసంలో ముందుకు సాగేందుకు ఇలాంటి వసతి గృహాలు ఎంతో మేలుకలిగిస్తాయని తెలిపారు. సురక్షిత వసతి, మంచి అకడమిక్ వాతావరణం, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థినుల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభ్యున్నతికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యే సమాజ ప్రగతికి ప్రధాన ఆధారం అని పేర్కొన్నారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభాపురస్కారాలు విద్యార్థినుల ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. నిర్వాహకులు హాస్టల్ డేను విజయవంతం చేసినందుకు డిప్యూటీ మేయర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అరుదైన 'డబుల్ లంగ్ ట్రాన్స్ ప్లాంటేషన్'
# చరిత్ర సృష్టించిన యశోద హాస్పిటల్స్



హైదరాబాద్, నవంబర్ 18(నినాదం ) : ప్రపంచ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ వైద్య చరిత్రలో యశోద హాస్పిటల్స్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఇప్పటికే పెద్ద సంఖ్యలో అవయవమార్పిడి ఆపరేషన్ల(ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్స్)తో దేశంలోనే ముందున్న యశోద హాస్పిటల్స్ ఇపుడు ప్రమాదవశాత్తూ పారాక్వాట్ పాయిజన్ (విషపూరితమైన కలుపు మందు) తాగిన అతి పిన్న వయస్కుడికి ప్రపంచంలోనే మొదటిసారిగా విజయవంతంగా (బైలాటరల్ లోబార్ లాంగ్ ట్రాన్స్ ప్లాంట్) ఊపిరితిత్తుల మార్పిడి చేసి సరికొత్త చరిత్ర సృష్టించింది. పెద్దపల్లి జిల్లా, ఓదెల గ్రామానికి చెందిన రైతు సతీష్ కుమార్, సుమలతల కొడుకు ఆరవ తరగతి చదువుతున్న 12 ఏళ్ల అనురాగ్ సందీప్ ప్రమాదవశాత్తూ పారాక్వాట్ పాయిజన్ తాగి ప్రాణాపాయస్థితిలో ఉన్న అనురాగ్ సందీప్ కు యశోద హాస్పిటల్స్ విజయవంతంగా ఊపిరితిత్తుల మార్పిడిని నిర్వహించి కొత్త జీవితాన్ని ఇచ్చింది. ఇది ప్రపంచంలోనే విషం (పురుగు మందు) తాగిన అతి పిన్న వయస్కుడికి విజయవంతంగా ఊపిరితిత్తుల మార్పిడి చేసిన మెట్టమొదటి కేస్. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి , మాట్లాడుతూ.. "పెద్దపల్లి జిల్లా, ఓదెల గ్రామానికి చెందిన రైతు సతీష్ కుమార్, సుమలతల కొడుకు ఆరవ తరగతి చదువుతున్న 12 ఏళ్ల అనురాగ్ సందీప్ మార్చ్15,2025న ప్రమాదవశాత్తూ పారాక్వాట్ పాయిజన్ (విషపూరితమైన కలుపు మందు) తాగి హైదరాబాద్ లోని ఒక స్థానిక హాస్పిటల్ లో చేరాడు. "పారాక్వాట్" అనే ఒక విష రసాయనం సేవించడం వల్ల మాస్టర్ అనురాగ్ సందీప్ ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలతో సహ బహుళ అవయవాలు పనిచేయకపోవటంతో మెరుగైన వైద్యం కోసం ఏప్రిల్ 21, 2025న ప్రాణాపాయస్థితిలో యశోద హాస్పిటల్-సోమాజిగూడకు రావడం జరిగింది. మా అనుభవజ్ఞులైన క్రిటికల్ కేర్ వైద్య బృందం పర్యవేక్షణలో అతను 2 వారాల పాటు ఎక్మో మద్దతు పొందిన ప్పటికీ అతనిలో ఎటువం టి మెరుగుదల లేకపోవడంతో ఊపిరితిత్తుల మార్పిడిని మా వైద్య బృందం సూచించారు. యశోద హాస్పిటల్స్ ఊపిరితిత్తుల వైద్య నిపుణుల బృందం - డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణియన్, డాక్టర్ చేతన్ రావు, డాక్టర్ పంక్తి శేత్, డాక్టర్ రమ్య రెడ్డి ఊపిరితిత్తుల మార్పిడి సర్జన్లు డాక్టర్. కె.ఆర్. బాలసుబ్రమణియన్, డాక్టర్. మంజునాథ్ బేల్ చేత "బైలాటరల్ లోబార్ లాంగ్ ట్రాన్స్ ప్లాంట్" యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీలో విజయవం తంగా నిర్వహించడం జరిగింది. ఇలాంటి పరిస్థితులలో అతి పిన్న వయస్కుడికి ఊపిరితిత్తుల మార్పిడి ప్రపంచంలోనే ఇదే మొట్ట మొదటిదని అన్నారు. తీవ్ర ప్రాణాపాయంలో ఉన్న 12 ఏళ్ల మాస్టర్ అను రాగ్ సందీప్ కు "బైలాటరల్ లోబార్ లాంగ్ ట్రాన్స్ ప్లాంటేషన్"తో సరికొత్త జీవితాన్ని అందించడం ద్వారా ప్రపంచ వైద్యరంగం-ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ రంగంలో చరిత్ర సృష్టించడం మన తెలుగు రాష్ట్రాలకు ఎంతో గర్వకారణం అని", యశోద హాస్పిటల్స్ డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి , తెలిపారు. సోమా జిగూడ యశోద హాస్పిటల్, సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ వైద్య నిపు ణులు డాక్టర్. విశ్వేశ్వరన్ బాలసు బ్రమణియన్ , మాట్లాడు తూ.. "ప్రాణా పాయస్థితిలో మా దగ్గరకు వచ్చిన మాస్టర్ అనురాగ్ సందీప్ కు వెంటనే అధిక ప్రవాహ ఆక్సిజన్ చికిత్స, ద్వితీయ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ చికి త్సకు తగిన యాంటీబయాటిక్స్ ఇవ్వ బడ్డాయి. అతను 2 వారాల పాటు ఎక్మో మద్దతు పొందినప్పటికీ అతనిలో ఎటువంటి మెరుగు దల లేకపోవ డంతో ఊపిరితిత్తుల మార్పిడి కోసం పరిగణించబడ్డాడు. కుటుంబ సభ్యుల తో వివరణాత్మక, దాత నుండి సేకరించిన ఊపిరితిత్తు లను 12 ఏళ్ల రోగికి సరిపోయే విధంగా అదనపు భాగాన్ని ఎంతో ఖచ్చిత త్వంతో తొలగించి ట్రాన్స్ ప్లాంట్ చేయవలసి ఉంటుంది అందుకోసం యశోద హాస్పిటల్స్ యొక్క బహుళ విభాగ సమర్థులైన మార్పిడి వైద్య బృందం చేతుల్లో ఊపిరితిత్తుల మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమైంది. స్థిరమైన పరిస్థితిలో మాస్టర్ అనురాగ్ సందీప్ ను ఐ.సి.యు.కు తరలించి, శస్త్రచికిత్స పూర్త య్యే సరికే ఊపిరితిత్తులు పనిచే యటం ప్రారంభించినప్ప టికీ మరో 24 గంటల పాటు వెంటిలేటర్ సాయం అందించి, తరువాత కోలుకుంటు న్న స్థితిలో రెండు వారాల పాటు ఐ.సి.యు లో వైద్యుల పర్య వేక్షణలో ఉంచి ఆపైన ఆస్పత్రిలోని గదికి మార్చాం. యశోద హాస్పిటల్స్ లో ఉన్న అత్యా ధునిక వైద్య సదుపాయాలు నిపుణులైన వైద్య బృందం 24 గంటల పర్యవేక్షణతో తక్కువ సమయంలో అద్భుతమైన రికవరీ సాధించి మాస్టర్ అను రాగ్ సందీప్ ను హాస్పిటల్ నుండి విజయవంతంగా డిశ్చార్జ్ చేయగలి గామని" యశోద హాస్పిటల్స్- సోమాజిగూడ, సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ వైద్య నిపుణులు డాక్టర్. విశ్వేశ్వరన్ బాలసుబ్రమణియన్ తెలియజేసారు.


# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**డిమాండ్ నోటీసు**

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ బుస్సా నరేష్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి బుస్సా వజ్రవ్వ .....సహ రుణగ్రహీత, 3-23, గంగాపూర్, 3-23, గంగాపూర్, చిన్నకోడూర్, సిద్దిపేట, రూరల్, చిన్నకోడూర్, తెలంగాణ, ఇండియా - 502276. రుణ మొత్తం: రూ. 14,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000453. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 14,24,236/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి మరియు సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట (రూరల్), సిద్దిపేట జిల్లా, చిన్నకోడూర్ మం॥, గంగాపూర్ గ్రా॥ వద్ద 334.00 చ॥గ॥లు లేదా 279.25 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఆర్‌సిసి ఇంటి డోర్ నెం. 3-23 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బుస్స బాలవ్వ యొక్క ఇల్లు, పడమర: ఉప్పు నర్సవ్వ యొక్క ఇల్లు, ఉత్తరం: 09 అడుగుల రోడ్డు, దక్షిణం: కొలుపుల దామయ్య మరియు పడిగె కిష్టయ్య యొక్క ఇల్లులు. | | |
| 2 | 1. శ్రీ మాచర్ల శ్రీనివాస్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి మాచర్ల బాలమణి .....సహ-రుణగ్రహీత, కొత్త ఇంటి నెం. 5-33/1/ఎ, సిద్దిపేట జిల్లా, కొత్త ఇంటి నెం. 5-33/1/ఎ, పాత 5-33/1, అంబేద్కర్ నగర్, సెమిఅర్బన్, చేర్యాల, తెలంగాణ, ఇండియా - 506223. రుణ మొత్తం: రూ. 5,01,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000427. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 5,14,246/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి మరియు సబ్ రిజిస్ట్రార్ చేర్యాల అధికార పరిధి క్రింద, సిద్దిపేట జిల్లా, చేర్యాల మం॥, చేర్యాల గ్రా॥ వద్ద 51.00 చ॥గ॥లు లేదా 42.64 చ॥మీ॥ల విస్తీర్ణములో ఆర్‌సిసి 459.00 చ॥అ॥లతో ఆర్‌సిసి ఇంటి డోర్ నెం. 5-33/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మాచర్ల నర్సయ్య యొక్క ఇంటి నెం. 5-33/1 (భాగము), పడమర: ముత్యాలసుదర్శన్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: కాటం యాదయ్య యొక్క ఇల్లు. | | |
| 3 | 1. కుమారి చెక్కపల్లి బాలామణి .....రుణగ్రహీత, 2. శ్రీ చక్కపల్లి నర్సయ్య .....సహ-రుణగ్రహీత, 2-199, గూడూరు పోత్గల్ కెఎన్ఆర్, గూడూరు పోత్గల్, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ, రూరల్, ముస్తాబాద్, తెలంగాణ, ఇండియా - 505404. రుణ మొత్తం: రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000332. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 10,14,545/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రార్ కరీంనగర్ అధికార రిజిస్ట్రేషన్, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల & జి.పి. గూడూర్ పరిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మం॥, గూడూర్ వి/ఓ. వద్ద 375.77 చ॥గ॥లు లేదా 314.18 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణము, ప్లింత్ ఏరియా (ఆర్‌సిసి 427.28 చ॥అ॥లు & టిన్‌షెడ్ 211.20 చ॥అ॥లు)తో ఆర్‌సిసి భవనము & టిన్‌షెడ్ రూఫ్ ఇంటి నెం. 3-19 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: చెక్కపెల్లి నర్సవ్వ యొక్క ఇల్లు, దక్షిణం: సోమ గాలయ్య యొక్క ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ కొమ్ము రాధాకృష్ణ .....రుణగ్రహీత, 2. శ్రీమతి కొమ్ము నిషా .....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-51/2, మల్లారం, వేములవాడ, 505403, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 505403 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 8-5-53/3బి, సర్వే నెం. 1550, వేములవాడ, సిరిసిల్ల, 505403, వేములవాడ, బస్టాండ్ దగ్గర, అర్బన్, వేములవాడ, తెలంగాణ, ఇండియా - 505403. రుణ మొత్తం: రూ. 19,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000218. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 18,61,626/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: వేములవాడ జిల్లా, వేములవాడ టౌన్ & మం॥, మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 1550 లో 276.97 చ॥గ॥లు లేదా 231.58 చ॥మీ॥ల విస్తీర్ణము, ఆర్‌సిసి గృహము ఇంటి నెం. 8-5-53/3ఎ & 8-5-53/3బి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: గజవాడ అంజయ్య యొక్క ఇల్లు, ఉత్తరం: మల్లారం లక్ష్మి యొక్క ఇల్లు, దక్షిణం: గజవాడ అంజయ్య యొక్క ఇల్లు & ఇతరుల ఇల్లు. | | |
| 5 | 1. కుమారి భాగ్యలక్ష్మి ఎంబాడి .....రుణగ్రహీత, 2. శ్రీ శేఖర్ ఎంబాడి .....సహ-రుణగ్రహీత, 1-69, అల్లీపూర్, అల్లీపూర్, గుడిరేవు, అల్లీపూర్, గుడిరేవు, దండేపల్లి, అర్బన్, దండేపల్లె, తెలంగాణ, ఇండియా - 504206. రుణ మొత్తం: రూ. 6,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/MHIL/A000000124. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 5,99,859/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: మంచిర్యాల జిల్లా, దండేపల్లి మం॥, అల్లిపూర్ గ్రామపంచాయతీ, అల్లిపూర్ గ్రా॥ (కోట్ నెం. 1931002) వద్ద 243.00 చ॥గ॥లు లేదా 203.17 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 416.24 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఎసిసి రూఫ్ గృహము ఇంటి నెం. 1-69 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎంబాడి లింగయ్య యొక్క భూమి, పడమర: గ్రామ పంచాయతీ రోడ్డు, ఉత్తరం: ఎంబాడి శంకర్ & ఇతరుల యొక్క భూమి, దక్షిణం: ఎంబాడి సత్తయ్య యొక్క ఇల్లు. | | |
| 6 | 1. శ్రీ రాజేష్ కటెరపాక ...రుణగ్రహీత 2. శ్రీమతి ఇవాంజెలీనా రాడపాక ....సహ-రుణగ్రహీత, 2-116, కమాన్‌పల్లి, జన్నారం, కమాన్‌పల్లి, జన్నారం, కమాన్‌పల్లి, జన్నారం, అర్బన్, జన్నారం, తెలంగాణ, ఇండియా - 504205. మరియు ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 271, ప్లాట్ నెం. 26, 27, 28, ఇంటి నెం. 1-156 దగ్గర, ఇంటి నెం. 1-172/10, ఫ్లాట్ నెం. 504, ఫ్లాట్ నెం. 504, శ్రీ సాయి తిరుమల అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 504 వి. గ్రామం, మున్సిపాలిటీ, మం॥ మరియు జిల్లా, మంచిర్యాల, కార్ట్ కాంప్లెక్స్ బ్యాక్ దగ్గర. రుణ మొత్తం: రూ. 30,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/MHIL/A000000105. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 30,12,262/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మంచిర్యాల అధికార పరిధి క్రింద, మంచిర్యాల జిల్లా, మంచిర్యాల మం॥, మంచిర్యాల మున్సిపాలిటీ, మంచిర్యాల టౌన్, వికాస్ నగర్, బ్లాక్ నెం. 01, వార్డు నెం. 01 వద్ద సర్వే నెం. 271 లో ప్లాట్ నెం. 26 భూమి విస్తీర్ణము 234.5 చ॥గ॥లు, ప్లాట్ నెం. 27 భూమి విస్తీర్ణము 234.5 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం. 28 భూమి విస్తీర్ణము 234.5 చ॥గ॥లు, మొత్తం భూమి 1175.5 చ॥గ॥లు లేదా 982.83 చ॥మీ॥ల విస్తీర్ణములోని "శ్రీ సాయి తిరుమల అపార్ట్‌మెంట్"కు సంబంధించిన 1175.5 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో 40.92 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో కలిపి, స్టిల్ట్ ఫ్లోర్ వద్ద 1125.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియా, బాల్కానీ కలుపుకొని) మరియు కార్ పార్కింగ్ కలిగిన 4వ అంతస్తు వద్ద ఫ్లాట్ నెం. 504 ఆవరణలోని ఆర్‌సిసి నివాస అపార్ట్‌మెంట్ ఇంటి నెం. 1-172/10 యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: స్టెయిర్‌కేస్, అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఎన్. విజయ లక్ష్మి భూమి, ఉత్తరం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: 60 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 7 | 1. శ్రీ సట్ల ప్రణీత్ .....రుణగ్రహీత, 2. శ్రీ సట్ల శ్రీను .....సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి సట్ల తిరుమల .....సహ-రుణగ్రహీత, 6-23/1, ముత్తారం, మంథని, సెమిఅర్బన్, ముత్తారం (మంథని), తెలంగాణ, ఇండియా - 505184 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 4-బి38/1/టి, సర్వే నెం. 507, ముత్తారం జిపి, జిల్లా పెద్దపల్లి, మంథని, పోచమ్మ దేవాలయం దగ్గర, ముత్తారం, మంథని, తెలంగాణ, సెమిఅర్బన్, పెద్దపల్లి, తెలంగాణ, ఇండియా - 505184. రుణ మొత్తం: రూ. 12,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/MHIL/A000000037. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 11,71,221/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంథని, జిపి ముత్తారం పరిధి, తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా, ముత్తారం రెవెన్యూ గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 507లో మొత్తం ఏరియా విస్తీర్ణము: 520.77 చ॥గ॥లు దానికి సమానమైన 434.37 చ॥మీ॥లు, ఎసిసి రూఫ్ ప్లింత్ ఏరియా 144.00 చ॥అ॥లు, ఖాళీ స్థలంతో ఎసిసి రూఫ్ ఇంటి నెం. 4-38/1/టి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సి.హెచ్. కృష్ణా రెడ్డి ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం కటుకం మల్లయ్య ఇల్లు, దక్షిణం: మార్త శంకర్ ఖాళీ స్థలం. | | |
| 8 | 1. శ్రీ సూదగోని వెంకటరమణ .....రుణగ్రహీత, 2. శ్రీమతి సూదగోని స్వర్ణ .....సహ-రుణగ్రహీత, 3-50, తిమ్మాపూర్, 0, మన్నెంపెల్లి, కరీంనగర్, సెమిఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505001. రుణ మొత్తం: రూ. 29,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000001076. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 29,73,675/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కరీంనగర్ మున్సిపాలిటీ పరిధి, కరీంనగర్ జిల్లా, కరీంనగర్ టౌన్, పాత పవర్ హౌస్ దగ్గర, హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద 111.11 చ॥గ॥లు లేదా 92.90 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 207.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి గృహము ఇంటి నెం. 5-7-527, క్వార్టర్ నెం. 90 (ఎల్ఐజి-1) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30-00" వెడల్పు రోడ్డు, పడమర: ఎల్ఐజి-1 యొక్క ఇంటి నెం. 79, ఉత్తరం: ఎల్ఐజి-1 యొక్క ఇంటి నెం. 89, దక్షిణం: ఎల్ఐజి-1 యొక్క ఇంటి నెం. 91. | | |
| 9 | 1. శ్రీ చామనపల్లి వెంకటేష్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి చామనపల్లి శ్రీలత .....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 1-9/1, చామనపల్లి, చామనపల్లి, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505186 మరియు ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 438, ఇంటి నెం. 1-9, చామనపల్లి, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505186. రుణ మొత్తం: రూ. 12,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000000813. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 11,71,139/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము కరీంనగర్ మరియు జి.పి. చామనపల్లి పరిధి, కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మం॥, చామనపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 438 (ఎన్ఎఎల్ఎ ఉత్తర్వు ప్రకారం సర్వే నెం. 438/డి)లో 484.00 చ॥గ॥లు లేదా 406.56 చ॥మీ॥ల భూమి విస్తీర్ణముతో ఆర్‌సిసి గృహము నెం. 1-9 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అమ్మకందారుల భూమి, పడమర: దారి (వేదురుగుట్ట వైపు దారితీస్తుంది), ఉత్తరం: కనుకుంట్ల పోచయ్య, చామనపల్లి లచ్చయ్య & ఇతరుల భూమి, దక్షిణం: అమ్మకందారుల భూమి. | | |
| 10 | 1. శ్రీ నేరెళ్ల అంజయ్య .....రుణగ్రహీత, 2. శ్రీమతి నేరెళ్ల లక్ష్మి .....సహ-రుణగ్రహీత, 2-3-99, గాంధీనగర్, గాంధీనగర్, సెమిఅర్బన్, వేములవాడ, తెలంగాణ, ఇండియా - 505302 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 2-3-99/3, గాంధీనగర్, వేములవాడ, గాంధీనగర్, సెమిఅర్బన్, వేములవాడ, తెలంగాణ, ఇండియా - 505302. రుణ మొత్తం: రూ. 12,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KRM/VMLD/A000000239. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 12,03,228/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము కరీంనగర్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము వేములవాడ మరియు మున్సిపల్ కౌన్సిల్ వేములవాడ పరిధి, వేములవాడ టౌన్ & మం॥ వద్ద 36.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 30.24 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా: 216.00 చ॥అ॥లు & ఆర్‌సిసి మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా: 216.00 చ॥అ॥లతో ఆర్‌సిసి గృహము ఇంటి నం. 2-3-99/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 10'-0" అడుగుల రోడ్డు, పడమర: పొలస నరేందర్ ఇల్లు, ఉత్తరం: నేరేళ్ల అనిల్ గౌడ్ ఇల్లు, ఇంటినెం. 2-3-99/4, దక్షిణం: నేరేళ్ల ప్రశాంత్ గౌడ్ ఇల్లు, ఇంటి నెం. 2-3-99/1. | | |
| 11 | 1. శ్రీ మేడపట్ల ప్రసాద్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి మేడపట్ల గౌరమ్మ .....సహ-రుణగ్రహీత, 3-92, 3-92, అంబరిపేట్, వెల్గటూర్, జగిత్యాల, అర్బన్, వెల్గటూర్, తెలంగాణ, ఇండియా - 505526. రుణ మొత్తం: రూ. 10,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KRM/JGTL/A000000730. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 10,72,605/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికార పరిధి, జి.పి అంబారిపేట పరిధి క్రింద, వెల్గటూర్ మం॥, అంబారిపేట గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 328.98 చ॥గ॥లు లేదా 275.07 చ॥మీ॥లు మరియు ఆర్.సి.సి. రూఫ్ ప్లింత్ ఏరియా 987.10 చ॥అ॥లు కలిగిన ఇంటి నెం. 3-92 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు:తూర్పు: ఆరేల్లి లచ్చయ్య ఇల్లు, పడమర: 15 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 18 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: దారి. | | |
| 12 | 1. శ్రీ దానబోయిన ప్రవీణ్ కుమార్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి దానబోయిన సునీత .....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 10-54, చీమలకుంటపల్లి, గునుకులకొండాపూర్, బెజ్జంకి, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505530. రుణ మొత్తం: రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000000576. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేది 10/11/2025 07-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 9,98,961/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కరీంనగర్ రూరల్ (తిమ్మాపూర్), జిపి చీమలకుంటపల్లి పరిధి మరియు తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, గన్నేరువారం మం॥, గునుకులకొండాపూర్ రెవెన్యూ గ్రా॥, చీమలకుంటపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 659కెలో 242 చ॥గ॥లు లేదా 202.31 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ యావదాస్తి. దీనితో జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరిన్ని ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డాయి. సరిహద్దులు: తూర్పు: జంగిటి నర్సయ్య యొక్క ఇల్లు మరియు దారి, పడమర: జాగిరి కవిత యొక్క ఖాళీ భూమి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: దానబోయిన రమేష్ యొక్క ఖాళీ భూమి. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 19.11.2025, ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



# ఆర్మూర్ బ్రాంచ్,

बैंक ऑफ़ इंडिया Bank of India BOI

డి.నెం. 8-66, మహాలక్ష్మి రోడ్డు, మెయిన్ టౌన్, ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా, పిన్ 503224

**అనుబంధము-4 (రూల్ 8(1)ని చూడుము)**
**స్వాధీనతా ప్రకటన**
**(స్థిరాస్తి కొరకు))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సంస్థ పేరు) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: 02.09.2025 ప్రకారము రుణగ్రహీత శ్రీ కాసోళ్ళ రాము తండ్రి కె విశ్వనాథ్ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం గృహ రుణముకు సంబంధించి రూ. 11,40,721.17 (రూపాయలు పదకొండు లక్షల నలభై వేల ఏడు వందల ఇరవై ఒక్కటి మరియు పైసలు పదిహేడు మాత్రమే) మరియు 30.07.2025 నుండి సాలుకు @9.70% రేటు చొప్పున వడ్డీ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
సదరు రుణగ్రహీత రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు తేది: 15 నవంబర్, 2025న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్మూర్ బ్రాంచ్ (సంస్థ పేరు) వారికి చెందవలసిన బకాయి మొత్తము గృహ రుణముకు సంబంధించి రూ. 11,40,721.17 మరియు 30.07.2025 నుండి సాలుకు @9.70% రేటు చొప్పున వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**

రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, జిల్లా పరిషత్ నిజామాబాద్ మరియు నిజామాబాద్ జిల్లా మరియు మం॥, ఖానాపూర్ గ్రా॥ వద్ద ఎల్.పి. నెం. 3/2007/డిటిసిపిఓ/ఎస్‌జెడ్‌బి ప్రకారం సర్వే నెం. 427/ఎ, 428/ఎ, ఎఎ, 430, 431/ఎఎ2 లో 125 చ॥గ॥లు లేదా 104.51 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 5/1పై నిర్మించబడిన ఆర్.సి.సి. రూఫ్ నివాస భవనము జి.పి. ఇంటి నెం. 12-45 యొక్క సమాన తనఖా యావదాస్తి. ఇంటి ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ఇ బస్వ గౌడ్ యొక్క ఇల్లు, దక్షిణం: కల్వకుంట కిష్టా గౌడ్ యొక్క ఇల్లు, తూర్పు: 33'-0" వెడల్పు రోడ్డు, పడమర: ఆర్ రాజా గౌడ్ యొక్క ఇల్లు.

తేది: 15.11.2025,
ప్రదేశం: నిజామాబాద్

సం/- అధీకృత అధికారి,
(బ్యాంక్ ఆఫ్ ఇండియా)

నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, తెలంగాణ
19 నవంబర్ 2025
ninadam.in


# ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎప్రీ చైల్డ్ రీడ్స్ అమలు

**విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం**

**ప్రాథమిక పాఠశాలల్లో ఎప్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీచేసిన కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం):** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా మున్సిపాలిటీ లోని గుట్టబడి ప్రాథమిక పాఠశాల, రెబ్బవరంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఎప్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను గమనించారు. రెండు, మూడు, నాలుగు, ఐదవ తరగతి గదులలో విద్యార్థులతో ప్రత్యేకంగా అందిం చిన రైమ్స్ ఎలా వున్నాయి అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్ష రాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగు తున్నారా ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజ నం బాగుంటుందా,కోడిగుడ్డు ఇస్తున్నారా, కూరలు రుచిగా ఉంటున్నాయా.. అని ఆరా తీశా రు.అనంతరం రెబ్బవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవి తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పరీక్షలకు ఏలా సంసిద్ధం అవుతున్నారు అని అడి గి, ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ ప లు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎప్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థు లకు మంచి భవిష్యత్తు లభిస్తుం దన్నారు.విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకో వడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుం దని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎప్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాల న్నారు.ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరి గిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లల చదివే సామర్థ్యం పెంపొం దేలా కృషి చేయాలని అన్నారు. ఎప్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవే క్షణకు ఒక యాప్ తయారు చేశా మని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటు వంటి డాటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నా యో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్య లు) అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనె టిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు.

ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎప్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవ చ్చని, నెల రోజుల తర్వాత ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మం ప్రతి రోజు పాఠశాల సమయా ల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థు లకు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఇవో దీక్షారైనా, విద్యా శాఖ సిఎంఓ ప్రవీణ్, వైరా తహసీల్దారు శ్రీనివాస రావు, హెడ్ మాస్టర్ లు, టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొ న్నారు.


**MUTHOOT FINCORP LTD.** | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-12-2024 & All other 6 months tenure gold loans up to 31-03-2025 and EMI gold loans due up to 30.09.2025.Also those gold loans where interest is due and not paid up to 30.09.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా శాఖలు పెట్టిన నగలు విడిపించుకోని గడువు ముగిసిందువలన మరియు ఎటువంటి నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన శాఖలు పెట్టబడిన ఆభరణాలు 11.12.2025 ఉ. 10. 00 గంటల నుండి వేలం వేయబడుతాయి.

**Auction Date: 11.12.2025 - BHADRADRI KOTHAGUDEM DISTRICT - ASWARAOPET:** 0619000401, 0619000424, 0619000427, 0619000445, 0619000540, 0619000586, 0619000624. **BHADRACHALAM:** 0516000348, 0516000372, 0516005792, 0516005797, 0516006036, 0516006090, 0516006224, 0516006405, 0516006475, 0516006494, 0516006517, 0516006623, 0516006692, 0516006713, 0516006721, 0516006723, 0516006741, 0516006752, 0516006754, 0516006764, 0516006839, 0516006841, 0516006881, 0516006947, 0516006969, 0516006994, 0516007069, 0516007087, 0516007094, 0516007142, 0516007159, 0516007165, 0516007184, 0516007197, 0516007217, 0516007239, 0516007340, 0516007351, 0516007407, 0516007473, 0516007493, 0516007594, 0516007745, 0516007789, 0516007867, 0516007882, 0516007940, 0516007958, 0516007974, 0516008001, 0516008016, 0516008050, 0516008098, 0516008118, 0516008145, 0516008201, 0516008223, 0516006146, 9051600005. **KOTHAGUDEM:** 0429000239, 0429000695, 0429000750, 0429000778, 0429001337. **KOTHAGUDEM-POST OFFICE ROAD:** 2367000372, 2367000497, 2367000522, 2367000594, 2367000595, 2367000822, 2367000823, 2367000866. **MANUGURU-MAIN ROAD:** 3352007303, 3352007849, 3352008072, 3352008114, 3352008177, 3352008214, 3352008217, 3352008286, 3352008334, 3352008376, 3352008476, 3352008513, 3352008649, 3352008653, 3352008704, 3352008711, 3352008728, 3352008750, 3352008812, 3352008846, 3352008898, 3352008899, 3352008939, 3352008951, 3352009007, 3352009017, 3352009058, 3352009118, 3352009159, 3352009324, 3352009412, 3352009503, 3352009557, 3352009603, 3352009604, 3352009670, 3352009742, 3352009745, 3352009816, 3352009827, 3352009837, 3352009843, 3352009855, 3352009861, 3352009872, 3352009883, 3352009925, 3352009957, 3352025950, 3352026262, 9335200001, 9335200007. **NEW PALONCHA:** 1099004284, 1099004517, 1099004866, 1099004898, 1099004916. **YELLANDU:** 2619000228, 2619000384, 2619000399, 2619000524, 2619000527, 2619000537, 2619000554, 2619000567, 2619000578, 2619000580, 2619000677, 2619000694, 2619000709, 2619000773, 2619000784, 2619004335. **Auction Date: 11.12.2025 - KHAMMAM DISTRICT - ENKOOR-KHAMMAM:** 1984000456, 1984000518, 1984000578, 1984002842. **KALLUR-KHAMMAM:** 280301831. **KHAMMAM 1:** 0410004856, 0410004918, 0410004940, 0410004943, 0410005308, 0410005383, 0410005390, 0410005481, 0410005506, 0410005515, 0410005605, 0410005626, 0410005644, 0410005741, 0410005774, 0410005805, 0410005811, 0410005855, 0410005871, 0410005882, 0410005913, 0410005915, 0410005964, 0410005988, 0410005992, 0410006271, 0410006330, 0410006334, 0410006391, 0410006394, 0410006398, 0410006432, 0410006437, 0410006438, 0410041705. **KHAMMAM 2:** 0445001299, 0445001735, 0445001744, 0445001749, 0445001811, 0445001850, 0445001892, 0445001931, 0445001937, 0445001996, 0445002047, 0445002051, 0445002052, 0445002208, 0445002245, 0445002265, 0445002267, 0445002271, 0445002288, 0445002351, 0445002353, 0445002464, 0445002532, 0445002547, 0445002740, 0445002758, 0445002829, 0445003000, 0445002163. **KHAMMAM-BURHANPURAM:** 1975000311, 1975000312, 1975002532, 1975002552, 1975002821, 1975003602, 1975003741, 1975003760, 1975003809, 1975003819, 1975003857, 1975003886, 1975003956, 1975003964, 1975003990, 1975004047, 1975004076, 1975004126, 1975004168, 1975004184, 1975004195, 1975004201, 1975004283, 1975004340, 1975004413, 1975004438, 1975004459, 1975004468, 1975004499, 1975004512, 1975004549, 1975004555, 1975004703, 1975004712, 1975004716, 1975004748, 1975004749, 1975004786, 1975004792, 1975004794, 1975004800, 1975004843, 1975004872, 1975004926, 1975004975, 1975004989, 1975004998, 1975005089. **KHAMMAM-MUSTAFA NAGAR:** 1927000218, 1927000373, 1927000478, 1927000620, 1927000636, 1927000701, 1927000821, 1927000884, 1927000914, 1927000930, 1927000945, 1927000955, 1927000976, 1927000994, 1927001032, 1927001042, 1927001043, 1927001075, 1927001080, 1927001142, 1927001195, 1927001206, 1927001211, 1927001278, 1927001293, 1927001324, 1927001325, 1927001357, 1927001369, 1927001382, 192700311, 192703130. **MADHIRA:** 0566000256, 0566000313, 0566000339, 0566000346, 0566000400, 0566000422, 0566000459. **SATHUPALLI:** 0482002528, 0482004328. **WYRA:** 1540000449, 1540000468, 1540000476, 1540001010, 1540001070, 154001843.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 23.12.2025 ఉ. 10.00 గం.లకు **BHADRADRI KOTHAGUDEM DISTRICT - KOTHAGUDEM-POST OFFICE ROAD:** FIRST FLOOR, . , H.NO:9-8-200, BARLIPHIT, OPPOSITE ST. MARYS GIRL HIGH SCHOOL , KOTHAGUDEM, TELANGANA , 507101, **KHAMMAM DISTRICT - KHAMMAM 1:** GROUND FLOOR, PASUMARTHY BUILDING , 2-3-121/1, GANDHI CHOWK, NEARRAJIV GANDHI STATUE , KHAMMAM, TELANGANA , 507003 .. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి

MUTHOOT FINCORP LTD


## పార్టీ బలపడేది

# కార్యకర్తల అంకితభావంతోనే..

**ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) :** పార్టీ బలపడేది కార్యకర్తల అంకితభావం ద్వారానే అని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన అర్బన్ నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిధి గా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరేలా బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ కమిటీలను బలోపేతం, చేయాలని సూచించారు. పార్టీ అంతర్గత క్రమశిక్షణ, ఐక్యత, ప్రజల్లో విశ్వాసం మరింత పెంచడంలో అందరు కలిసి పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగోళ్ల లక్ష్మి నారాయణ, పోతంకర్ లక్ష్మి నారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు న్యాలం రాజు, బీజేపీ జిల్లా సెక్రటరీ జోతి, జిల్లా బీజేపీ మీడియా కన్వీనర్ పుట్ట వీరేందర్, బీజేపీ మండల అధ్యక్షులు తారక్ వేణు, ఆనంద్ రావు,ఇప్పకాయల కిషోర్, గడ్డం రాజు,కోడూరు నాగరాజు, భూపతి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగంతో సమాజానికి, కుటుంబ గౌరవానికి చేటు





**కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం):** మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి కుటుంబానికి వ్యక్తిగత జీవితానికి ఎంతో చేటని, డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత పూర్తి స్థాయిలో అవగాహన గా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నషా ముక్తి భారత్ అభియాన్ ముగింపు కార్యక్రమం సందర్భంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రారంభమై ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో డీ అడిక్షన్ సెంటర్ ద్వారా అవగాహన కల్పిస్తూ మత్తు విముక్తికి వైద్యం అందిస్తున్నదన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల బారినపడిన వారు ఉంటే డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని కలెక్టర్ సూచించారు. ఒక అప్పుడు పెద్ద నగరాలకే పరిమితమైన మత్తు పదార్థాలు డ్రగ్స్ ప్రస్తుతం గ్రామీణ ప్రాంత విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తుందని,మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, సమాజ హితం తో పాటు కుటుంబ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని యువత ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా ,మండల సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలు, పంచాయతీ సమావేశాలు, ఆశ్రమ పాఠశాలలు, యూత్ గ్రూపులు, సఖీ గ్రూపుల్లో సైతం గంజాయి సాగు, డ్రగ్స్ వినియోగం నిర్మూలించడంపై తీర్మానాలు చేయాలన్నారు. అనంతరం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ అందరితో నినాదాలు చేయించి, మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, డిఇఓ రమేష్ కుమార్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ యాదగిరి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఫిరంగి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల నిరుపేద పిల్లలకు పాదరక్షల పంపిణీ



**కొత్తగూడెం, నవంబర్18(నినాదం):** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాదు జాతీయ స్థాయిలో కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న చేతన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెనిగళ్ల రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా, మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని గట్టుమల్ల పంచాయతీ పరిధిలోని గిరిజన ప్రాంతాల నిరుపేద పిల్లలకు భారీ స్థాయిలో పాదరక్షలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుడు, సామాజిక సేవాకర్త రూప్ల నాయక్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి, తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపును సంపాదించిన వెనిగళ్ల రవికుమార్ పుట్టినరోజును పురస్కరించుకొని అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. గట్టుమల్ల పంచాయతీలో గుట్టలపై నివసించే చత్తీస్గఢ్ వలస గోత్తికోయ పిల్లలకు ఈ సందర్భంగా 300కి పైగా పాదరక్షలు పంపిణీ చేసినట్లు చెప్పారు. నిరుపేద కుటుంబాల కోసం తన సంపాదనలో కొంత భాగాన్ని వెచ్చిస్తూ ఎల్లప్పుడూ మానవత్వాన్ని నిలబెడుతున్న రవికుమార్ ఆయురారోగ్యాలతో దేవుని ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండాలని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# పత్తి రైతులు ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



**ఖమ్మం, నవంబర్ 18(నినాదం):** పత్తి రైతులు ప్రజా ప్రభుత్వం పై వ్యతిరేక విధానాలు అవలంబించే విధంగా ప్రతిపక్షాలు చేస్తున్న ఉచ్చులో పడద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రభుత్వంతో జిన్నింగ్ మిల్లర్స్ అసోసియేషన్ చర్చలు సఫలం అయ్యాయన్నారు. రాష్ట్రంలో తక్షణమే 83 కొనుగోలు కేంద్రాలలో పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంతో జిన్నింగ్ మిల్లర్స్ అసోసియేషన్ తో జరిపిన చర్చలు సఫలం అయ్యాయని వారి డిమాండ్లను పరిష్కరించే టందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తుమ్మల తెలిపారు.

# మంత్రి ఆదేశాలతో శరవేగంగా రహదారి నిర్మాణ పనులు



**పాలేరు నవంబర్ 18 (నినాదం):** నేలకొండపల్లి మండలం అమ్మగూడెం గ్రామం నుంచి కోనాయిగూడెం వరకు 3.50 కోట్ల రూపాయల తో చేపట్టిన రహదారి నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రహదారి నిర్మాణానికి ఇటీవలే రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.శంకుస్థాపన నాడే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.దీంతో రహదారి నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.గతంలో అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో ఉన్న రహదారి నేడు గ్రావెల్ తొలడం తో వాహనాలు సైతం వెళ్లేందుకు సిద్ధంగా రూపు దిద్దుకుంది.మరి కొద్ది రోజుల్లోనే రహదారిపై బీటీ వేసి పూర్తి స్థాయిలో వెళ్లేందుకు అందుబాటులోకి తీసుకురానున్నారు.ఎంతో కాలంగా రహదారి సమస్య పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు నిర్మాణం పూర్తి కావస్తుండటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మత్తు పదార్థాలు వినియోగంతో ఆరోగ్య సమస్యలు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామారావు**



**ఖమ్మం, నవంబర్ 18( నినాదం):** మత్తు పదార్థాల వలన ఆరోగ్య సమస్యలతో పాటు సమాజానికి కూడా దూరంగా ఉండవలసిన పరిస్థితి వస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు అన్నారు. మంగళవారం సిబ్బందితో కలిసి మత్తు పదార్థాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం నశా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం సమాజాన్ని లోపల నుంచి దెబ్బతీసే ప్రమాదకరపు వ్యసనమని పేర్కొన్నారు. ముఖ్యంగా 15 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత ఎక్కువగా ఈ వ్యసనానికి గురవుతుండటం అత్యంత ఆందోళనకరమని అన్నారు. మత్తు పదార్థాల ప్రభావం వల్ల చదువులో వెనుకబాటు, కుటుంబ కలహాలు, ఆరోగ్య సమస్యలు, వ్యక్తిత్వ మార్పులు, ఉద్యోగావకాశాలు కోల్పోవడం వంటి నష్టాలు ఏర్పడి యువజీవితాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. సమాజంలో కూడా అనేక దుష్ప్రభావాలు కనిపిస్తున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గారు వివరించారు. నేరాల పెరుగుదల, హింసాత్మక ప్రవర్తన, ఆర్థిక నష్టం, కుటుంబ సంబంధాల దూరం కావడం, గ్రామ స్థాయి లోపల శాంతి%-%భద్రతలు భంగం చెందడం వంటి సమస్యలు మత్తు పదార్థాల దుర్వినియోగం వల్లే ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. మత్తు పదార్థాల వ్యసనం నుండి బయటపడటం ఎందుకు కష్టమో కూడా వివరించారు. శరీరం అలవాటు పడటం, విడిచే సమయంలో వచ్చే తీవ్రమైన శారీరక–మానసిక లక్షణాలు, ఒత్తిడి–నిరాశ–ఒంటరితనం, అలాగే చెడు స్నేహితుల ప్రభావం వంటి కారణాలు వ్యక్తిని తిరిగి అదే వ్యసనంలోకి నెడుతున్నాయని చెప్పారు. డ్రగ్ దుర్వినియోగాన్ని నివారించడానికి కుటుంబ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు సమాజం మొత్తం కలిసి పనిచేయాలి. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు, మార్గదర్శక సమావేశాలు, యువతకు సరైన దిశానిర్దేశం ఇవ్వడం అత్యంత అవసరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గారి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో సుబ్రహ్మణ్యం డి.ఇ.ఎం.ఓ. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్.మోతీయ, మరియూ జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వ్యసనాల నిర్మూళనపై ఐసిడిసి ఆధ్వర్యంలో ర్యాలీ



**ఖమ్మం, నవంబర్18(నినాదం):** మాదకద్రవ్యాల వ్యసనాల నిర్మూలపై ఐ సి డి సి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో ర్యాలీ నిర్వహించారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. మహిళా డిగ్రీ కళాశాల నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలనపై ప్రతిజ్ఞ కూడా చేయించబడింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యశీల మాట్లాడుతూ సామాజిక ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలను అరికట్టంలో బాలసములకు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఐ సి సోనీ ప్రేమ లీనా, అంగన్వాడీ టీచర్ , కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు, చురుకుగా పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం



**కల్వకుర్తి, నవంబర్ 18 (నినాదం) :** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని కొంద్రి గాని బోర్డు తండా గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి గుండు తండాకు చెందిన సభావట్ పిప్లి, మక్తమాదారం గ్రామానికి చెందిన ఎండి జహీరా బేగం లు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ మంగళవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు రూ.10,000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సులోచన, సాయిలు, నరసింహ, మాజీ ఎంపిటిసి మంజుల, చంద్రమౌళి, ప్రియా, రమేష్,మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్, పాండు నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు కృష్ణయ్య మహేష్, జలీల్, రాములు నాయక్, సత్యనారాయణ, రాజు, గణేష్, వెంకటేష్, సక్రు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో ఉత్తీర్ణత మరింతగా మెరుగుపడాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) :** పదవ తరగతి వార్షిక ఫలితాలలో ఉత్తీర్ణత మరింతగా మెరుగుపడేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ పనితీరుపై ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెచ్.ఎంలతో కలెక్టర్ మంగళవారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఒక్కో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల వారీగా నిర్వహణ తీరు, ఆయా బడులలో నెలకొని ఉన్న స్థితిగతులు, కొనసాగుతున్న బోధన తీరు, అవసరమైన సదుపాయాల కల్పన తదితర అంశాల గురించి చర్చిస్తూ దిశానిర్దేశం చేశారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెచ్.ఎం, ఏ.ఈలతో కూడిన కమిటీలు పాఠశాలను సందర్శించి, సమగ్ర వివరాలతో రూపొందించిన నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వీక్షిస్తూ, సమస్యల పరిష్కారం విషయమై సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు నమోదు అయ్యేలా ప్రతి పాఠశాలలో ప్రణాళికాబద్ధంగా విద్యను బోధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలకు విద్యార్థిని, విద్యార్థులు అందరూ క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా పర్యవేక్షణ జరపాలని, ఒకవేళ ఎవరైనా గైర్హాజరు అయితే, అదే రోజు సాయంత్రం లోపు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి పిల్లలను రెగ్యులర్ గా బడికి పంపాల్సిందిగా కోరాలన్నారు. వయోజన విద్య విషయంలోనూ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లాలో 59వేల మంది వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వీలుగా 5900 మంది విద్యా వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. ఒక్కో వాలంటీర్ 10 మందికి విద్యను నేర్పిస్తారని అన్నారు. పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న స్క్రాప్ ను నిబంధనలు పాటిస్తూ డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట ఫర్నీచర్ మరమ్మతులు చేయించాలని, ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు, విద్యుత్, నీటి వసతి వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. పెండింగ్లో ఉన్న సివిల్ వర్క్స్ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని, ఇంటర్నెట్ సదుపాయం సమకూర్చుకోవాలని సూచించారు. తగిన పుస్తకాలతో లైబ్రరీ, రీడింగ్ కార్నర్ లు ప్రతి బడిలో ఉండాలని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనం నిర్వహణలో లోటుపాట్లకు తావులేకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, భోజన ఏజెన్సీల నిర్వాహకులకు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు జరిపించాలన్నారు. మధ్యాహ్న భోజనం సరుకులు, ఆహార పదార్థాల నాణ్యతను ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులతో తనిఖీలు చేయించాలని సూచించారు. ప్రతి బడిలో కిచెన్ గార్డెన్ల నిర్వహణ సమర్థవంతంగా జరగాలని అన్నారు. శత శాతం ముఖ గుర్తింపు విధానం(ఎఫ్.ఆర్.ఎస్) ద్వారానే ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు నమోదు జరగాలని, ఆధార్ కార్డు లేని విద్యార్థులను గుర్తించి వారికి బర్త్ సర్టిఫికెట్లు ఇప్పించి, ఆధార్ కార్డు కోసం దరఖాస్తు చేయించాలని, ప్రతి విద్యార్థికి సంబంధించిన అపార్ జెనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెచ్.ఎంలు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ, పాఠశాలల నిర్వహణ మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్ పాల్గొన్నారు.

# చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా..

**చెక్ పోస్ట్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా పౌరసరఫరాల అధికారి**




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం):** సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద నిఘా పటిష్టంగా చేపట్టాలని, ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం జిల్లాలోకి రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పౌరసరఫరాల అధికారి, ముదిగొండ మండలం వల్లభి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్, ధాన్య కొనుగోలు కేంద్రాల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున, ఇతర రాష్ట్రాల నుండి సన్న ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ధాన్య రవాణాకు సం బంధించి పత్రాలు తనిఖీ చేయా లని, అక్రమ రవాణా అయితే కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేయాలని అన్నారు. చెక్ పోస్ట్ నిర్వహణ రిజిస్టర్లు పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని అధికారు లకు సూచించారు.వల్లభి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, ఇంతవరకు ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంతమేర సంబంధిత మిల్లులకు రవాణా చేసింది, ఎంత మేర నమోదులు చేసింది పరిశీలించారు. రైతులకు కనీస మౌలిక సదుపాయాల కల్పన చేయాలని, కొన్న ధాన్యాన్ని వెంట వెంటనే ట్యాగ్ చెందిన మిల్లులకు రవాణా చేయాలని అన్నారు. రైతు లకు ధాన్యం డబ్బులు అందేలా సంబంధిత నమోదులు త్వరితగ తిన పూర్తి చేయాలని జిల్లా పౌరస రఫరాల అధికారి అన్నారు.ఈ కార్యక్రమం లో పౌర సరఫరాల శాఖ డిటి విజయ్ బాబు సంబం ధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# పదిరోజుల పాటు వైకుంఠం ఏకాదశి దర్శనాలు

డిసెంబర్ 30 నుంచి

జనవరి 8వరకు అవకాశం

మొదటి మూడు రోజులు 300,

శ్రీవాణి దర్శనాలు రద్దు

పరకామణి కేసులో కుట్రదారులను

గుర్తించేలా విచారణ జరపాలి

టిటిడి బోర్డు సమావేశ వివరాలు

వెల్లడించిన ఛైర్మన్



**తిరుమల, నవంబర్18(నినాదం):** శ్రీవారి భక్తులకు శుభవార్త చెబుతూ తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈసారి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నట్లు టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30వ తేదీ నుండి వచ్చే సంవత్సరం జనవరి 8వ తేదీ వరకు భక్తులకు ఈ ప్రత్యేక దర్శనావకాశం అందుబాటులో ఉండనుంది. టిటిడి బోర్డు సమావేశ వివరాలను ఛైర్మన్ బిఆర్ నాయుడు మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. పది రోజుల కాలంలో 182 గంటల దర్శన సమయం ఉండగా.. అందులో 164 గంటలు సాధారణ భక్తులకే ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు టీటీడీ తెలిపింది. మొదటి 3 రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.. వైకుంఠ దర్శనాల ప్రారంభయ్యే మూడు రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనం రద్దు చేయబడ్డాయని.. జనవరి 2 నుండి టికెట్ కేటాయింపు ఉంటుందని ప్రకటించింది.. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రూ.300 దర్శన టికెట్లు 15,000 వేల చొప్పున విడుదల చేయనున్నారు.. శ్రీవాణి దర్శనాలకు సంబంధించిన టికెట్లు 1,000 చొప్పున అందుబాటులో ఉంచుతారు.. ఈ టికెట్లు సాధారణ పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా జారీ అవుతాయి. మొదటి మూడు రోజులకు ఈ-డిప్ సిస్టమ్ ద్వారా అంటే, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1వ తేదీల దర్శనాలకు అనుమతి ఇస్తారు.. ఈ-డిప్ ద్వారా టికెట్లు కేటాయింపు జరుగుతుంది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ అవకాశం ఉంటుంది.. డిసెంబర్ 2న లాటరీ విధానంలో ఎంపికైన వారికి టోకెన్ల కేటాయిస్తారు.. టీటీడీ వెబ్‌సైట్‌తో పాటు.. మొబైల్ యాప్, వాట్సాప్ సిస్టమ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, టోకెన్ కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. వైకుంఠ ద్వారా దర్శనం సందర్భంగా స్థానికులకు ప్రత్యేక కేటాయింపులు చేసింది టీటీడీ.. తిరుమల?తిరుపతి ప్రాంత భక్తులకు.. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకి 5,000 టోకెన్లు కేటాయించ నున్నారు. ఈ ఏడాది వైకుంఠ దర్శనాల సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనం, ప్రత్యేక దర్శనం ఏడు రోజులపాటు రద్దు చేయబడింది. అత్యవసరంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే దర్శనం కల్పించబడుతుంది అని టీటీడీ స్పష్టం చేసింది.. క్యూలైన్‌లో నేరుగా నిల్చుని వచ్చే భక్తులకు కూడా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. తిరుమలలో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కాగా, వైకుంఠ ద్వారా దర్శనానికి ప్రతి ఏడాది భక్తులు తిరుమలకు పెద్ద సంఖ్యలు తరలివచ్చే విషయం విదితమే. ఇకపోతే పరకామణి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, ఎవ్వరినీ వదలరాదని బోర్డు కోరింది. తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. పరకామణి చోరీ ఘటనపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోక్ అదాలత్‌లో రాజీ వెనుక కుట్రదారులను తేల్చేలా విచారణ జరపాలని తీర్మానం చేశారు. గతంలో నమోదైన కేసు పరిధి పరిమితంగా ఉండటంతోపాటు, ఇటీవల కాలంలోనూ మరికొన్ని చోరీ ఘటనల దృష్ట్యా మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. అలాగే అమరావతిలో వేంకటేశ్వరాలయం శంకుస్థాపనలో సిఎం పాల్గొంటారని ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు.

BRANCH SHIFTING

మా విలువైన ఖాతాదారుల కోసం, మా PARTHIPADU - EAST GODAVARI బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 19.02.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది:

Muthoot Finance Ltd
Ground Floor, Door No:2-33,
Opposite Durga Temple, Main Road
Prathipadu, Prathipadu Mandalam,
Kakinada District, Andhra Pradesh State,
Pin – 533432.
Phone No - 08868246677,
09188902906, 08138910462.
Email id : mgpar3653@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధంతో ఏపీలోకి మావోలు

ముందస్తు సమాచారంతోనే కూంబింగ్

అదే క్రమంలో జరిగిన

ఎన్‌కౌంటర్‌లో హిడ్మా హతం

అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడి



**పాడేరు, నవంబర్18 (నినాదం):** ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధం, దాడులు పెరగడంతోనే మావోలు ఎపి వైపు వచ్చారని, అలా ఇక్కడ ఎన్‌కౌంటర్‌కు గురయ్యారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై పోలీసులు ఉక్కుపాదం మోపటం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అటవీ ప్రాంతానికి వారు చేరుకున్నారన్నారు. మావోయిస్టుల ఉద్యమాలకు ప్రజాదరణ లేదని పేర్కొన్నారు. జనజీవనస్రవంతిలోకి రావాలంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన పిలుపు నిచ్చారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. ఇప్పటికే మృతి చెందిన మావోయిస్టుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని చెప్పారు.మంగళవారం ఉదయం 6.30 నుంచి 7.30 గంటల మధ్య ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్ వివరాలను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్.. వివరించారు. మరో ఐదుగురు మావోయిస్టులు ఘటనా స్థలం నుంచి తప్పించు కున్నారన్నారు. వారి కోసం కూంబింగ్ కొనసాగుతోందని చెప్పారు. మరణించిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా 28 హింసాత్మక సంఘటనల్లో పాల్గొన్నారని వివరించారు. అతడిపై అనేక రివార్డులు ఉన్నాయని గుర్తు చేశారు. హిడ్మా కదలికలపై గత మూడు వారాలు నుంచే సమాచారం ఉందన్నారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతోపాటు అతడి అనుచరులు మరణించారని విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి ధృవీకరించారు. మంగళవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కోసం కూంబింగ్ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అలాగే మావోయిస్టుల కదిలకపై నిఘా ఉంటుందని తెలిపారు. మావోయిస్టులపై ఇతర రాష్ట్రాల్లో పోలీస్ నిఘా అధికంగా ఉండడంతో అగ్రనేతలంతా ఏవోబీలోకి ప్రవేశిస్తున్నారని వివరించారు.విశాఖ రేంజ్‌లో మావోయిస్టులకు ఆశ్రమ పొందేందుకు చోటు లేదన్నారు. భవిష్యత్తు ముందని..గంజాయి వద్దని యువత ఆయన సూచించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా చైతన్యం కల్పించడం కోసం అభ్యుదయ సైకిల్ యాత్ర చేపట్టామని డీఐజీ స్పష్టం చేశారు. అనంతరం నర్సీపట్నం డి.ఎస్.పి కార్యాలయంలో వార్షిక తనిఖీల్లో భాగంగా వివిధ నేర చరిత్రలపై రికార్డులను విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి పరిశీలించారు.

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com - CIN U65922TN2015PLC10093,

అనుబంధము-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు ఋణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు పేరు/ఋణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ జోగా రావు జానపరెడ్డి ...ఋణగ్రహీత, 2. శ్రీమతి సత్యవతి జానపరెడ్డి ...1వ సహ-ఋణగ్రహీత, 3. జానపరెడ్డి సురేష్ ...2వ సహ-ఋణగ్రహీత, నివాసం: డి.నెం. 10,2/1, పంచాయతీ వీధి, ఉండ్రాజవరం, పశ్చిమ గోదావరి జిల్లా - 535216. ఋణ ఖాతా నెంలు. AP/VWD/ELRU/A000000342. | 10-07-2025 రూ. 39,74,265/- | 14-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్‌ఆర్‌ఓ పశ్చిమ గోదావరి జిల్లా, ఎస్‌ఆర్‌ఓ తణుకు మరియు ఉండ్రాజపురం మం॥, ఉండ్రాజపురం గ్రా॥ & జిపి లో ఉన్న సర్వే నెం. 199/8లో 192 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 13-80 యావదాస్తి. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5333/2005 లో పేర్కొన్న సరిహద్దులు: తూర్పు: గుమ్మపు కొండయ్య ఇల్లు, పడమర: కొటిక ఆనంద రావ్ ఇల్లు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పెనుమాల ఇల్లు. | | |
| 2 | 1. శ్రీమతి సమ్మక్క గండికోట ...ఋణగ్రహీత, 2. శ్రీ గండికోట ప్రకాష్ బాబు ...సహ-ఋణగ్రహీత, 3. శ్రీ గండికోట విజయ బాబు ...సహ-ఋణగ్రహీత, నివాసం: డి.నెం. 7-173/5, కొత్తపేట, గన్నవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521101. ఋణ ఖాతా నెంలు. AP/VWD/GDVD/A000000172. | 20-06-2025 రూ. 17,69,680/- | 18-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): కృష్ణా జిల్లా, విజయవాడ (తూర్పు) రిజిస్ట్రేషన్ జిల్లా, గన్నవరం ఎస్‌ఆర్‌ఓ పరిధి, గన్నవరం మం॥, గన్నవరం గ్రామ పంచాయతీ, గన్నవరం గ్రా॥, ఆర్. సర్వే నెం. 437, సమీప డోర్ నెం. 7-173/5, కొలత విస్తీర్ణం 116 చ॥గ॥లు, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి భవనము, లాట్రిన్, బాత్‌రూమ్‌తో పాటు స్థలం యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: తూర్పు: రామాలయం స్థలం, దక్షిణం: నక్కా శ్రీనివాసరావు స్థలం, పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: గండికోట పెల్లయ్య స్థలం, బజార్. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్,
తేది: 19.11.2025
సం/- (అధీకృత అధికారి),
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# దండకారణ్యం నుంచి ఎపిలోకి నక్సల్స్

పలు జిల్లాల్లో ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు

ఏలూరులో 15మందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం



**విజయవాడ, నవంబర్18(నినాదం):** మావోయిస్టుల కదలికలతో ఏపీలో హై అలర్ట్ కొనసాగుతోంది. అడవిలో నుంచి ఏపీకి వచ్చిన మావోయిస్టుల కోసం భద్రతాబలగాల గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటికే విజయవాడలో 27మంది మావోయిస్టులను అరెస్టు చేసిన పోలీసులు.. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అల్లూరి జిల్లాల్లో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కాకినాడ జిల్లా కొప్పవరంలో ఇద్దరు మావోయిస్టులను అరెస్టుచేశారు. అలాగే ఏలూరులో 15 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అల్లూరి జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌పై ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని పరిణామాలతో మావోయిస్టులు ఏపీకి రావాలని చూస్తున్నారని మహేశ్ చంద్ర తెలిపారు. మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు. మావోయిస్టుల కదలికపై ఇంటెలిజెన్స్ నుంచి రెండు రోజుల క్రితం పక్కా సమాచారం వచ్చిందని చెప్పారు. మావోయిస్టులు ఏపీ నుంచి కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలని చూశారని వెల్లడించారు. అలాగే ఏపీలోని ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ జిల్లాల్లో 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని మహేశ్ చంద్ర తెలిపారు. అరెస్టయిన వారిలో 9 మంది మావోయిస్టులు కేంద్ర కమిటీ సభ్యుడు దేవ్‌జీ అనుచరులుగా గుర్తించామని వెల్లడించారు. మిగిలినవారంతా సౌత్ బస్తర్ జోనల్ కమిటీ సభ్యులు అని పేర్కొన్నారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ బెజవాడలో కలకలం

భారీగా నక్సల్స్‌ను

అరెస్ట్ చేసిన పోలీసులు

27మంది మావోలను అదుపులోకి

తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడి



**విజయవాడ, నవంబర్18(నినాదం):** మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ విజయవాడలో మావోయిస్టుల కలకలం రేగింది. కానూరు కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ నిర్వహించారు. మావోయిస్టులు ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఈ క్రమంలో విజయవాడ నగరంలో భారీగా 27మంది మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. . కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో ఆక్టోపస్, గ్రే హౌండ్స్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి 27 మంది మావోలను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై కృష్ణా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా ఎన్ కౌంటర్ అనంతరం కొత్త ఆటోనగర్‌లో 27 మందిని అదుపులోకి తీసుకున్నామని.. నేడు ఇది చాలా మేజర్ ఆపరేషన్ అని చెప్పుకొచ్చారు. దేవ్ జీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు, అతనితో పాటు ఉన్న తొమ్మిది మంది ప్రొటెక్షన్ టీంను పట్టుకున్నామన్నారు. మిగతా వారు కూడా నక్సల్ ఆపరేషన్‌లో కీలకంగా ఉన్నట్లు చెప్పారు. డీజీపీ పర్యవేక్షణలో ఈ మొత్తం నడిచిందని తెలిపారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను బుధవారం డీజీపీ వెల్లడిస్తారని అన్నారు. వెపన్స్ కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచే వారంతా వివిధ మార్గాల్లో విజయవాడకు వచ్చినట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో 21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నారన్నారు. రాష్ట్ర పోలీసుకు వచ్చిన సమాచారంతో ఈ ఆపరేషన్ మొత్తం సాగిందని తెలిపారు.హిడ్మా ఇక్కడ నుంచే వెళ్లారనేది ఇంకా స్పష్టత లేదని ఎస్పీ అన్నారు. వారందరినీ పూర్తిగా విచారణ చేశాక వివరాలు తెలుపుతామని.. పోలీసులకు ఉండే ÷ర్ ఫోర్స్‌తో వారు ఎదురు తిరిగలేరన్నారు. ఐదు జిల్లాల్లో నేడు ఈ ఆపరేషన్ జరిగిందని.. కృష్ణా జిల్లా పరంగా తమ ఆపరేషన్ వివరాలు తెలియజేసినట్లు చెప్పారు. డేటా మొత్తం తీసుకుని, విచారణ ముగిశాక అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. ఇది ఇండస్ట్రియల్ ఏరియా అని.. లేబర్ చాలా మంది ఉంటారని తెలిపారు. బయటి రాష్ట్రాల నుంచి వచ్చే వాళ్ల లాగానే మావోయిస్టులు కూడా వచ్చారని.. తమకు సమాచారం వచ్చాక నిఘా పెట్టి నేడు పట్టుకున్నామని వెల్లడించారు. గన్నవరం, పెనమలూరు, కంకిపాడు పోలీసు టీంలు పాల్గొన్నాయన్నారు. మావోయిస్టులు ఏదో ప్రణాళికతోనే ఇక్కడ మకాం వేశారని.. అన్ని విషయాలు విచారణ అయ్యాక చెబుతామని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు.

# పట్టుబడ్డ మావోల్లో రక్షణదళ కమాండర్ జ్యోతి

- చాలమందికి గోండు తప్ప మరో భాష రాదని గుర్తింపు

**విజయవాడ, నవంబర్18(నినాదం):** విజయవాడ నగర శివారు న్యూ ఆటోనగర్‌లో పోలీసులకు చిక్కిన 28 మందిలో మావోయిస్ట్ పార్టీకి చెందిన కీలక సభ్యులు ఉన్నట్లు స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) అధికారులు గుర్తించారు. వారిలో.. ఆ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జికి రక్షణగా ఉన్న 9 మంది సుశిక్షితులైన కమాండోలు ఉన్నారని అధికారులు కనుగోన్నారు. దేవ్ జికి రక్షణ దళం కమాండర్ జ్యోతి సైతం విజయవాడ షెల్టర్ జోన్‌లో దొరికిన వారిలో ఒకరని అధికారులు వెల్లడించారు. మిగతా 19 మంది.. కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాకు రక్షణగా ఉన్న ప్లటూన్ సభ్యులని ఎస్ఐబీ అధికారులు వెల్లడించారు. వీరంతా ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన మావోయిస్టు పార్టీ వారని పేర్కొన్నారు. వీరికి గోండు బాషతో పాటు కొంతమందికి కొద్దిగా హిందీ తెలుసునని అధికారులు వివరించారు. దీంతో విచారణకు కొంత ఇబ్బందిగా మారిందని వారు చెబుతున్నారు. గోండు భాషతో పాటు చత్తీస్‌గడ్, జార్ఖండ్‌లలో మాట్లాడే భాష తెలిసి వారితో తెలుగులోకి అనువదించే వారి కోసం పోలీస్ అధికారులు అన్వేషణ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తొలుత వీరు తమకేమీ తెలియదని ఎస్ఐబీ అధికారులకు చెప్పారని సమాచారం. ఆ తర్వాత కొన్ని విషయాలును స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో అధికారులకు వివరించినట్లు తెలుస్తుంది. ఇక న్యూ ఆటోనగర్‌లోని ఆటో మొబైల్ పరిశ్రమలో వివిధ రాష్ట్రాలకు చెందిన వారు పని చేస్తున్నారు. వారిలో అధిక శాతం మంది ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్‌కు చెందిన వారు ఉన్నారు. దాంతో ఈ మావోయిస్టులంతా.. వీరితో కలిసిపోయి పని చేస్తూ పార్టీ ఆదేశాలను అనుగుణంగా నడుచుకోవాలని పట్టుబడిన మావోయిస్టులు నిర్ణయించినట్లు ఎస్ఐబీ విచారణలో చెప్పినట్లు సమాచారం.

# అదుపుతప్పి ప్రమాదానికి గురైన బస్సు


8మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు



**విజయవాడ, నవంబర్18 (నినాదం):** మరో ట్రావెల్స్ బస్సు రోడ్డు ప్రమాదానికి గురైంది. జాతీయ రహదారిపై లారీని ఓవర్‌టేక్ చేస్తుండగా అదుపు తప్పిన బస్సు దానిని ఢీకొట్టింది. దీంతో ఎనిమిది మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద జరిగింది. కే. కావేరీ ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్ బస్సు హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్నది. ఈ క్రమంలో నందిగామ వద్ద జాతీయ రహదారిపై లారీని ఓవర్ టేక్ చేస్తుండగా బస్సుపై డ్రైవర్ అదుపు కోల్పోయాడు. దీంతో అది లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం ధాటికి బస్సు ఎడమ వైపు నుజ్జునుజ్జు అయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని దవాఖానకు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారని చెప్పారు. కాగా, ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# నేడు కడపలో అన్నదాత సుఖీభవ

రైతులకు నగదు బదిలీ చేయనున్న చంద్రబాబు



**కడప, నవంబర్18(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కడప జిల్లాలో పర్యటించనున్నారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో 'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్' కార్యక్రమంలో పాల్గొననున్నారు. అక్కడే రైతుల ఖాతాల్లో నగదు జమచేయనున్నారు. సిఎం పర్యటన సందర్భంగా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 1 గంటకు హెలికాప్టర్‌లో పెండ్లిమర్రికి చేరుకోనున్న సీఎం.. అనంతరం వెల్లటూరులోని మన గ్రోమోర్ ఎరువుల సెంటర్‌ను పరిశీలించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1.40 గంటలకు పెండ్లిమర్రిలో నిర్వహించే ప్రజావేదిక ప్రోగ్రాంలో చంద్రబాబు పాల్గొంటారు. బుధవారం నాడు సాయంత్రం 4.20 గంటలకు చిన్నదొరసారి ప్లలెలో రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే, సాయంత్రం 5.15 గంటలకు వెల్లటూరులో పార్టీ స్థానిక నేతలతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఆ తర్వాత సాయంత్రం 6.40 గంటలకు కడప ఎయిర్‌పోర్ట్ నుంచి సీఎం చంద్రబాబు విజయవాడకు తిరిగి పయనం కానున్నారు.

# 20న నితీశ్ ప్రమాణ స్వీకారం

- సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

**అమరావతి, నవంబర్18(నినాదం):** బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు. 243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా.. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు. ఈ ఎన్నికల్లో బిహార్ ఓటరు ఎన్డీయేకు వరుసగా మరోసారి పట్టం కట్టాడు. జేడీ (యూ) అధినేత నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకోసం రాజధాని పాట్నాలో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఈ సీఎం నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్టీల అధినేతలు, మిత్రపక్షాలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు ఆయన కేబినెట్ సహచరులంతా హాజరువుతారని సమాచారం. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రముఖులు వస్తుండడంతో.. పాట్నాలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# సత్యసాయి శతజయంతి ఉత్సవాలు


హాజరైన నటి ఐశ్వర్యా రాయ్, సచిన్ టెండుల్కర్

**పుట్టపర్తి, నవంబర్18(నినాదం):** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తికి ప్రముఖ సినీ నటి ఐశ్వర్యరాయ్, భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తరలివచ్చారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు హాజరయ్యారు. సాయి కుల్వంత్ హాల్‌లో బాబా మహా సమాధిని సినీ నటి ఐశ్వర్యరాయ్ దర్శించుకున్నారు. అటు, సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు హాజరయ్యేందుకు భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కూడా పుట్టపర్తి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయంలో సచిన్ టెండూల్కర్ తో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అంతకుముందు, సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని సచిన్ టెండూల్కర్ దర్శించుకున్నారు.

# ఎపిలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

ఇప్పటికే 2 లక్షల 36 వేల మెట్రిక్ టన్నులు

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, నవంబర్18(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో నేటి వరకు 2 లక్షల 36 వేల మెట్రిక్ టన్నులు సేకరించాం.. గత ఏడాదితో పోల్చితే 36 శాతం అదనంగా కొనుగోలు చేశామన్నారు. గత ఏడాది ఈ సమయానికి లక్షా 81 వేల మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగింది.. క్షేత్ర స్థాయిలో 16 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు.. గత ఏడాది 48 గంటల్లో రైతుల అకౌంట్లలో నగదు జమ చేస్తే, ఈ ఏడాది 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం.. ఇప్పటి వరకు 560 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.. అలాగే, 32 వేల 793 మంది రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది అని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఇక, ఈ సారి 6 వేల 600 మంది కౌలు రైతుల నుంచి కూడా ధ్యానం కొనుగోలు చేశామని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. రైతులకి ఇబ్బందులు కలగకుండా అవసరమైన రూ. 6 కోట్ల 34 లక్షల గన్ని బ్యాగ్స్ సిద్ధంగా ఉంచాం.. 32 వేల లారీలకు జీపీఎస్ అనుసంధానం చేసాం.. 50 వేల టార్పాలిలను సిద్ధం చేశాం.. ఇందులో 19 వేల టార్పాన్లను రైతు సేవ కేంద్రాల ద్వారా ఉచితంగా అందిస్తున్నాం.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పెట్టుకుందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు.

# రోగులకు గుడ్ న్యూస్..

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రిటికల్ కేర్ బ్లాకులు

**అమరావతి, నవంబర్18(నినాదం):** ఏపీలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు శుభవార్త చెప్పింది ప్రభుత్వం. ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవల కోసం 24 ఆసుపత్రుల్లో క్రిటికల్ కేర్ బ్లాక్ లు అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రూ.600 కోట్లతో వీటిని ఏర్పాటుచేస్తున్నారు. వీటి పురోగతిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం సమీక్షించారు. 24 క్రిటికల్ కేర్ బ్లాకుల్లో 13 వచ్చే నెలాఖరుకు, మిగతావి 2026 ఆగస్టు నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కాగా ఏపీలో కోవిడ్ అత్యవసర వైద్యానికి ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. అలాంటి ఘటనలో మళ్లీ పునరావృతం కాకుండా కేంద్రప్రభుత్వం దేశంలో వివిధ రాష్ట్రాల్లో 621



CCBలను నెలకొల్పుతోంది. వీటిలో ఏపీకి 24 కేటాయించబడ్డాయి.

### దేగపూడి కల్వర్టు కూలడంతో

# నిలిచిన రాకపోకలు



**నెల్లూరు, నవంబర్18 (నినాదం):** నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం దేగపూడి వద్ద కల్వర్టు కూలింది. దీంతో రాపూరు- నెల్లూరు ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. మొంథా తుపానుతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు కుంగిపోగా.. తాజాగా కూలిపోయింది. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కల్వర్టు కూలిపోయిందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు- రాజంపేట మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సంపాదకీయం

## భారత్‌కు తలనొప్పిగా బంగ్లా పరిణామాలు !

ఏదేశాన్ని తిన్నగా బతకనీయకుండా ఆటలాడడం అమెరికాకు అలవాటుగా మారింది. అన్ని దేశాలపైనా ఆంక్షలు విధించడం, మోయలేని సుంకాలు విధించడం, బెదిరించడం పరిపాటిగా మారింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే, 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిం చారు. ప్రపంచ దేశాలన్నీ తన కనుసన్నల్లో ఉండాలన్న కోరిక అమెరికాలో బలంగా నాటుకుంటోంది. అందుకు అవసరమైన అన్ని కుయుక్తులు పన్నుతోంది. ఒక్కో దేశంలో వేలుపెడుతూ వాటిని కంట్రోల్ చేస్తోంది. ఇజ్రాయిల్‌ను అడ్డం పెట్టుకుని పాలస్తీనాపై దాడికి తెగించింది. ఇరాన్, ఖతార్‌లపైనా విరుచుకు పడింది. అలాంటి అవకాశం లేని చోట్ల రాజకీయంగా వేలుపెట్టి అక్కడున్న పాలకులను మార్చేస్తోంది. ఒక్క భారత్‌లోనే అది సాధ్యం కావడం లేదు. చైనాలో అస్సలు సాధ్యం కాదు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావడం, విభిన్న మతాలు, కులాల సమాహారం కావడంతో ఇక్కడ దాని పప్పులు ఉడకలేదు. ఇక్కడా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి వరుస ఆందోళనలు చూస్తుంటే సిఐఎ బాగా పని చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. మన పక్కనే ఉన్న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో పరోక్షంగా అమెరికా పాత్ర ఉంది. అలాగే పాక్‌ను మరోమారు దువ్వుతున్నారు. నేపాల్‌లో గొడవలు సృష్టించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు చుట్టుపక్కల దేశాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించారు. వీసాల విషయంలో అనేక రకాల నిబంధలను పెట్టారు. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడా అలజడుల వెనక అమెరికా హస్తం ఉందని అంతర్జాతీయ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇతరదేశాల్లో వేలు పెట్టడం వల్ల తాము చాలా నష్టపోయామని అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసీగబ్బార్ ఆమధ్య అంగీకరించారు. అయినా వెనకటి గుణమేల మారు అన్న చందంగా అమెరికా పరిస్థితి ఉంది. బంగాదేశ్‌లనే తీసుకుంటే అక్కడ హసీనాను గద్దె దించడం, యూనస్‌ను గద్దెనెక్కించడం చకచకా జరిగి పోయాయి. ఇప్పుడు హసీనాకు ఉరిశిక్షను కూడా విధించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం రసాయన ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడిచేసి అక్కడ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా గద్దె దింపింది. అలాగే సద్దాంను విచారణ పేరుతో బంధించి ఉరితీసే వరకు నిద్రపోలేదు. సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తీరు కూడా ఇరాక్‌ను పోలివుంది. హసీనా భారత్‌కు అనుకూలంగా ఉండడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదని అర్థం అవుతోంది. అందుకే ఆమెను పదవీచ్యుతురాలిని చేశాక భారత్‌లో ఆశ్రయం పొందారు. ఇప్పుడు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని అక్కడి ట్రిబ్యునల్ నిర్ణయించింది. ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ హసీనా ఎన్నో దుర్మార్గాలకు పాల్పడిందని ఏకరువు పెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశించారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరుచుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశారని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించా రంటూ, తీవ్రంగా గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలు నిరాకరించాయని న్యాయమూర్తులు ప్రకటించారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం చూస్తూనే ఉన్నాం. ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి

స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటి ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండాడారు. హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి, పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరు తెచ్చుకుంది. తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించు కున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామీ, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు. పాకిస్తాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్‌ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉన్నాం. ఓ రకంగా పాకిస్థాన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిది. ఇలా భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను, బంగ్లాదేశ్‌ను ఎగదోయడం వెనక ఎవరున్నారన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే పలుమార్లు ఆమె అప్పగిం చాలని యూనిస్ ప్రభుత్వం కోరుతూ వచ్చింది. ఇప్పుడు ఉరిశిక్ష విధించారు. కనుక భారత్ మీద ఒత్తిడి పెంచేందుకు ఇప్పుడు మరో ఆయుధం చేతికి అందివచ్చింది. ఇదంతా పెద్దన్న ఆడిస్తున్న నాటకమని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి తేటలు అక్కర్లేదు.

## బీజేపీలో పాలిటిక్స్ అయోమయం -ఎవరు ఎవరికి శత్రువు?



తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతుందో, బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఏ సిద్ధాం తానికి నిదర్శనమో ఎవరికీ అంతుబట్టడం లేదు. ఒకవైపు 'హిందూ ఓటు పోలరైజేషన్' గురించి నిన్న మాట్లాడిన బండి సంజయ్, మరోవైపు 'కులం, మతం ప్రాతిపదికన రాజకీయం నిలబడదని' చెప్పారు. అంతేకాకుండా, తాము హిందూ-ముస్లింలను విభజించి అధికారం కోసం రాలేదని చెప్పి, కేంద్రం పథకాల లబ్ధిదారులలో ముస్లింలు, క్రైస్తవులు కూడా ఉన్నారని చెప్పడం ద్వారా, ఒకే పార్టీలో ఒకే నాయకుడి మాటల్లోనే పూర్తిగా విరుద్ధమైన ధోరణులు కనిపించడం తీవ్ర అయోమయాన్ని సృష్టిస్తోంది. ఈ గందరగోళానికి మరింత పరాకాష్టగా, ఇదే పార్టీకి చెందిన మరో సీనియర్ నాయకుడు ఈటల రాజేందర్ వర్గం వెంటనే స్పందించింది, ఆ స్పందన బండి సంజయ్‌కు కౌంటరా లేక మద్దతా అనేది తెలియని విధంగా 'తూటా' పేలింది. ఈ మొత్తం సంఘటన వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా ఉన్న వర్గపోరును, హుజూరాబాద్ కార్యకర్తల సమావేశం విషయంలో సమాచారం ఇవ్వకపోవడం వలన పెరిగిన 'భోగాల గ్యాప్'ను మరింతగా బహిర్గతం చేసింది.

పార్టీ సిద్ధాంతం 'హిందూత్వ' చుట్టూ తిరగుతున్న ప్రస్తుత తరుణంలో, సంజయ్ మాటల్లోని ఈ 'ఇంక్లూజివ్' (సమ్మిళిత) కోణం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. బీజేపీ కేడర్ సిద్ధాంతపరంగా ఒకే ధృవం వైపు నిలబడాలా, లేక అభివృద్ధి పనుల ప్రాతిపదికన 'సర్వజన హిత్' వైఖరిని అవలంబించాలా అనే ప్రశ్న తలెత్తుతోంది. ఒకవైపు ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి చర్యలు ముస్లిం వర్గాలలో కొంత వ్యతిరేకతను కలిగిస్తున్నాయనే అభిప్రాయాలు ఉన్నప్పటికీ, అదే సమయంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల యోజన వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారులలో ముస్లింలు, క్రైస్తవుల భాగస్వామ్యాన్ని హైలైట్ చేయడం ద్వారా, బీజేపీ ఒక 'డబుల్ స్టాండర్డ్' వ్యూహాన్ని అమలు చేస్తోందనే విమర్శలకు తావిస్తోంది. బండి సంజయ్ వ్యూహం కేవలం గందరగోళాన్ని సృష్టించడానికా, లేక 'సాఫ్ట్ హిందూత్వ' మరియు 'అభివృద్ధి అజెండా' మధ్య ఒక కత్తి మీద సాము వంటి రాజకీయ సమతుల్యత సాధించడానికా అనేది రాజకీయ పరిశీలకులకు అంతుబట్టడం లేదు. ఈ వైరుధ్యం కేడర్‌లోని సామాన్య కార్యకర్తలను తీవ్రమైన సైద్ధాంతిక సందిగ్ధతకు గురిచేస్తోంది.

### అంతర్గత 'తూటా' ..వైరుధ్యపు వాదనల వెనుక అసలు పోరు


ఈ గందరగోళానికి జతగా, పార్టీలో అంతర్గత 'తూటా' పేలింది. బండి సంజయ్ వ్యాఖ్యలపై ఈటల రాజేందర్ వర్గం వెంటనే స్పందించింది. కానీ ఈ స్పందన బండి సంజయ్‌కు అనుకూలంగా ఉందా, వ్యతిరేకంగా ఉందా అనేది స్పష్టంగా తెలియడం లేదు. వరంగల్‌లో జరిగిన సమావేశంలో ఈటల వర్గం పరోక్షంగా మాట్లాడిన మాటల్లో 'ఒకరిపై కేంద్రమంత్రి.. మరో పెద్ద మల్యాజి గిరి ఎండింగా చేస్తున్నారు' వంటి అభిప్రాయాలు ఉన్నాయి. ఇవి ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు ఒకరిపై మరొకరు చేసుకుంటున్న విమర్శలా, లేక కేవలం అపార్థాలా? ఈటల వర్గం చేసిన వ్యాఖ్యలు బండి సంజయ్ 'హిందూ ఓటు' పోలరైజేషన్ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ, 'కులం, మతం ప్రాతిపదికన రాజకీయం వద్దు' అనే రెండో వాదనకు మద్దతు పలికినట్లుగా కొందరు భావిస్తున్నారు. అయితే, సంజయ్ వైఖరిని బలహీనపరచడం ద్వారా రాష్ట్ర నాయకత్వాన్ని బలహీనపరిచే ప్రయత్నంగా మరికొందరు విశ్లేషిస్తున్నారు. అంటే, ఈటల వర్గం సైద్ధాంతిక వైరుధ్యపు ముసుగులో తమ నాయకత్వ ఆకాంక్షలను బలంగా వినిపిస్తున్నట్లుగా కనిపిస్తోంది.

ఈ మొత్తం వ్యవహారం బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య ఉన్న వర్గపోరును బహిర్గతంచేస్తోంది. గతకొంతకాలంగా హుజూరాబాద్ ప్రాంతానికి సంబంధించిన కార్యకర్తల సమావేశాల విషయంలో బండి సంజయ్ వర్గం ఈటల వర్గానికి సరైన సమాచారం ఇవ్వకపోవడం అనేది ఈ గందరగోళాన్ని మరింత పెంచింది. ఈ 'సమాచార లోపం' అనేది కేవలం నిర్లక్ష్యమా, లేక ఉద్దేశపూర్వకంగా ఈటల ప్రభావాన్ని తగ్గించడానికి చేసిన ప్రయత్నమా? అంటే, ఈ అంతర్గత 'లడాయి' మాటల కంటే ముందుగానే మొదలైందా? వీరిద్దరి మధ్య ఉన్న 'భోగాల గ్యాప్' ఈ రాజకీయ వ్యాఖ్యల కారణంగా పెరిగిందా, లేక అంతకుముందే ఉందా? సాధారణంగా, పార్టీలో సీనియర్ నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, ముఖ్యంగా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, పార్టీ విజయావకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం, బీజేపీ రాష్ట్ర విభాగం అభివృద్ధి VS. హిందూత్వ, సంజయ్ VS. ఈటల అనే రెండు అంతర్గత యుద్ధాలలో చిక్కుకుపోయినట్లుగా కనిపిస్తోంది.

### సైద్ధాంతిక సమతుల్యత.. డబుల్ స్టాండర్డ్స్‌తో పార్టీ భవిష్యత్తు

బండి సంజయ్ ఒకే వేదికపై రెండు విరుద్ధమైన అభిప్రాయాలను వ్యక్తం చేయడం వెనుక ఉన్న వ్యూహాత్మక ఉద్దేశం ఏమిటంటే, ఒకే సమయంలో రెండు విభిన్న వర్గాలను సంతృప్తి పరచడం. 'హిందూ ఓటు పోలరైజేషన్' గురించి మాట్లాడటం ద్వారా పార్టీ యొక్క సాంప్రదాయ , హిందూత్వ మద్దతుదారులకు భరోసా ఇవ్వడం, అదే సమయంలో ముస్లిం-క్రైస్తవ లబ్ధిదారుల గురించి ప్రస్తావించడం ద్వారా 'అభివృద్ధి అజెండా'కు కట్టుబడి ఉన్నామని, తాము కేవలం ఒక వర్గానికి పరిమితం కాదనే సందేశాన్ని ఇతర వర్గాలకు పంపడం. అయితే, ఈ 'బ్యాలెన్సింగ్ యాక్ట్' వల్లనే పార్టీ సైద్ధాంతిక గందరగోళంలో కూరుకుపోతోంది.

మొత్తం మీద, బండి సంజయ్ హిందూ ఓటు గురించి మాట్లాడారో, ముస్లిం-క్రైస్తవ లబ్ధిదారుల గురించి మాట్లాడారో, కులం-మతం ప్రాతిపదికన రాజకీయాలు వద్దన్నారో - ఏది పార్టీ అధికారిక వైఖరో తెలియక కేడర్ అయోమయంలో ఉంది. అంతేకాకుండా, బండి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన ఈటల వర్గం, బండి సంజయ్‌ను సమర్థించినట్లా, లేదా పరోక్షంగా పార్టీ సిద్ధాంతాలను ప్రశ్నించినట్లా అనేది ఇంకా స్పష్టం కాలేదు. హుజూరాబాద్‌లో మొదలైన 'భోగాల గ్యాప్' ఇప్పుడు సైద్ధాంతిక 'తూటా'గా మారి పార్టీ మొత్తం మీద ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితులను గమనించినట్లయితే, తెలంగాణ బీజేపీ ప్రస్తుతం ఒక కన్ఫ్యూజింగ్ పాలిటిక్స్‌లో కూరుకుపోయిందనేది నిర్వివాదాంశం. ఈ అంతర్గత పోరును, సైద్ధాంతిక వైరుధ్యాన్ని కేంద్ర నాయకత్వం ఎలా పరిష్కరిస్తుందో, ఇది రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# తుమ్మల లాంటి నేతలను వదులుకోవడం తప్పే

అందుకే బిఆర్ఎస్ మూడోసారి మట్టి కరిచింది
## తెలంగాణలో ప్రతిపక్షం అన్నింటా ఫెయిల్
ఇప్పుడా బాధ్యతను జాగృతి పోషిస్తుంది
## ఖమ్మంలో మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు



**ఖమ్మం,నవంబర్18(నినాదం):** రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించటంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరావును బీఆర్ఎస్ వదులుకోవడంతోనే మూడోసారి అధికారంలోకి రాకుండా పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. తుమ్మల బయటకు వెళ్లడంతోనే రాష్ట్రంలో గులాబీ పార్టీ పరిస్థితి తలకిందులైందన్నారు. తుమ్మల లాంటి నేతను బీఆర్ఎస్ వదులుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పే అని అన్నారు. తెలంగాణలో ప్రతిపక్షం ఫెయిల్ అయ్యిందని.. తన బాధ్యతను నిర్వర్తించలేక పోతోందని వ్యాఖ్యలు చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను భవిష్యత్తులో తాము పోషించబోతున్నామన్నారు. కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో

మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తనను ఏ విధంగా పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాన్ని తెలియజేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడప్పుడే ఆలోచన చేయటం లేదని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో నుంచి తనను సస్పెండ్ చేశారని.. ఆ పార్టీతో తనకెటువంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. కుట్రతో బీఆర్ఎస్ నుంచి తనను బయటికి పంపించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది కుట్ర చేసి తనను.. తన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశారన్నారు. తన జీవితంలో చిన్న పొరపాటు కూడా చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తనకు ఎక్కడా ఎటువంటి అవకాశం ఇవ్వలేదని.. కనీసం ఒక టీచర్ పోస్ట్ కూడా ట్రాన్స్ఫర్ చేయించుకోలేకపోయానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌లో జాగృతి కార్యకర్తలకు అన్యాయం చేశారని... కనీస గుర్తింపు ఇవ్వలేదని కవిత సంచలన కామెంట్స్ చేశారు. కవిత ఇంకా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన జిల్లా ఖమ్మం జిల్లా అని జాగృతి అధ్యక్షురాలు అన్నారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఖమ్మం జిల్లా పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. వెంగళరావు హయాంలో జిల్లా విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరువాత పెద్దలు తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి కోసం ఎవరి ప్రయత్నం వారు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇంకా ఖమ్మం అభివృద్ధి చెందాల్సి ఉందని.. సీతారామ ప్రాజెక్టును కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ రావాలన్నదే తన ఆశయమని.. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని కవిత స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి విప్లవాత్మక మైన మార్పులు రావాలని.. అన్ని వర్గాలకు అధికారం అందాలని ఆకాంక్షించారు. బీసీలకు భిక్షం వేయొద్దని.. బిక్షం వేస్తే తీసుకోవడానికి వాళ్ళు బిచ్చగాళ్ళు కాదన్నారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి బీసీల ద్రోహిగా మిగిలిపోతారని.. నూటికి నూరు శాతం బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జమలాపురం టెంపుల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జమలాపురం ఆలయంపై దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. పాతర్లపాడులో సామినేని రామారావు దారుణ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. రామారావు హత్యపై డీజీపీని కలువనున్నట్లు కవిత తెలిపారు. హత్యా రాజకీయాలు సరికాదన్నారు. రేపు (బుధవారం) హైదరాబాద్‌లో సింగరేణి కార్మికుల సమస్యలపై సింగరేణి భవన్‌ను ముట్టడించబోతున్నామని ప్రకటించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి, కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తిచేసి ఆయకట్టు స్థిరీకరించి రైతాంగానికి సాగు నీరు అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి వచ్చే వరకు వారి తరపున పోరాడుతామని స్పష్టం చేవారు. తెలంగాణలో పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని.. సీసీఐతో మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు

### రూ.1.25 లక్షల వద్ద కొనసాగుతున్న తులం రేటు



**హైదరాబాద్,నవంబర్18(నినాదం):** దేశీయంగా పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలుతగ్గుముఖం పట్టాయి. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.25 లక్షలు పలుకుతోంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం రూ.1.14 లక్షల వద్ద కొనసాగుతోంది. అటు వెండి ధర సైతం కిలో రూ.1.56 లక్షలుగా ఉంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. ఈనెల 13న 10 గ్రాముల పసిడి రూ.1.30 లక్షల వద్ద ఉంది. ఐదు రోజుల వ్యవధిలో రూ.5 వేల మేర తగ్గింది. వెండి కిలో రూ.1.70 లక్షలు ఉండేదీ. అప్పటితో పోలిస్తే దాదాపు రూ.15వేలు తగ్గింది. అప్పట్లో అంతర్జాతీయంగా ఔన్సు బంగారం 4200 డాలర్లుగా ఉండగా.. ఇప్పుడు 4010 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ప్రస్తుతం ఔన్సు 49 డాలర్లుగా ఉంది. ఈ ధరలను అనుసరించి దేశీయంగానూ ధరలు తగ్గుముఖం పట్టాయి. సాధారణంగా బంగారానికి, అమెరికాలోని వడ్డీ రేట్లకు విలోమ సంబంధం ఉంటుంది. ఫెడ్ వడ్డీ రేట్లు పెంచినప్పుడు బంగారం ధర పడుతుంది. తగ్గినప్పుడు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అమెరికా డాలర్ బలపడటం, వచ్చే నెల ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు క్షీణించడంతో పసిడికి డిమాండ్ తగ్గింది. దీనికితోడు డాలర్ ఇండెక్స్ బలపడడమూ మరో కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ ముగిసిన నేపథ్యంలో కీలక ఎకనామిక్ డేటా ఈ వారం వెలువడనుంది. ఫెడ్ గత మీటింగ్‌కు సంబంధించిన మినిట్స్, సెప్టెంబర్ నెలకు సంబంధించి జాబ్స్ డేటా ఈ బుధ, గురువారాల్లో వెలువడనుంది. ఈ డేటా ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయాన్ని, బంగారం ధరలను ప్రభావితం చేయనుంది. వాస్తవానికి వచ్చే నెలలో మరోమారు వడ్డీ రేట్లలో కోత ఉంటుందని తొలుత అంచనాలు ఉన్నప్పటికీ.. ఫెడ్ అధికారులు మాత్రం దీనిని తోసిపుచ్చుతున్నారు.

# ప్రథమ స్వాతంత్ర్య సమర యోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి

### నేడు ఝాన్సీ రాణి జయంతి



ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపా యిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. ఉత్తర, మధ్య భారత దేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరే కంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగి సింది. 1857మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు.ఉత్తరభారత దేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి. 1857లో ఆంగ్లేయుల పరిపా లనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది. భారత దేశంలోని బ్రిటిష్ పరిపాలనలో ఝాన్సీ కీ రాణి గ ప్రసిద్ధికెక్కినది.1857 లో భారత దేశ తిరుగుబాటు దార్లలో ముఖ్యమైన వాళ్ళలో ఆమె ముఖ్యమైనది.

ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక. ఆమె 1828వ సంవత్సరం నవంబరు19 న మహారాష్ట్ర కు చెందిన సతారలో ఒక కర్హాడీ బ్రాహ్మణుల వంశంలో వారణాసిలో విక్రమ నామ సంవత్సరం బహుళ పంచమీ నాడు జన్మించింది. లక్ష్మీబాయికి 13 ఏళ్ళ వయసు లోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో వివాహమైంది. దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది. అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది. 1851లో లక్ష్మీబాయికి ఒక కుమారుడు జన్మించాడు. అయితే ఆ పిల్లవాడు నాలుగు నెలల వయసులోనే కన్ను మూశాడు. 1853 లో గంగాధర రావుకు అనారోగ్యం సోకింది. వేరే బిడ్డను ఎవరినైనా దత్తత తీసుకోమని అందరూ సలహ ఇచ్చారు. దాంతో ఆయనకు దూరపు బంధువైన వాసుదేవ నేవల్కర్ కుమారుడైన దామోదర్ రావు అనే పిల్లవాడిని చని పోవడానికి కేవలం ఒక్క రోజు ముందుగానే దత్తత తీసుకున్నారు. 1853, నవంబర్ 21 వ తేదీన గంగాధరరావు మరణించాడు.


హిందూ సాంప్రదాయం ప్రకారం దామోదర్ రావు రాజ్యానికి వారసుడు కావల్సి ఉన్నా బ్రిటీష్ ప్రభుత్వం అందుకు అంగీకరించ లేదు. దామోదర్ రావు రాజా కు రక్త సంబంధం కానందు వలన అంటే దత్త సంబంధం కావున, ఈస్ట్ ఇండియా కంపనీ గవర్నర్ జనరల్ లార్డ్ డల్ హౌసి, సిద్ధాంతం ప్రకారం రావు సింహాసనాన్ని అధిష్టించే అధికారం లేదని అతనిని నిరాకరించాడు. రాణి ఝాన్సీని ఇవ్వకూడదని నిశ్చయించుకొన్నది. ఆమె తన సైన్యాన్ని బలపర్చి, తమకు తాముగా వచ్చిన వాళ్ళను పోగుచేసి ఒక సేనను తయారు చేసింది. మహిళలకు కూడా యుద్ధ శిక్షణ ఇవ్వబడింది. యుద్ధ వీరులైన గులాం గాస్ ఖాన్, దోస్త్ ఖాన్, ఖుదా బక్ష్, లాల భు బక్ష్, మోతీ బాయి, సుందర్ - ముందర్, ఖాసి బాయి, దీవాన్ రఘునాథ్ సింగ్, దీవాన్ జవహర్ సింగ్ రాణి బలగంలో ఉన్నారు. అలా జరిగిన యుద్ధంలో లక్ష్మీబాయి 1858 జూన్ 17 న గ్వాలియర్ లో యుద్ధ సమయములో మరణించింది.

గ్వాలియర్ యుద్ధం గురించి జనరల్ రోస్ ప్రస్తావిస్తూ విప్లవ కారుల్లోకెల్లా ఆమే అత్యంత ధైర్య సాహసాలతో పోరు సల్పిందని కితాబిచ్చాడు. ఆమెకున్న ధైర్యము, పరాక్రమము, వివేకము, భారత దేశంలో 19 వ శతాబ్దములో మహిళలకున్న అధికారం పై ఆమెకున్న ముందుచూపు, ఆమె చేసిన త్యాగాలు ఆమెను స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రసిద్ధ వ్యక్తిగా నిలిపింది. "జోన్ ఆఫ్ ఆర్క్" లాగా ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# అలనాటి మేటి కుస్తీ వీరుడు దారా సింగ్

### నేడుదారా సింగ్ జయంతి



కుస్తీ వీరుడు దారాసింగ్. దశాబ్దాల క్రితం బాగా పేరున్న వ్యక్తి. ఒకనాడు యువతరానికి రోల్ మోడల్. ఆ రోజుల్లో ప్రతి యువకుడు దారాసింగ్ లా కండలు కలిగి ఆకర్షణీయంగా ఉండాలని కోరుకునే వారు. దారా సింగ్ గా సుపరిచితులు అయిన దారా సింగ్ రణ్‌ధావా 1928 నవంబరు 19 - 2012 జూలై 12) ఒక భారతీయ ప్రొఫెషనల్ రెజ్లర్, నటుడు, రాజకీయవేత్త . ఆయన 1952 లో నటించడం ప్రారంభించాడు. రాజ్యసభకు నామినేట్ అయిన మొదటి క్రీడాకారుడు. హిందీ, పంజాబీ చిత్ర నిర్మాత, దర్శకుడు, రచయితగా పనిచేశాడు. ఆయన సినిమాలతో పాటు, టెలివిజన్‌లో కూడా నటించాడు. బజరంగ్బలి (1976) చిత్రంలోను, రామానంద్ సాగర్ నిర్మించిన రామాయణంలోనూ హనుమంతుడి పాత్రతో అతడు ప్రాచుర్యం పొందాడు.

పంజాబ్ మజా ప్రాంతంలోని ధర్మూచక్ గ్రామంలో, రణ్‌ధావా జాట్ సిక్కు కుటుంబంలో 1928 నవంబరు 19 న దీదార్ సింగ్ రాంధవాగా జన్మించాడు. ఆ సమయంలో భారతదేశం బ్రిటిషు వలస పాలనలో ఉంది.

ఆయన 1947 లో సింగపూర్ వచ్చాడు. అక్కడ డ్రమ్-తయారీ మిల్లులో పనిచేశాడు. గ్రేట్ వరల్డ్ స్టేడియంలో హర్నాం సింగ్ ఆధ్వర్యంలో తన కుస్తీ శిక్షణను ప్రారంభించాడు. ఆయన ఎత్తు 6 అడుగుల 2 అంగుళాలు ఉండేవాడు. బరువు 127 కిలోలు, ఛాతీ కొలత 53 అంగుళాలు. అతని శరీరాకృతి కారణంగా, అతను భారతీయ కుస్తీ శైలి అయిన పెహల్వానీని చేపట్టమని ప్రోత్సహించాడు. ప్రొఫెషనల్ రెజ్లింగ్‌కు మారిన తరువాత, అతను బిల్ వెర్నా, ఫిర్పో జిబిస్కో, జాన్ డా సిల్వా, రికిడాజాన్, డానీ లించ్, స్కీ హాయ్ లీ వంటి ప్రత్యర్థులతో ప్రపంచవ్యాప్తంగా పోటీ పడ్డాడు. అతడు కింగ్ కాంగ్ ను మట్టికరిపించిన వైనం ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు.

1954 లో దారా, రుస్తాం-ఎ-హింద్ (ఛాంపియన్ ఆఫ్ ఇండియా) టోర్నమెంట్‌లో పాల్గొన్నాడు. అక్కడ టైగర్ జోగిందర్ సింగ్‌ను ఓడించి ఫైనల్‌ను గెలుచు కున్నాడు. మహారాజా హరి సింగ్ నుండి వెండి కప్పును అందు కున్నాడు.1959 లో, కలకత్తాలో జార్జ్ గోర్డింకోను ఓడించి కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచు కున్నాడు. 1968 మే 29 న బొంబాయిలో, లౌ థేస్‌పై విజయంతో అతను ప్రపంచ ఛాంపియన్‌షిప్ సాధించాడు. ఆయన విరమణ ప్రకటించక ముందు చివరి టోర్నమెంట్ 1983 జూన్ లో ఢిల్లీలో జరిగింది.

దారా సింగ్ తన గ్రామాన్ని సింగపూర్ కోసం 1948లో విడిచిపెట్టాడు. ఆయన 1952లో సంగ్దిల్‌తో కలిసి నటుడిగా తన వృత్తిని ప్రారంభించాడు. చాలా సంవత్సరాలు స్టంట్ ఫిల్మ్ యాక్టరుగా నటించాడు. బాబుభాయ్ మిస్త్రీ చిత్రం కింగ్ కాంగ్ (1962) లో తన మొదటి ప్రధాన పాత్రను పోషించాడు. 1963 నుండి దారా ప్రముఖ హీరోయిన్ ముంతాజ్ తో కలిసి 16 హిందీ చిత్రాలలో నటించాడు. ఈ జంట అత్యధిక పారితోషికం పొందిన బి-గ్రేడ్ నటులు అయ్యారు. సింగ్ ఒక్కో చిత్రానికి దాదాపు నాలుగు లక్షల రూపాయలు అందుకున్నాడు.

అతను 1980 ల చివరలో టెలివిజన్‌లో నటించేందుకు వెళ్ళాడు. భారతీయ ఇతిహాసం రామాయణం టెలివిజన్ సీరియల్లో హనుమంతుడి పాత్రను పోషించాడు. వీర్ భీమ్ సేన్, రామాయణం వంటి అనేక చిత్రాలలో, ఇతర టెలివిజన్ సీరియల్స్‌లో కూడా ఆయన నటించాడు. అతను అనేక సార్లు మహా భారతంలో భీమ పాత్ర పోషించాడు. బలరాముడు, శివుడి పాత్రలు కూడా ధరించాడు.

సింగ్ 1998 జనవరిలో భారతీయ జనతా పార్టీలో చేరారు. రాజ్యసభకు నామినేట్ అయిన తొలి క్రీడాకారుడు దారా సింగ్. ఆయన 2003 - 2009 కాలంలో రాజ్యసభ సభ్యుడిగా పని చేసాడు. జాట్ మహాసభ అధ్యక్షుడిగా కూడా ఉన్నాడు.

భారీ గుండెపోటుతో దారా సింగ్‌ను 2012 జూలై 7 న కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చేర్చారు. రెండు రోజుల తరువాత, రక్త ప్రవాహం లేకపోవడం వల్ల అతనికి మెదడు దెబ్బ తిన్నట్లు నిర్ధారించారు. దారా 2012 జూలై 11 న ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యాడు. మరుసటి రోజే ముంబైలోని తన ఇంటిలో మరణించాడు. జుహు శ్మశానవాటికలో దహనం చేశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# పరిశుభ్రత విషయంలో ఇంకా ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాలి!

### నేడు ప్రపంచ మరుగు దొడ్డి దినోత్సవం

ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవంగా జరుపుకోవడం వెనుక ఒక లోతైన సామాజిక, ఆరోగ్య ఆవశ్యకత ఉంది. ఈ దినోత్సవం మరుగుదొడ్ల ప్రాముఖ్యతను కేవలం ప్రాథమిక అలవాటుగా కాకుండా మానవ గౌరవానికి, ప్రజా ఆరోగ్యానికి, సుస్థిర అభివృద్ధికి మూల స్తంభంగా గుర్తించేందుకు ఉద్దేశించబడింది. భారతదేశం వంటి అధిక జనాభా గల అభివృద్ధి చెందుతున్న దేశంలో ఈ దినోత్సవం కేవలం స్వచ్ఛ భారత్ లక్ష్యాన్ని గుర్తు చేయడమే కాక మన సమాజం పరిశుభ్రత విషయంలో ఇంకా ఎన్ని సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉందో పట్టి చూపుతుంది. మరుగుదొడ్ల లభ్యత, వాటి సరైన వినియోగంపై దృష్టి సారించడం అనేది ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన దేశంగా మన ప్రయాణంలో అత్యంత కీలకమైన అంశం.

**భారతదేశం సాధించిన ప్రగతి - ఇంకా మిగిలిన సవాళ్లు:**
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్.బి.ఎం.) కారణంగా భారతదేశం గత దశాబ్దంలో మరుగుదొడ్ల కల్పన విషయంలో అద్భుతమైన ప్రగతిని సాధించింది. లక్షలాది కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించి, బహిరంగ మలవిసర్జన (ఓ.డి.ఎఫ్.) రహిత స్థితిని సాధించడంలో గణనీయమైన విజయం సాధించింది. ఈ ప్రయత్నం వలన ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మహిళల భద్రత, గౌరవం పెరిగాయి.

అయినప్పటికీ, ఈ విజయం కేవలం ఒక ప్రారంభం మాత్రమే. మరుగుదొడ్ల నిర్మాణానికి, వాటిని స్థిరంగా, సమర్థవంతంగా వినియోగించడాన్ని ప్రోత్సహించడానికి మధ్య పెద్ద వ్యత్యాసం ఉంది. మరుగుదొడ్లు ఉన్నప్పటికీ, వాటిని ఉపయోగించడంలో సామాజిక, సాంస్కృతిక అడ్డంకులు, సరైన నీటి వసతి లేమి, అపరిశుభ్రమైన మురుగునీటి నిర్వహణ వ్యవస్థ వంటి సమస్యలు సవాలు విసురుతున్నాయి. పట్టణ మురికివాడల్లో, రద్దీగా ఉండే ప్రాంతాల్లో సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ అనేది మరో పెద్ద సమస్యగా మారింది. ఇవి తరచుగా అపరిశుభ్రంగా, ఉపయోగించడానికి వీలు లేకుండా ఉంటున్నాయి.


**ఆర్థిక సామాజిక నష్టం:**
పరిశుభ్రత లేకపోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా నష్టం వాటిల్లుతుంది. ప్రజలు తరచుగా అనారోగ్యం పాలైతే, వారి ఉత్పాదకత తగ్గుతుంది. విద్యార్థులు తరచుగా పాఠశాలలకు వెళ్లలేకపోతారు, ముఖ్యంగా యుక్త వయస్సులో ఉన్న బాలికలు సరైన మరుగుదొడ్ల వసతి లేకపోవడం వలన చదువు మానేయవలసి వస్తుంది. ఈ విధంగా, మరుగుదొడ్ల సమస్య కేవలం శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, విద్య, ఉపాధి, లింగ సమానత్వం వంటి సామాజిక అంశాలపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. పరిశుభ్రతలో పెట్టుబడి పెట్టడం అనేది ఆరోగ్యవంతమైన, ఆర్థికంగా చురుకైన శ్రామిక శక్తిని సృష్టించడానికి దారితీస్తుంది.

**భవిష్యత్తు పరిష్కారాలు:**
ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా భారతదేశం తమ నిర్మలమైన భారత్ లక్ష్యాన్ని పూర్తి చేయడానికి ఒక సమగ్రమైన విధానాన్ని అనుసరించాలి. నిర్మాణానికి ఇచ్చిన ప్రాధాన్యతను ఇప్పుడు నిర్వహణ, నీటి సరఫరా పైకి మళ్లించాలి. ప్రతి మరుగుదొడ్డికి తగినంత నీటి సదుపాయం కల్పించాలి. మురుగునీటిని సరిగ్గా నిర్వహించే అధునాతన వ్యవస్థలను నిర్మించాలి, తద్వారా నీరు, పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చు. సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ బాధ్యతను స్థానిక స్వయం సహాయక బృందాలకు లేదా చిన్న సామాజిక సంస్థలకు అప్పగించాలి.

**ప్రవర్తనా మార్పు- చైతన్యం:**
సాంకేతిక పరిష్కారాల కంటే ముఖ్యమైనది ప్రజల ప్రవర్తనలో మార్పు తీసుకురావడం. కేవలం మరుగుదొడ్లు నిర్మించడం సరిపోదు. వాటిని తప్పనిసరిగా వాడాలి అనే విషయాన్ని ప్రజల్లో లోతుగా నాటాలి. పాఠశాలల్లో విద్యార్థులకు, ఆరోగ్య కార్యకర్తల ద్వారా గ్రామాలలో మహిళలకు, పెద్దలకు పరిశుభ్రత అలవాట్ల శాస్త్రీయ ప్రయోజనాలను అర్థమయ్యేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి.

**పరిశుభ్రత దిశగా నిరంతర ప్రయాణం:**
ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా, భారతదేశం తన పరిశుభ్రతా ప్రయాణాన్ని నిరంతరం కొనసాగించాలని గుర్తు చేసుకోవాలి. ఈ అంశంపై కేవలం ఒక రోజు దృష్టి పెట్టడం కాకుండా, మరుగుదొడ్ల లభ్యత, వినియోగం అనేది ప్రతి పౌరుడికి దక్కాల్సిన ప్రాథమిక హక్కుగా గుర్తించాలి. ప్రభుత్వాలు తమ నిధులు, సాంకేతికత, ప్రణాళికలను నిర్వహణ, వినియోగం వైపు మళ్లించినప్పుడే సమాజం పూర్తి బాధ్యత తీసుకున్నప్పుడే, భారతదేశం నిజమైన పరిశుభ్రత, ఆరోగ్య విజయాలను సాధించగలుగుతుంది. పరిశుభ్రత అనేది కేవలం ఒక లక్ష్యం కాదు, అది మన జాతీయ జీవన ప్రమాణాన్ని పెంచే ఒక నిరంతర విధి.

జనక మోహన రావు
దుంగ
8247045230



# మాదకద్రవ్యాల నిరోధానికి కృషి

**జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ నవంబర్ 18(నినాదం): మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు, రెవెన్యూ) లెనిన్ వత్సల్ టొప్పో, కె. అనిల్ కుమార్, సమక్షంలో అధికారులు, ఉద్యోగులు అందరూ కలిసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ (డ్రగ్స్) రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు కూడా (డ్రగ్స్) బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని (డ్రగ్స్) రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు,అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా [illegible] అధికారి మధుసూదన రాజు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబిత, సి.డి.పి.ఒ శిరీష, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం,డి.సి.ఒ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు బి.శ్రీనివాస రావు, శ్రీనివాస్, మెప్మా అధికారి విజయ, అంగన్ వాడీ టీచర్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పలు విభాగాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక స్థానాలు గెలవడమే లక్ష్యం

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



నల్లబెల్లి,నవంబర్ 18(నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బూత్ అధ్యక్షుల సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీ నాయకులు%-%కార్యకర్తలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని సూచించారు. అధిక స్థానాల్లో విజయాలు సాధించే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి మంజూరు చేసిన నిధుల వివరాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ నాయకత్వంలో బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈకార్యక్ర మంలో జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి, నాగిరెడ్డి రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు [illegible] నాగరాజు, గుగులోతు తిరుపతి, మండల ఉపాధ్యక్షులు [illegible] కుమారస్వామి, గుర్రం నరేష్, సింగిరెడ్డి యాదగిరి, భుక్యా మైభు, కార్యదర్శులు [illegible] నాగరాజు, బూర కృష్ణ, వేస్తం కృష్ణమూర్తి, కోశాధికారి మురికి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తమ ఫలితాల కోసం**

# విద్యార్థులు కృషి చేయాలి



చింతపల్లి, నవంబర్ 18 (నినాదం) : చదువులో చక్కగా రాణిస్తూ ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయాలని సీఐ రాజు సూచించారు.మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మిషన్ పరివర్తన్ పథకం కింద మాదక ద్రవ్యాల నిర్మూలన పట్ల మంగళవారం విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిత పూర్తిగా యువతపైనే ఆధారపడి ఉందని, అటువంటి యువత ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా దేశ భవిష్యత్తు కోసం చక్కగా చదువుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ప్రతి విద్యార్థి మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. నల్లగొండ జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా రూపుదిద్దుకునేలా ప్రతి విద్యార్థి బాధ్యతగా కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడి కటకటాల పాలు కాకూడదని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారిని చట్టం కఠినంగా శిక్షిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం అవగాహన కల్పించడానికి ఆరెకంటి విజయ్ ఆలపించిన గేయం విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విద్యార్థినీ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేయాలి



చింతపల్లి, నవంబర్ 18 (నినాదం) : సమాజంలో ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిడిపిఓ సక్కుభాయి అన్నారు. మండల కేంద్రంలోని ఏజెఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ ,కుషాల్ భారత్ పథకంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మాలిక ద్రవ్యాలకు చాలా దూరంగా ఉండాలని, ఉన్నతమైన భవిష్యత్తు కోసం చెడు వ్యసనా లకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ , గుట్కా ,గంజాయి తదితర చెడు అలవాట్లతో కలిగే దుష్ప్రభావాలను ఆమె సమగ్రంగా వివ రించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఉత్తమ విద్యార్థులుగా ఉంటూ మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేస్తామని విద్యార్థుల చేత ఆమె ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ నోముల రామస్వామి, అధ్యాపకులు వాసు రామ్, లింగస్వామి పాల్గొన్నారు.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-12-2024 & All other 6 months tenure gold loans up to 31-03-2025 and EMI gold loans due up to 30.09.2025.Also those gold loans where interest is due and not paid up to 30.09.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 10.12.2025 ఉ. 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 10.12.2025 - MULUGU DISTRICT - MULUGU-WARANGAL:** 3865000526, 3865000546, 3865000553, 3865000608, 3865000645, 3865000735, 3865000942, 3865000943, 3865000969, 3865000993, 3865001018, 3865001088, 3865001147, 3865001179, 3865001181, 3865001266, 386504585, 386504590. **Auction Date: 10.12.2025 - WARANGAL(RURAL) DISTRICT - NARSAMPET:** 2184000259, 2184000375, 2184000514, 2184000624, 2184000696, 2184000716, 2184000867, 2184000886, 2184000889, 2184000902, 2184000933, 2184000954, 2184000980, 2184001005, 2184001006, 2184001013, 2184001076, 2184001089, 2184001111, 2184001118, 2184001156, 2184001160, 2184001175, 2184001194, 2184001204, 2184001211, 2184001257, 2184001270, 2184001277, 2184001424, 2184001457, 2184001470, 2184001475, 2184001497, 218404806, 218404947. **PARKAL:** 2121000224, 2121000260, 2121000279, 2121000283, 2121000287, 2121000292, 2121000308, 2121000393, 2121000440, 2121000464, 2121000511, 2121000512, 2121000542, 2121000552. **Auction Date: 10.12.2025 - WARANGAL(URBAN) DISTRICT - BHIMDEVARAPALLI-KARIM NAGAR:** 3901000321, 3901000634, 3901000645, 3901000671, 3901000697, 3901000698, 3901000718, 3901000745, 3901000802, 3901000817, 3901000849, 3901000859, 3901000872, 3901000885, 3901000886, 3901000915, 3901000922, 3901001021, 3901001046, 3901001067, 3901001081, 3901001093. **HANMAKONDA:** 0564003064, 0564003656, 0564003665, 0564003666, 0564003703, 0564003704, 0564003738, 0564003783, 0564003803, 0564003835, 0564003871, 0564003882, 0564003895, 0564003898, 0564004018, 0564004025, 0564004029, 0564004063, 0564004106, 0564004108, 0564004138, 0564004148, 0564004163, 0564004169, 0564004170, 0564004190, 0564004274, 0564004291, 0564004294, 0564004295, 0564004304, 0564004353, 0564004355. **HANMAKONDA-KUX ROAD:** 4190001570, 4190001877, 4190002006, 4190002043, 4190002054, 4190002094, 4190002103, 4190002121, 4190002123, 4190002136, 4190002156, 4190002157, 4190002159, 4190002186, 4190002231, 4190002253, 4190002271, 4190002312. **KAZIPET:** 1777002532, 1777002689, 1777002820, 1777002961, 1777003006, 1777003127, 1777003180, 1777003186, 1777003195. **WARANGAL:** 0428002461, 0428002532, 0428002584, 0428002653, 0428002800, 0428002923, 0428002973, 0428002975. **WARANGAL-J P N ROAD:** 3874002707, 3874003009. **WARANGAL-M.G.ROAD:** 2500002165, 2500002175, 2500002198, 2500002201, 2500002379, 2500002591, 2500002602, 2500002656, 2500002660, 2500002681, 2500002686, 2500002701, 2500002711, 2500002727, 2500002772, 2500002823, 2500002841, 2500002876, 2500002877, 2500002903, 2500002910, 2500002925, 2500002956, 2500002958, 2500002969, 2500003030. **WARANGAL-UNDER BRIDGE ROAD:** 3875003241, 3875003242, 3875003243, 3875003266, 3875003351, 3875003393, 3875003541, 3875003604, 3875003658.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 22.12.2025 ఉ. 10.00 గం.లకు **MULUGU DISTRICT - MULUGU-WARANGAL:** Muthoot Fincorp Ltd, 6-57, First FloorOpposit HDFC Bank , Beside UNION Bank Mulugu, Telangana-506343, **WARANGAL(RURAL) DISTRICT - NARSAMPET:** FIRST FLOOR, SRINIVAS RESIDENCIAL , HNO 1-118-20,SURVEY NO: 797,FIRST FLOOR,, WARANGAL ROAD, ABOVEHDFC BANK , NARSAMPET, TELANGANA , 506132, **WARANGAL(URBAN) DISTRICT - WARANGAL-UNDER BRIDGE ROAD:** FIRST FLOOR, . , 16-10-1390, UNDER BRIDGE ROAD, NONEOLD SBH BANK , SHIVA NAGAR, TELANGANA , 506002 .. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి

MUTHOOT FINCORP LTD

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-12-2024 & All other 6 months tenure gold loans up to 31-03-2025 and EMI gold loans due up to 30.09.2025.Also those gold loans where interest is due and not paid up to 30.09.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 09.12.2025 ఉ. 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 09.12.2025 - JANAGAON DISTRICT - JANAGAON:** 1470000329, 1470000376, 1470000475, 1470000487, 1470000548, 1470000691, 147002074, 147002076. **THARIGOPPULA-WARANGAL:** 3866000350, 3866000363, 3866000399, 3866000640, 3866000736, 3866000839, 3866000847, 3866000892, 3866000942, 3866000943. **Auction Date: 09.12.2025 - JAYASHANKAR BHUPALPALLY DISTRICT - BHUPALPALLY:** 4046000311, 4046000330, 4046000470, 4046000473, 4046000543, 4046000642, 4046000714. **KATARAM:** 4028002216, 4028002220, 4028002403, 4028002423, 4028002445, 4028002475, 4028002610, 4028002763, 4028002900, 4028002939, 4028002961, 4028002975, 4028003037, 4028003051, 4028003057, 4028003065, 4028003073, 4028003076, 4028003080, 4028003104, 4028003105, 4028003107, 4028003117, 4028003139, 4028003197, 4028003199, 4028003217, 4028003230, 4028003242, 4028003259, 4028003276, 4028003278, 4028003288, 4028003317, 4028003335, 4028003349, 4028003361, 4028003365, 4028003367, 4028003370, 4028003378, 4028003426, 4028003450, 4028003473, 4028003481, 4028003504, 4028003524, 4028003526, 4028003542, 4028003551, 4028003552, 4028003557, 4028003567, 4028003581, 4028003619, 4028003641, 4028003658, 4028003670, 4028003691, 4028003716, 4028003720, 4028003734, 4028003744, 4028003753, 4028003773, 4028003776, 4028003780, 4028003781, 4028003791, 4028003810, 4028003813, 4028003835, 4028003857, 4028003876, 4028003882, 4028003953, 4028003976, 4028003984, 4028003995, 4028004003, 4028004018, 4028004029, 4028004030, 4028004033, 4028004034, 4028004044, 4028004047, 4028004073, 4028004090, 4028004091, 4028004093. **Auction Date: 09.12.2025 - MAHABOOBABAD DISTRICT - KESAMUDRAM:** 3973003332, 3973003341, 3973003381, 3973003399, 3973003420, 3973003424, 3973003431, 397300345, 3973003456, 3973003466, 3973003532, 3973003542, 3973003577, 3973003592, 3973003632, 3973003640, 3973003645, 3973003697, 3973003734, 3973003790, 3973003858, 3973003859, 3973003863, 3973003868, 3973003886, 3973003887, 3973003974, 3973003985, 3973004053, 3973004072, 3973004109, 3973004156, 3973004198, 3973004207, 397302864. **MAHABOOBABAD:** 1448007089, 1448007927, 1448007946, 1448007971, 1448008012, 1448008016, 1448008090, 1448008116, 1448008197, 1448008199, 1448008211, 1448008228, 1448008249, 1448008282, 1448008286, 1448008306, 1448008313, 1448008335, 1448008342, 1448008355, 1448008395, 1448008448, 1448008455, 1448008489, 1448008577, 1448008601, 1448008602, 1448008727, 1448008759, 1448008761, 1448008768, 1448008807, 1448008813, 1448008938, 1448008939, 1448008941, 1448008970, 1448009005, 1448009037, 1448009102, 1448009107, 1448009145, 1448009147, 1448009242, 1448009247, 1448009314, 1448009357, 1448009397, 1448009404, 1448009405, 1448009420, 1448009451, 1448009470, 1448009520, 1448009548, 1448009695, 1448009741, 1448009746, 1448009762, 1448009838, 144801438, 144805903, 9144800003. **MARIPEDA:** 4209000266, 4209000420, 4209000519, 4209000588, 4209000646, 4209000649, 4209000652, 4209000771, 4209000886, 4209000908, 420902275, 420902388. **THORRUR:** 1511000478, 1511000515, 1511000576, 1511000600, 1511000665, 1511000672, 1511000722, 1511000739, 1511000777, 1511000799, 1511000809, 1511000817, 1511000901, 1511000909, 1511001051, 1511001068.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 20.12.2025 ఉ. 10.00 గం.లకు **JANAGAON DISTRICT - JANAGAON:** FIRST FLOOR, ALLADI COMPLEX , FIRST FLOOR , 2-6-143, BUS STAND ROAD, NEARD S P OFFICE , JANGAON, TELANGANA , 506167, **JAYASHANKAR BHUPALPALLY DISTRICT - BHUPALPALLY:** FIRST FLOOR, B.SHANKARAIAH , HNO:3-222/C ,MAIN ROAD BHUPALPALLY, SBI LINE, ABOVESHIVA BOOK STALL , BHUPALPALLY, TELANGANA , 506169, **MAHABOOBABAD DISTRICT - MAHABOOBABAD:** FIRST FLOOR, TIRUMALA BUILDING , 3-5-1/2,3, NARSAMPET ROAD, OPPOSITEAPSRTC BUS STAND , MAHABOOBABAD, TELANGANA , 506101 .. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి

MUTHOOT FINCORP LTD

# ఇసుక లారీ బీభత్సం



మహాదేవపూర్. నవంబర్ 18,(నినాదం): మహాదేవపూర్ మండల కేంద్రం లో ఇసుక లారీ డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహన్ని ఢీకొట్టి బీభత్సం సృష్టించింది. కాటారం వైపు నుంచి వస్తున్న ఇసుక లోడు కోసం లారీ మహాదేవపూర్ ఇసుక క్వారీ కి వెళ్లే క్రమంలో ఈ ఘటన చోటు చేసుకోంది. డ్రైవర్ నిర్లక్ష్యం గా, అజాగ్రత గా నడపినట్లు స్తానికులు ఆరోపించారు. డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని, గద్దె ను ఢీ కొనడంతో విగ్రహం నెలకూలింది.ప్రక్కనే ఉన్న విద్యుత్తు స్తంభం కింద పడి పలువురికి గాయాలు అయ్యాయి. డ్రైవర్ కు స్వల్ప గాయాలు కావడం తో మహాదేవ పూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం కి తరలించారు. ఓ వ్యక్తి కి విద్యుత్ స్తంభం పడి గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కిందపడి విద్యుత్ స్తంభం పడి ట్రాఫిక్ నెలకుంది. రహదారిపై పడిన రహదారిపై పడిన విద్యుత్ స్తంభాన్ని విగ్రహాన్ని తొలగించి ట్రాఫిక్ పునరుద్దరణ చేపట్టారు. అంబేద్కర్ పలు దళిత సంఘాలు చేరుకొని విగ్రహాన్ని పునర్నిర్మాణం చేపట్టాలని రాస్తారోకో చేశారు. పోలీసులు వారికి సముదాయించి పంపించారు.

## జర్నలిజానికి వన్నె తెచ్చిన మేధావి సదుర్ల వినయ్‌కుమార్

**వారి రచనలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం**

**మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం): జర్నలిజానికి వన్నెతెచ్చిన మేధావి, నిరాడంబరుడు, ఆదర్శ జీవి సదుర్ల వినయ్ కుమార్ అని, వారి రచనలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ప్రజాశక్తి మాజీ ఎడిటర్, జర్నలిజానికి నూతన ఒరవడి తెచ్చిన మేధావి సదుర్ల వినయ కుమార్ వనపర్తి వాస్తవ్యులు కావడం గర్వించదగ్గ విషయం అని రావుల చంద్రశేఖర్ రెడ్డి కొనియాడారు.సదుర్ల వినయ కుమార్ 'పేపర్ బాయ్ టు ఎడిటర్' పుస్తకావిష్కరణ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనివార్య కారణాల వల్ల తాను రాలేకపోయినందుకు క్షమించాలని ఫోన్ ద్వారా వారి జీవితం సామాజిక స్పృహ, సామాజిక అంశాలకు నిలయమని అభినందించారు.రావుల చంద్రశేఖరరెడ్డి తరుపున బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ఎండి.గౌస్,వహీద్ లు వినయ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మల్యాల బాలస్వామి ఉన్నారు

## కార్తీక వన భోజనాల్లో మాజీ మంత్రి



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) : కార్తీక మాసం సందర్భంగా వనపర్తి పట్టణంలోని బాల్ నగర్ 4 వ వార్డు ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం వన భోజన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక మాసం పవిత్రమైందనీ అక్కడి వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు గులాం ఖాదర్ ఖాన్, ఉంగళం తిరుమల్, ఎర్ర శ్రీను, నీలస్వామి, ప్రశాంత్, బాలరాజు, వసంత, చిట్యాల రాము తదితరులు ఉన్నారు

**పత్తి పంటకు మద్దతు ధర**

# రూ.8,110 చెల్లించాలి



**స్లాట్ ద్వారా పత్తి కేవలం 7క్వింటాలు కొనుగోలు నిబంధన ఎత్తివేయాలి**

**పత్తి దిగుమతి సుంకం ఎత్తివేయాలి**

**పత్తి రైతులకు బాసటగా పోరుబాట పట్టిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) పత్తి పంటకు మద్దతు ధర రూ.8 వేల110 రూపాయలు చెల్లించాలని, స్లాట్ ద్వారా పత్తి కేవలం 7 కింటాలు కొనుగోలు నిబంధన, పత్తి దిగుమతి సుంకం ఎత్తివేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేర కు పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల ను ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు ఎస్.ఎస్.వి కాటన్ మిల్లు దగ్గర పత్తిరైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పత్తి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయి రోడ్లు ఎక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా 50లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, అకస్మాత్తుగా సి.సి.ఐ కేంద్రాలు, జిన్నింగ్ మిల్లులు కొనుగోలు నిలిపివేయడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని దుయ్యబట్టారు.బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెరొక 8మంది ఎం ఎ లు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ప్రయోజనం లేకపోయిందని, రైతులు మద్దతు ధరలేక, యూరియా దొరకక, బోనస్ లేక, రుణ మాఫీ కాక, కరెంట్ కోతలతో హరిగోస పడుతుంటే పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాలకు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని మండి పడ్డారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రంలో 12 క్వింటాలు కొనుగోలు చేస్తుంటే కాపస్ యాప్ ద్వారా తెలంగాణలో 7క్వింటాలు కొనడం ఏమిటని ప్రశ్నించారు.సి.సి.ఐ కేంద్రాలు, జిన్నింగ్ మిల్లుల మధ్య సమన్వయం చేసి పత్తి కొనుగోలు ప్రారంభించాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా వ్యాప్తంగా పత్తినీ మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి పాల్గొన్నారు.

# కంటి చూపు సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) మధుమేహం కారణంగా సంభవించే కంటి చూపు సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించి 'దృష్టి' కార్యక్రమంతో సమగ్ర స్క్రీనింగ్ ద్వారా ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బండారు నగర్ లో ఉన్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో, ఇందిరానగర్ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న మధుమేహ దృష్టి ఉచిత శిబిరాలను సందర్శించి రెటినోపతి స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మధుమేహ రోగులకు రెటినోపతి స్క్రీనింగ్ కార్యకలాపాల పురోగతిని సమీక్షించి కంటి చూపు రక్షణలో ఈ కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. మిషన్ మధుమేహ దృష్టి స్క్రీనింగ్‌ను వేగవంతంగా నిర్వహించి ప్రతి అర్హుడికి పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో మధుమేహం ఉన్న రోగులు అందరినీ స్క్రీనింగ్ నిర్వహిస్తున్న శిబిరానికి తీసుకువచ్చే బాధ్యత ఆశ వర్కర్లపై ఉందని ఆదేశించారు. అందరినీ శిబిరానికి తీసుకువచ్చి స్క్రీనింగ్ నిర్వహించినప్పుడే కార్యక్రమం లక్ష్యాన్ని సాధించగలమని కలెక్టర్ సూచించారు.స్క్రీనింగ్ కోసం వచ్చే రోగులను ఎక్కువ సేపు వేచి ఉండనీయకుండా త్వరగా స్క్రీనింగ్ పూర్తి చేసి వారికి నివేదిక ఇచ్చి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.

**-భవన నిర్మాణ పనుల పరిశీలన**

జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో నూతనంగా నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ నూతన భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణాన్ని నాణ్యవంతంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన వసతిగృహ భవనాన్ని జనవరి 26 లోపు ప్రారంభానికి సిద్ధమయ్యేలా పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ సంబంధిత గుత్తేదారుకు సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ రామచంద్రరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

**డ్రగ్స్ రహిత**

# సమాజాన్ని నిర్మించుకుందాం

**మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పిలుపు**



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) : డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందామని, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా వనపర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎవరు డ్రగ్స్ తీసుకున్న, అమ్మిన, తెలిసిన సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న ప్రభుత్వ సంకల్పంలో మనమంతా భాగస్వాములమవుదామని, డ్రగ్స్ రహిత భావన శైలిని అనుసరిస్తూ ఎవరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు కృషి చేద్దామని చెప్పారు. డ్రగ్స్ కు అలవాటు పడి అనేక కుటుంబాలు చిన్నా భిన్నం అవుతున్నాయని, అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన గుర్తు చేశారు. మాదకద్రవ్యాలకు 15 నుండి 30 సంవత్సరాల వయసు వారు ఎక్కువగా వాటికి ప్రభావితం అవుతున్నారని, దీనివల్ల తల్లిదండ్రులను చంపడం, కొట్టడం, తిట్టడం, డబ్బులను ఎత్తుకెళ్లడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ తీసుకొని వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారని, పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా మన అందరి పిల్లలుగా భావించి నిరోధించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు ఎక్కడ కనబడిన, అమ్మిన సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు భోజరాజు, జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల కరుణాకర్, మున్సిపల్ మేనేజర్, మెప్మా అధికారులు బాలరాజు, యువరాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంగన్ వాడీ టీచర్ విధులకు గైర్హాజరు



ఖానాపురం నవంబర్ 18 ( నినాదం ) : ఖానాపురం మండలంలోని ధర్మరావుపేట , బాలుతండా, బుధరావుపేట గ్రామాలను ఖానాపురం ఎంపీడిఓ అద్వైత ఆకస్మికంగా సందర్శించారు. బాలు తండాలోని అంగన్ వాడీ సెంటర్ ను ఎంపీడీఓ సందర్శించగా అంగన్ వాడీ టీచర్ గైర్హాజరయ్యారు. ఆయా అదే సమయంలో అంగన్ వాడీ సెంటర్ కు తాళం వేసి వెలుతున్న ఆయాను పిలిపించి మాట్లాడారు. అంగన్ వాడీ టీచర్ బంధువు చనిపోతె వెళ్ళిందని చెప్పడం పట్ల ఎంపిడిఓ అసహనం వ్యక్తం చేసింది. సమయపాలన , విధుల పట్ల బాధ్యతయుతంగా మేలగాల్సిన అంగన్ వాడీ టీచర్ గైర్హాజరు అవ్వడం పట్ల ఎంపిడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలాంటి అనుమతి లేకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన బాలుతండా అంగన్ వాడి టీచర్ పై నర్సంపేట సీడీపిఓ సమాచారం అందించి శాఖపరమైన చర్యలకు ఉపక్రమించమన్నారు. ఇటీవల గొల్లగూడెం తండా లో అంగన్ వాడీ టీచర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో జరిగిన ఘటనపై విధుల నుంచి తొలగించబడింది. ఐనప్పటికి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న తీరు పట్ల ఎంపీడీవో అసహనం వెలిబుచ్చారు. అనంతరం ప్రైమరీ స్కూల్ ను విజిట్ చేయగా స్కూలు నందు టీచర్ ఇద్దరు పిల్లలు మాత్రమే ఉన్నందున పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు ఎందుకు రావడం లేదని అడిగి తెలుసుకున్నారు.బాలు తండాలో శానిటేషన్ నిర్వహణ బాగుందని కార్యదర్శి అనితను ఈ సందర్భంగా ఎంపిడిఓ అభినందించారు.

## మాదకద్రవ్యాల బారిన పడి యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దు





వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) దేశాభి వృద్ధిలో భాగస్వాములు కావాల్సిన యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు.నషాముక్త్ భారత్ అభియాన్ (మిషన్ పరివర్తన) కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశమైన అభివృద్ధి సాధించాలంటే అందులో యువత ప్రధాన భూమిక ఉంటుందని, అలాంటిది ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మన భారత దేశమని చెప్పారు. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన యువతలో కొంతమంది తప్పుడు స్నేహం, దురలవాట్ల వల్ల మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను చేతులారా నాశనం చేసుకోవడమే కాకుండా తమ తల్లిదండ్రులకు శోకాన్ని మిగుల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా సరైన మార్గంలో పయనించాలని పిలుపు నిచ్చారు. వనపర్తి జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ కనిపించిన, లేదా ఎక్కడైనా గంజాయి పండిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీస్ యంత్రాంగానికి చెప్పి మీ తోటి వాళ్ళ జీవితాలను కాపాడాలని సూచించారు. మాదకద్రవ్యాలతో పట్టుబడితే మాత్రం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాల సేవనం చేయమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ డ్రగ్స్ ఎన్ని రకాలుగా ఉంటాయి, వాటి వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.సుధారాణి, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, వనపర్తి సీఐ, ఎస్సై, సిడిపిఓ లు, సూపర్వైజర్లు, ఐసిడిఎస్ సిబ్బంది, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ ఏఈ



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలంలోని విద్యుత్ శాఖ ఏఈ హర్షవర్ధన్ రెడ్డి ట్రాన్స్ ఫార్మర్ మంజూరి కోసం రూ. 20వేలు లంచం తీసుకుంటుండగా మంగళవారం ఏసీబీ అధికా రులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్లితే.. రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ శాఖ ఏఈ గా విధుల్లో చేరిన హర్షవర్ధన్ రెడ్డి ఓ రైతుకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసేందుకు రూ.50వేలు లంచం డిమాండ్ చేశాడు. ఆ రైతు అంత ఇచ్చుకోలేను అని కోరగా..చివరకు రూ.40 వేలకు తగ్గేది లేదు అని తేల్చి చెప్పాడు. దీంతో ఆ రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం రైతుకు మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ సారథ్యంలో అధికారులు డబ్బులు ఇచ్చి పంపారు. గోపాల్ పేట విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈకి రైతు రూ.20వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు అకస్మికంగా దాడి చేసి పట్టుకున్నారు. ఏఈ నుంచి రూ.20 వేలు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేశారు. లంచం తీసుకుంటూ పట్టుబడిన ఏఈని బుధవారం నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టనున్నట్టు ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ వెల్లడించారు. ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇన్ స్పెక్టర్ లింగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు. వనపర్తి విద్యుత్ శాఖ డీఈ, ఏడీ గోపాల్ పేట విద్యుత్ కార్యాలయానికి వచ్చారు. వారి ద్వారా డీఎస్పీ బాలకృష్ణ వాంగ్మూలం తీసుకున్నారు. ఇటీవల వనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కూడా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి పలు చోట్ల సోదాలు చేశారు. సోమవారం కూడా వనపర్తిలో ఓ కార్యాలయానికి ఏసీబీ అధికారులు వస్తున్నారని పుకార్లు షికార్లు చేశాయి. వరుసగా ఏసీబీ అధికారుల దాడులు జరుగుతుండడంతో అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలపై నిఘా ఉంచి అవినీ తికి పాల్పడుతున్న అధికారులపై దాడులు నిర్వ హించాలని కోరుతున్నారు

# ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, నవంబర్ 18(నినాదం):** ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సబిత అనిల్ కిషోర్ తో కలిసి వెంకటాపురం డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు వెంకటాపురం డివిజన్ లోని బురాన్ హౌసింగ్ సొసైటీ లో 25 లక్షలతో సిసి రోడ్ల కుశంకుస్థాపన జోషి నగర్ లో 25 లక్షల వ్యయంతో వేసిన సిసి రోడ్డుకు ప్రారంభించారు. జోషినగర్ నాలాకు రిటైనింగ్ కూడా కట్టాలని ఇంజనీర్ కు ఎమ్మెల్యే ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న మౌలిక వసతులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో అమర్ షాకీర్, మునీర్ బాయ్, ముర్ధజ తంబు వాలా జోషి నగర్ కాలనీవాసులు కుమారి రెడ్డి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, వినోద్, కృష్ణమూర్తి, నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శ్రీనివాస్ స్వామి, సయ్యద్ మోసిన్,జమేధర్, లోకేష్, వీణ ,, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కొడంగల్ పై ముఖ్యమంత్రిది సవతి తల్లి ప్రేమ



### కేడీపీ జేఏసీ నాయకులు

**కొడంగల్, నవంబర్ 18(నినాదం) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ పై సవతి ప్రేమ చూపుతున్నారని కేడీపీ జేఏసీ కో కన్వీనర్లు ఎరన్ పల్లి శ్రీనివాస్, మాసాని వెంకటయ్య, యూ. రమేష్ బాబు లు అన్నారు. మంగళవారం కొడంగల్ లో కరపత్రాలు పంచుతూ వ్యాపారస్తులతో మాట్లాడుతూ, కొడంగల్ అభివృద్ధి విషయం లో ఏళ్లనాటి నుండి వెనకకు వేయబడుతూనే ఉందన్నారు. శంకుస్థాపన చేసి,పనులు ప్రారంభించి, మధ్యలోనే ఆపి వేసి హకింపేటకు తరలించడం సరికాదన్నారు. తరలించిన మెడికల్ కాలేజీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల భవన నిర్మాణాలు కొడంగల్ లోనే నిర్మించాలని కేడీపీ జేఏసీ పోరాటం లో విద్యావంతులు, వ్యాపారస్తులు కలసి రావాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అభివృద్ధి జరగదని, ముఖమంత్రిని అడిగి కొడంగల్ ను అభివృద్ధి చేసుకుందామని, అభివృద్ధి కోసం అందరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎరన్ పల్లి వెంకటయ్య, బసవరాజు, హన్మంతు, బీములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి





### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 18 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీ పూర్ లోని కార్యాల యంలో కుత్బుల్లా పూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం పలు శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# మృతుల కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**మహేశ్వరం, నవంబర్ 18 (నినాదం) :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మండలంలోని కొండ్రిగాని బోర్డు తండ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిగుండు తండా గ్రామానికి చెందిన సభావట్ పీప్లి, మక్త మాదారం గ్రామపంచాయతీ చెందిన ఎండి జహీరా బేగం కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు 10,000 ఆర్థిక సాయం అందించారు. అనంతరం బీసీ మండల అధ్యక్షుడు పిప్పల వెంకటేష్ గారి తండ్రి సోమవారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అమంగల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్జున్ రావు వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సులోచన సాయిలు నరసింహ మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి ప్రియా రమేష్ మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్ పాండు నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నాయకులు కృష్ణయ్య మహేష్ జలీల్ రాములు నాయక్ సత్యనారాయణ రాజు గణేష్ వెంకటేష్ సక్రు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల కార్టన్ సెర్చ్



**అల్వాల్, నవంబర్ 18( నినాదం) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని హస్మత్పేట హరిజన బస్తి సిక్కుల బస్తీలోకా ర్డెన్ సర్చ్ నిర్వహించారు డిసిపి కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఏసిపిలు ఫేక్ బషీరాబాద్ ఏసిపి బాలగంగిరెడ్డి, మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి, సిఐలు ప్రశాంత్, డి ఐ తిమ్మప్ప, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శంకరయ్య సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో వెహికల్స్ రేషన్ బియ్యం బెల్ట్ షాపులపై దాడి 40 లీడర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్‌లో పతాక విజయం



### భవన్స్ విద్యార్థిని సంచలనం

**అల్వాల్, నవంబర్ 18 (నినాదం) :** మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్, కిస్తాపూర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో భవన్స్ వివేకానంద కాలేజ్ (సైనికపురి) విద్యార్థిని పఠాన్ సానియా బేగం స్వర్ణ పతకం సాధించి జిల్లా గర్వకారణంగా నిలిచింది. బీకాం కంప్యూటర్స్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సానియా, రంగా రెడ్డి జిల్లా జట్టు తరఫున ఆడి, ఫైనల్లో వరంగల్ జట్టును ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. నవంబర్ 13 నుంచి 16 వరకు జరిగిన ఈ పోటీల్లో ఆమె అద్భుత ప్రతిభను ప్రదర్శించింది.సానియాకు ఆచార్యులు, కోచ్‌లు ప్రశంసలు కురిపించారు. ఆమెకు శిక్షణ అందిస్తున్న కోచ్ వై. రాజు మార్గదర్శకత్వంలో ఈ విజయాన్ని సాధించినట్లు తెలియజేశారు. భవన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. జి.ఎస్.వి.ఆర్.కే. చౌదరి, ఫిజికల్‌డైరెక్టర్‌కొండల్‌రెడ్డిసానియానుఅభినందిస్తూ మాకళాశాలకి ఇది గర్వకారణం' 'అనిపేర్కొన్నారు.సానియా తండ్రి రహమ్తుల్లా ఖాన్ పఠాన్ (ఎక్స్ సర్వీస్‌మ్యాన్), తల్లి పి. ముంతాజ్ బీబీ తమ కుమార్తె విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 18 (నినాదం):** కుత్బు ల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజులరా మారం డివిజన్ "ఎయిరో నగర్" కాలనీలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా పార్కుల అభి వృద్ధి, అంతర్గత రోడ్ల మరమ్మత్తులతో పాటు మౌలిక వసతుల కల్పనపై విన్నవించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తూ గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా "ఎయిరో నగర్" అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమంతరావు, మాజీ వార్డు సభ్యులు అంజన్ గౌడ్, అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అంజన్ గౌడ్, నాయకులు ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, ప్రసాద్, గౌస్, శ్రవణ్, మహిళా నాయకురాలు మామి, ఎయిరో నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి.రాజగోపాల్, కోశాధికారి కె.సాయి ప్రసాద్, డైరెక్టర్లు ఏసీఎస్ రావు, ఉమారాణి, కాలనీ వాసులు సుబ్బు యార్ల గడ్డ, వివిధ శాఖల అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.





# రోడ్లను అభివృద్ధి చేయండి : ఎమ్మెల్యేకు వినతి



**రాజేంద్రనగర్ నవంబర్ 18 ( నినాదం):** గుంతలు గుంతలు ఏర్పడ్డ రోడ్లను మరమ్మత్తులను చేపట్టి అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఏ సి ఎఫ్ కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యేను కలిసిన వారు వినతిపత్రం అందజేశారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గుంతల రోడ్లను , టిప్పుఖాన్ బ్రిడ్జి నుండి బండ్లగూడ రోడ్డు వరకు గుంతలు పడి పరిస్థితి అధ్వానంగా మారిందని పేర్కొన్నారు. బైరాగి గూడ మేస్త్రి కాలనీ లో పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను చేపట్టాలని ఆయనకు వివరించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. సమస్యను పరిశీలించి, అవసరమైన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, ఏసిఎఫ్ కాలనీ అధ్యక్షుడు వినయ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నరేందర్ బాబు , విజయ్ పద్మనాభం, అది నారాయణతదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



**వికారాబాద్, నవంబర్ 18 (నినాదం):** నిత్యం హైదరా బాద్ విధి నిర్వ హణ కోసం జిల్లా పరిధి లోని ఎన్నెపల్లి నుండి కరాక పోకలు సాగించే వ్యక్తి ఈ నెల 11 నుండి కని పించ డం లేదని వికారాబాద్ పోలీసులు మంగళ వారం వా రం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నెపల్లి కి చెం దిన ససుగొముల కిరణ్ కుమార్ (31) హైదరాబాద్ లో ని హాఫిజ్ లో కారు డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తు న్నారు. ఈ నేపథ్యంలో ఎప్పటిలాగే ఈ నెల 11న కూడా హైదరాబాద్ వెళ్ళి తిరిగి రాలేదని భార్య పెద్ద గొల్ల శ్రీలత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కనిపించకుండా పోయిన వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు 8712670030, 8712670031ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

# పత్తి కొనుగోలుపై విధించిన నిబంధనలు ఎత్తివేయాలి

### బీఆర్ఎస్ నాయకులు



**వికారాబాద్, నవంబర్ 18(నినాదం):** రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని వారికి అండగా ఉండాల్సిన ప్రభుత్వం నిబంధనల పేరుతో ధాగా చేయడం శోచనీయమని మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి,బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి లు అన్నారు. మంగళవారం పరిగి నియోజకవర్గం పూడూర్ మండల కేంద్రంలోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అతివృష్టితో పంటలు నష్టపోయారని ఉన్న కాస్త దిగుబడిని విక్రయించే తరుణంలో నిబంధనలు పెట్టి హింసిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పత్తి కొనుగోలులో కొత్త నిబంధనలు తీసుకువచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేయడం భావ్యంకాదన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం లో ఆధార్ కార్డుపై ఒక సారీ నమోదు చేసుకుని ఎంత దిగుబడినైనా విక్రయించుకునే వెసలుభాటు ని చ్చారని అన్నారు. ప్రభుత్వం విధించిన నిబంధనలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పాత పద్దతిని అవలంభించి రైతుల ఇబ్బందిని తొలగించాలని కోరారు. రైతులు పండించిన పంటను స్వంత జిల్లాలో విక్రయించాలన్న విధానంతో రైతులు ఇబ్బంది పడుతన్నారని సమీప జిల్లాలో కూడా విక్రయించే విధంగా చూడాలని అన్నారు. తేమ శాతం అధికంగా ఉందన్న కారణంతో ధరలో కోతవిధించడం విడ్డూరమని వారు అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు చేయాలని అన్నారు. మంత్రివర్గ సమావేశంలో ఎన్నికల అంశం తప్ప రైతులకోసం చర్చ జరగకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులకు పంట నష్టం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో రైతులను కంటికి రెప్పలా చూసుకున్నారని నేడు రైతు కంట కన్నీరు చూస్తున్న తీరు ఉరికేపోదని శాపనార్థలు పెట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవతీసుకుని ప్రతి రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రదపటేల్, జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పరిధిలో ఘనంగా కార్తీక దీపోత్సవం

**జవహర్ నగర్, నవంబర్ 18 (నినాదం):** కార్తీక మాసం ఆధ్యాత్మికతకు పవిత్రతకు దైవభక్తికి పవిత్రమైన మాసం అని విశ్వహిందూ పరిషత్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి కమల్ పంత్ అన్నారు. కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల అంబేద్కర్ నగర్ యాదవ సంఘ పరిధిలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం గోమయ ప్రమిదలతో కార్తీక దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి కమల్ పంత్ హాజరై మాట్లాడుతూ కార్తీక మాసం పుణ్యమాసమని పవిత్రమైన దేవుళ్లకు ప్రీతికరమైన మాసం అన్నారు. ఆవు పేడతో చేసిన ప్రమిదలు అనేవి పర్యావరణహితమైనవి సాంప్రదాయమైన ఆవు పేడతో చేసిన ప్రమిదలు సురక్షితమైనవి ఇవి పర్యావరణానికి హాని కలిగించవని అన్నారు. ఈ ప్రమిదలను వాడడం సాంప్రదాయానికి ప్రతీకలు అన్నారు.



శివునికి ఇష్టమైన మాసం కార్తీకమేనన్నారు. సర్వదేవతలకు ఈ మాసం మహా ప్రీతికరమన్నారు. ఈ మాసంలో పూజలు వ్రతాలు మాల ధారణ వంటి కార్యక్రమాలు జరగడం శుభకార్యాలు తదితర కార్యక్రమాలు కార్తీక మాసంలోనే ఎక్కువగా జరుగుతాయి అన్నారు. ఈ గోమయ ప్రమిదల దీపోత్సవం అంబేద్కర్ నగర్ లోని మల్లికార్జున స్వామి దేవాలయంలో జరగడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కుటుంబాలు పాల్గొని గోమయ ప్రమిదల్లో జ్యోతులు వెలిగించారు. అనంతరం వేద పండితుల ప్రవచనాలు తిలకించి భక్తులు తరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి రజనీకాంత్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్, తదితరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ



**కుత్బుల్లాపూర్, నవంబర్ 18 (నినాదం) :** మాదాకద్రవ్యాల వినియోగంతో యువత పెడదారి పట్ట డంతో పాటు వారి జీవితాలు నిర్వీర్యం అవుతున్నాయని పలు శాఖల అధికారులు, విద్యార్థుల యువత తల్లిదండ్రులు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు అప్రమత్తం కావాల్సిన సమయం ఆసన్నం కావడంతో దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , మున్సిపల్ సిబ్బంది తో "మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ 2025" చేయిం చినారు. అందరూ మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వాములు కావాలని, మాదకద్రవ్యాల రహిత జీవనశైలనే అనుకరిస్తూ యువత, విద్యార్థులు, ఇతరులు ఎవరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని సూచించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమా చారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో అందరం భాగస్వాములు అవ్వాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయిం చినారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య, వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మచ్చ బొల్లారం డివిజన్ శర వేగంగా అభివృద్ధి

### సీసీ రోడ్డు కుశంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్



**అల్వాల్, నవంబర్ 18 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ రాయల్ ఎంక్లేవ్ రోడ్ నెంబర్ 7 లో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల్ ఎంక్లేవ్ లో ఈరోజు దాదాపు 10 లక్షల వ్యయం తో సీసీ రోడ్డు పనులను ప్రారంభించా మని తెలిపారు. మచ్చ బొల్లారం డివిజన్ మల్కాజిగిరి నియోజకవర్గంలో చాలా పెద్ద డివిజన్ అని ఇక్కడ మైనంపల్లి హనుమంతరావు సహకారం తో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,వెంకటేష్,శ్రీనివాస్ గౌడ్, ఆనంద్, లడ్డు రెడ్డి, సంపత్ యాదవ్ మరియు కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి, సుకూర్ , భాస్కర్ రెడ్డి, అనిల్ రెడ్డి, సురేందర్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి ,విజయ్ రెడ్డి, శారద, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

ప్రభుత్వ కార్యదర్శి ఐఏఎస్ శ్రీనివాస్ రాజు

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికార బృందం రోడ్డు పనులు పరిశీలన

చేవెళ్ల,మొయినాబాద్ బైపాస్ పనులను పరిశీలించిన అధికారులు

ప్రమాదానికి కారణమవుతున్న మలుపుల వద్ద రోడ్ విస్తరణ పనులు వేగవంతం చేయాలని సూచన





**చేవెళ్ల నవంబర్ 18 (నినాదం):** హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారి, అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచే యాలని, మెగా కంపెనీ అధికారులకు ప్రభుత్వ కార్యదర్శి ఐఏఎస్ శ్రీనివాస్ రాజు సూచించారు. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు జరిగే రోడ్డు విస్తరణ పనులను అధికారుల బృందం పరిశీలించారు. చేవెళ్ల, మొయి నాబాద్, పట్టణ కేంద్రాల్లో జరిగే బైపాస్ రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న మలుపుల వద్ద, రోడ్డు విస్తరణ పనులు వేగంతం చేయాలని, తెలిపారు. ఏలాంటి ఇబ్బందులు ఎదురవకుండా నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులను నాణ్యతతో పూర్తిచేయాలని మెగా కంపెనీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రాంతీయాధికారి ఆర్వో ) శివ శంకర్,మాజీ ఐఏఎస్ అధికారి సుందర్ అబ్నర్. చేవెళ్ల ఆర్డీవో కె. చంద్రకళ, మొయినాబాద్ తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్, చేవెళ్ల తహసీల్దార్ బి. కృష్ణయ్య లతో పాటు మిషన్ భగీరథ ఎస్ ఇ చలమా రెడ్డి,మేఘ కంపెనీ ప్రతినిధి సురేష్, ఎన్ హెచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్,స్థానిక గిర్దవర్లు రాజేష్ డిప్యూటీ సర్వేయర్ రత్నాకర్, మండల్ సర్వేయర్ జలజ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం కనకదుర్గ వైన్స్ నిబంధనలను ఉల్లంఘన

### ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు జీవన్ రెడ్డి వినతిపత్రం




**కీసర, నవంబర్ 18, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కనకదుర్గ వైన్స్ పక్కనే 100 మీటర్ల దూరంలోనే పాఠశాల ఉన్నం దున విద్యార్థులు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొం టున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వైన్స్ షాప్ మెయిన్ రోడ్డుపైనే ఉండడంతో పార్కింగ్ స్థలం లేకపోవడం, దాని ఫలితంగా వైన్స్‌కు వచ్చే వాహనాలు ప్రధాన రోడ్డుపైనే నిలపడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ వైన్స్‌ను అనుమతించడం పూర్తిగా తప్పు అని పేర్కొంటూ, నాగారం నివాసి జీవన్ రెడ్డి మంగళవారం రోజు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ వినతిలో వైన్స్ షాప్ పాఠశాలకు అతిచేరువులో ఉండటం, రోడ్డు చట్టానికి విరుద్ధంగా వాహనాలు నిలిపివేయడం, ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడుతున్న అంశాలను ప్రస్తావిస్తూ, నియమాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన కనకదుర్గ వైన్స్ లైసెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ సమస్యపై స్పందిస్తూ విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఎక్సైజ్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మున్సిపల్ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలి

**బీజేపీ నాయకులు, నగరపాలక సంస్థ మాజీ మేయర్ సునీల్ రావు**



**కరీంనగర్, నవంబర్ 18(నినాదం)** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని బీజేపీ నాయకులు కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కోరారు. మంగళవారం రోజు హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆధ్వ ర్యంలో కాశాయబృంధం మర్యాద పూర్వ కంగా కలసి... శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కలిసి పలు అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు.కరీంనగర్ నగరపాలక సంస్థ సమస్యలతో పాటు కుంటుపడ్డ నగర అభివృద్ధి, 15 ఫైనాన్స్ నిధులు, డంపు యార్డు ప్రక్షాలనకు నిధుల విడుదల, మున్సి పల్ ఎన్నికల నిర్వహణ తదితర అంశాల పై మనోహర్ లాల్ ఖట్టర్ కు వివరించి. వీటి పరిష్కారం కొసం కృషి చేయాలని కోరారు. ఈ సంధర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, నగరపాలక సంస్థలో పలు రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు. వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీస్కోవాలని మనో హర్ లాల్ ఖట్టర్ ను కోరినట్లు తెలిపారు. తె లంగాణ రాష్ట్రం లో మున్సిపాలిటీ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా కరీంనగర్ నగర పాలక సంస్థ లో పాలకవర్గం లేకపోవడంతో 15 ఫైనాన్స్ నిధులు విడుదల కాక నిరం తరంగా జరగాల్సిన నగర అభివృద్ధి కుంటు పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నగరపాలక సంస్థ అభివృ ద్ధి కి ఎలాంటి నిధులు రాక అభివృద్ధి కార్యక్ర మాలు జరగక నగర ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని వివరించినట్లు తెలిపారు. నగరంలో డంపుయార్డు సమస్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీ మేరకు డంపుయార్డు ప్రక్షాల నకు తగిన నిధులను విడుదల చేసి స్థానిక ప్రజల సమస్యలను తీర్చాలని కోరినట్లు తెలి పారు. అంతే కాకుండా కరీంనగర్ నగరపా లక సంస్థ పరిదిలో ప్రజలు ఎదుర్కుంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేలా చొరవ తీస్కోవాలని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office:** Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-12-2024 & All other 6 months tenure gold loans up to 31-03-2025 and EMI gold loans due up to 30.09.2025.Also those gold loans where interest is due and not paid up to 30.09.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 08.12.2025 ఉ . 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 08.12.2025 - KARIMNAGAR DISTRICT - CHOPPADANDI-KARIM NAGAR:** 3907000266, 3907000362, 3907000420, 3907000696, 3907000798, 3907000913, 3907000981, 3907000987, 3907001099, 3907001101, 3907001136, 3907001145, 3907001149, 3907001151, 390703666. **HUZURABAD-WARANGAL ROAD:** 2567000044, 2567000065, 2567000191, 2567000280, 2567000410, 2567000474, 2567000500, 2567000558, 2567000582, 2567000600, 2567000603, 2567000623, 2567000636, 2567000661, 2567000671, 2567000681, 2567000693, 2567000710, 2567000724, 2567000758, 2567000787, 2567000809, 2567000821, 2567000860, 2567000875, 2567000876, 2567000893, 2567000916, 2567000941, 2567000952, 2567000953, 2567000982, 2567000995, 2567000998, 2567001008, 2567001011, 2567001012, 2567001037, 2567001039, 2567001068, 2567001088, 2567001099, 2567001103, 2567001108, 2567001118, 2567001128, 2567001155, 2567001159, 2567001166, 2567001179, 2567001213, 2567001262, 2567001287, 2567001302, 2567001318, 2567001323, 2567001327, 2567001333, 2567001343, 2567001352, 2567001355, 2567001370, 2567001372, 2567001398, 256704005, 256704015, 256704156, 256704285, 256704288, 256704408. **JAMMIKUNTA-KARIMNAGAR:** 4017002308, 4017002645, 4017002884, 4017002938, 4017002963, 4017002969, 4017002993, 4017002999, 4017003015, 4017003021, 4017003042, 4017003046, 4017003108, 4017003111, 4017003112, 4017003155, 4017003184, 4017003187, 4017003316, 4017003337. **KARIM NAGAR-CIVIL HOSPITAL ROAD:** 3899000081, 3899000299, 3899000321, 3899000393, 3899000396, 3899000398, 3899000414, 3899000415, 3899000420, 3899000421, 3899000423, 3899000431, 3899000467, 3899000487, 3899000490, 3899000492, 3899000500, 3899000512, 3899000525, 3899000532, 3899000574, 3899000607, 3899000613, 3899000648, 3899000656, 3899000661, 3899000663, 3899000765, 3899000766, 3899000767, 3899000774, 3899000781, 3899000793, 3899000809, 3899000837, 3899000871, 3899000885, 3899000900, 3899000938, 3899000961, 3899000996, 3899000998, 3899000999, 3899001007, 3899001118. **KARIM NAGAR-JAGITIAL ROAD:** 3902000470, 3902000471, 3902000550, 3902000579, 3902000580, 3902000695, 3902000705, 3902000718, 3902000719, 3902000726, 3902000727, 3902000728, 3902000758, 3902000760, 3902000851, 3902000941. **KARIM NAGAR-MANCHAIRAL ROAD:** 3886000065, 3886000190, 3886000498, 3886000590, 3886000615, 3886000616, 3886000637, 3886000666, 3886000679, 3886000680, 3886000700, 3886000705, 3886000709, 3886000716, 3886000746, 3886000759, 3886000774, 3886000789, 3886000927, 3886000963, 3886000977, 3886000994, 3886001002, 3886001110, 3886001174. **KARIMNAGAR-MANKAMMA THOTA:** 2168000061, 2168000417, 2168000427, 2168000469, 2168000471, 2168000504, 2168000505, 2168000506, 2168000545, 2168000558, 2168000574, 2168000609, 2168000610, 2168000640, 2168000643, 2168000675, 2168000681, 2168000693, 2168000697, 2168000707, 2168000763, 2168000777, 2168000778, 2168000825, 2168000847, 2168000901, 2168000918, 2168000921, 2168000926, 2168000941, 2168000956, 2168000971, 2168000973, 2168000981, 2168001034, 2168001060, 2168001061, 2168001075, 2168001109, 2168001111, 216803006, 216803034. **KARIMNAGER:** 0480000325, 0480000347, 0480000360, 0480000395, 0480000397, 0480000401, 0480000446, 0480000463, 0480000484, 0480000493, 0480000570, 0480000629, 0480000661, 0480000701, 0480000704, 0480000729, 0480000747, 0480000753, 0480000768, 0480000770, 0480000818, 0480000825, 0480000836, 0480000921, 0480000931, 0480000938, 0480000958, 0480000965, 0480000969, 048003336. **KOTHIRAMPUR-KARIM NAGAR:** 3885000280, 3885000462, 3885000468, 3885000511, 3885000575, 3885000645, 3885000685, 3885000742, 3885000744, 3885000756, 3885000796, 3885000817, 3885000832, 3885000854, 3885000860, 3885000861, 3885000862, 3885000877, 3885000901, 3885000902, 3885000914, 3885000954, 3885000956, 3885000975, 3885000996, 3885001025, 3885001035, 3885001109, 3885001113, 3885001148, 3885001149, 3885001159, 3885001167, 3885001168, 3885001187, 3885001238, 3885001248. **Auction Date: 08.12.2025 - PEDDAPALLY DISTRICT - DHARMARAM-KARIM NAGAR:** 3905000244, 3905000322, 3905000477, 3905000478, 3905000494, 3905000496, 3905000539, 3905000577, 3905000582, 3905000583, 3905000584, 3905000597, 3905000603, 3905000640, 3905000670, 3905000672, 3905000683, 3905000720, 3905000738, 3905000779, 3905000816, 3905000836, 3905000903, 3905000907, 3905000909, 3905000911, 3905000924, 3905000925, 3905003550, 3905003678. **GODAVARIKHANI:** 1767000373, 1767000413, 1767000420, 1767000449, 1767000497, 1767000577, 1767000610, 1767000652, 1767000676, 1767000702, 1767000806, 1767000824, 1767000829, 1767000869, 1767000893, 1767000946, 1767001009, 1767001051, 1767001057, 1767001094. **MANTHANI-KARIM NAGAR:** 3906002946, 3906003270, 3906003545, 3906003580, 3906003582, 3906003590, 3906003603, 3906003744, 3906003770, 3906003808, 3906003809, 3906003828, 3906003905, 3906003907, 3906003934, 3906003936, 3906003943, 3906003952, 3906003991, 3906004067. **PEDDAPALLY:** 2210000315, 2210000364, 2210000426, 2210000427, 2210000453, 2210000460, 2210000461, 2210000469, 2210000471, 2210000478, 2210000498, 2210000588, 2210000605, 2210000619, 2210000664, 2210000682, 2210000698, 2210000721, 2210000757, 2210000769, 2210000791, 2210000997, 2210000966. **SULTHANABAD:** 4437000456, 4437000511, 4437000538, 4437000870, 4437000897, 4437000928. **Auction Date: 08.12.2025 - RAJANNA SIRISILLA DISTRICT - KARIMNAGAR – VEMULAVADA:** 3903000407, 3903000444, 3903000448, 3903000450, 3903000472, 3903000483, 3903000485, 3903000487, 3903000502, 3903000508, 3903000518, 3903000547, 3903000549, 3903000575, 3903000607, 3903000616, 3903000656, 3903000774, 3903000781, 3903000804, 3903000879, 3903000883, 3903000905, 3903000932, 3903000949, 3903000987, 3903000998, 3903001005, 3903001010, 3903001030, 3903001044, 3903001047, 3903001054, 3903001068, 3903001069, 3903001083, 3903001866. **SIRISILLA:** 3258000482, 3258001000, 3258001056, 3258001177, 3258001182, 3258001190, 3258001200, 3258001233, 3258001259, 3258001290, 3258001306, 3258001348, 3258001383, 3258001421, 3258001491, 3258001495, 3258001504, 3258001505, 3258001536, 3258001537, 3258001559, 3258001618, 3258001630, 3258001674, 3258001742, 3258001785, 3258001786, 3258001816, 3258001900, 3258001935, 3258001949, 3258001973.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన అదేరోజు వేలం ముగియనట్లయితే, 19.12.2025 ఉ. 10.00 గం.లకు **KARIMNAGAR DISTRICT - KARIM NAGAR-JAGITIAL ROAD:** GROUND FLOOR, Y N RAO COMPLEX , 3-1-856, CVRN ROAD, OPPOSITEMISSION HOSPITAL , KARIMNAGAR, TELANGANA , 505001, **PEDDAPALLY DISTRICT - PEDDAPALLY:** FIRST FLOOR, KUMAR YADAV COMPLEX , 25631, KAMAN ROAD, ABOVEAXIS BANK , PEDDAPALLY, TELANGANA , 505172, **RAJANNA SIRISILLA DISTRICT - SIRISILLA:** FIRST FLOOR, BAIRI VAJARANARAYANA COMPLEX , 12-9-22 TO 24, NEAR OLD BUSTAND, NEAROLD BUSTAND , SIRISILLA, TELANGANA , 505301 .. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి

MUTHOOT FINCORP LTD

# తెదాపా నాయకులు ఆగయ్య మరణం తీరని లోటు



**కరీంనగర్, నవంబర్ 18(నినాదం):** కరీంనగర్ నగరంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కళ్యాడపు ఆగయ్య మరణం బాధాకరమని, మా కాపువాడకు తీరని లోటని, బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్ అన్నారు. ఈ సందర్భంగా మల్లేశం పటేల్ మాట్లాడారు. ఎన్టీఆర్ అభిమానిగా స్వర్గీయ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో 1982 చేరిన నుండి దానికి ముందు ఎన్టీ రామారావు నా దేశం సినిమా నుండి తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకుని పార్టీకి పనిచేసిన మహా ఘనుడు ఆగయ్య ఆయన మరణం మా కాపు వాడ కాపు బిడ్డలను దుఃఖ సాగరంలో ముంచి పోయినాడు కాపు వాడ మున్నూరు సంఘానికి చాలా బాధాకరంగా ఆవేదన చెందిన మేమందరం కన్నీరు తో బాధ పడుతున్నాం ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనసారా కోరుకుంటున్నాని, అదేవిధంగా హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి మంగళ వారం రోజున పరమపదం చినా రని తెలుపుటకు చింతిస్తున్నాం వారికి ఆత్మకు శాంతి కలగాలని మనసారా భగవంతుని వేడుకుం టున్నాం. అన్నారు. ఇట్టి కార్యక్ర మంలో పెద్దపెల్లి శాసనసభ్యులు విజయ రమణారావు, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, సూడా చైర్మన్ కోమిటిరెడ్డి నరేందర్ రెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆడెపు కమలాకర్, ఆది మల్లేశం పటేల్ శవ యాత్రలో పాల్గొనడం జరిగినది.

# ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చాలి



కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయలే

**కరీంనగర్, నవంబర్ 18(నినాదం):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్స రాలు కావస్తున్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు సహా ఇతర హామీలను పూర్తిగా విస్మరిం చిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అది కార ప్రతినిధి శాతరాజు యాదగిరి, విమర్శించారు. హామీలను నెరవే ర్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నిక లకు రావాలని" ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమ లులో భాగంగా చేయూత పథకం కింద వయోవృద్ధులకు ప్రకటించిన నెలకు రూ. 4000 పెన్షన్‌ను ఇవ్వకపోవడంతో వృద్ధుల పరిస్థితి దయనీయంగా మారిందని, అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయలే దని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తామన్న నెలకు రూ. 2500 ఆర్థిక సాయం అందిం చడం లేదని,యువ వికాస పథకం కింద విద్యార్థులకు ఇస్తామన్న రూ. 5 లక్షల విద్య భరోసా కార్డును ఇవ్వలేదని అన్నారు. వ్యవసాయ కూ లీలకు సంవత్సరానికి 12వేల సా యం హామీని అమలు చేయలేదని, ?ప్రతి నిరుద్యోగికి ఇస్తామన్న నిరుద్యోగ భృతి సైతం అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యాదగిరి ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్ని కల పోరులోకి రావాలని యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో అన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసంఘటిత కార్మికులం దరికీ రూపాయలు 5లక్షల బీమా చేయించారని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి ప్రీమి యం చెల్లించ కుండా బీమా ను రద్దు చేశారని మండి పడ్డారు ఆటో డ్రైవర్లకు నెలకు రూపాయలు వెయ్యి చొప్పున ఏడాదికి రూపాయలు 12వేల చొప్పున రెండు సంవత్సరా లకు 24 వేల రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం హామీ ఏమైంది అని ఆయన నిలదీశారు

## మా ఎమ్మెల్యేకు మా పార్టీ కండువా కప్పితే తప్పేంటి..?




**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 17 ( నినాదం) :** మా ఎమ్మెల్యేకు మా పార్టీ కండువా కప్పి తప్పేంటి అని ఓ కార్యకర్త పోలీసులను ప్రశ్నించిన సంఘటన జగిత్యాల జిల్లాలో కలకలం రేపింది. మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామ పర్యటనలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నారపాక రవీందర్ గులాబీ కండువా కప్పే ప్రయత్నం చేశారు. దీంతో అలర్ట్ అయిన బీర్పూర్ పోలీసులు నారపాక రవీందర్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గెలుపు కోసం కష్టపడి పని చేశానని అన్నారు. అలాంటి ఎమ్మెల్యేకు గులాబీ కండువా కప్పితే నేనేదో సంఘవిద్రోహ శక్తినయినట్లు పోలీసులు అరెస్ట్ చేయడం బాధాకరం అని అన్నారు. ఈ అరెస్టు ఎందుకు చేశారు పోలీసులు కచ్చితంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ అరెస్టు వెనుక ఎమ్మెల్యే ఉంటే కచ్చితంగా వివరణ ఇవ్వాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన అదనపు కలెక్టర్ రాజా గౌడ్

**మల్యాల, నవంబర్ 18( నినాదం):** మల్యాల మండల కేంద్రం లో మంగళవారం జగిత్యాల జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ రాజా గౌడ్ ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి అనంతరం కస్తూర్బా స్కూల్లో సందర్శించి మెనూ ప్రకారం ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అనేదానిపై వంట పాత్రలు పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తాసిల్దార్ వసంత, ఎంపీడీవో స్వాతి, మల్యాల పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఆర్ ఐ తిరుపతి, ఏపీవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని విజయవంతం చేయండి



**జమ్మికుంట, నవంబర్ 18 (నినాదం) :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21వ తేదీన జమ్మికుంటలో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వాల్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, మత్స్యకారుల దినోత్సవంతోపాటు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఉమ్మడి జమ్మికుంట మండలం నుండి భారీ ఎత్తున ముదిరాజ్ కుల బాంధవులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముందుగా ఎవరి గ్రామాల్లో వారు ముదిరాజ్ జెండా ను ఆవిష్కరించి జమ్మికుంట మండల కేంద్రానికి ఉదయం 10 గంటల వరకు చేరుకుంటే జమ్మికుంటలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ముదిరాజుల ఐక్యతను చాటాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క ముదిరాజ్ కుల బాంధవులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన సత్తా చాటాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యామ రవీందర్ ముదిరాజ్ నాయకులు పింగళి శ్రీనివాస్ జై కే పోలు నరేందర్ జవాజి చిరంజీవి గరిగంటి శ్రీధర్ పుట్ట రాజు సతీష్ గరిగంటి శ్రీనివాస్ చిలుక రాజేందర్ గరిగంటి అశోక్ నరసన్న అన్వేష్ సంపత్ పెసరు రాజు నెల్లి రాజేందర్ తోపాటు పలువురు ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఎంపిక



**కరీంనగర్, నవంబర్ 18(నినాదం):** గణిత శాస్త్రం ద్వారా విద్యార్థులకు పలు విషయాల పట్ల అవగాహన పెరుగుతుందని ఈ శాస్త్రంలో పట్టు సాధించే విధంగా కృషి చేయాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాల చెందినటువంటి విద్యార్థులు రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ తుది దశకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు గణిత శాస్త్రంలోని విషయాలను చాలా సమగ్రంగా సముచితంగా తెలపాలని, వివిధ స్థాయిలలో నిర్వహించబడేటు వంటి పరీక్షలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందించడంతోపాటు విజయం సాధించే దిశగా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. శ్రీనివాస రామానుజన్ భారతదేశ గణిత శాస్త్రానికి చేసిన కృషి చాలా విశిష్టమైనదని చారిత్రాత్మక మైనదని తెలుపుతూ, విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికితీ యటానికి వివిధ స్థాయిలో నిర్వహించినటువంటి పోటీ పరీక్షలలో ఘనవిజయం వైపు పయనిస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తూ ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో శ్రీనివాస్ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ప్రాథమిక దశలో పాఠశాలకు చెందినటువంటి పలువురు విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని ద్వితీయ దశకు ఎంపికైనారని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాడపు ఆగయ్య, బండ సురేందర్ రెడ్డి మరణం బాధాకరం

**సీనియర్ నాయకులను కోల్పోవడం విచారకరం**

**కరీంనగర్, నవంబర్ 18(నినాదం):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నగర పాలక సంస్థ కాంట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు కళ్యాడపు ఆగయ్య నమ్ముకున్న పార్టీలోనే చివరి శ్వాస వరకు ఉన్నారు. ఎన్టీఆర్ అభిమానిగా తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏలాంటి మచ్చ లేకుండా నిస్వార్థంగా ప్రజా సేవలో పనిచేశారు. అదేవిధంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి కూడ మృతి చెందడం బాధాకరమైన విషయం. వారు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, తుదిశ్వాస విడవడం కలచి వేసింది. పార్టీకి అలాగే ప్రజా సమస్య పరిష్కారానికి వారు చేసిన కృషి చిరస్మరణీయమని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. వారి ఇరువురి మరణం కరీంనగర్ జిల్లా ప్రజలకు తీరని లోటని కళ్యాడపు ఆగయ్య, బండ సురేందర్ రెడ్డి పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానము

# వైభవోపేతంగా లక్ష దిపోత్సవం



**జమ్మికుంట, నవంబర్ 18 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం రాత్రి 11 గంటల వరకు అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిమంది భక్తులు పాల్గొని లక్ష దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ప్రముఖ వేద పండితులు మండలేముల దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు మహా హారతి ఇవ్వగా వారు దర్శించుకున్నారు. అంజలి జోష్మిక ఆధ్వర్యంలో నిర్వహించిన భరతనాట్యం కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. శ్రీ శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. హిందూ ధర్మ ప్రచారకులు శ్రీ సావిత్రి లక్ష్మణ చే అందించిన ప్రవచనాలు భక్తులను అలరించాయి.

**అందరి సహకారంతోనే కార్యక్రమం విజయవంతం**

**లక్ష దీపోత్సవం కన్వీనర్ బచ్చు శివకుమార్**

హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్షద్వీపోత్సవం వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరి కృషి ఉందని కన్వీనర్ బచ్చు శివకుమార్ తెలిపారు. హిందూ ఐక్యవేదికతో పాటు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అందరి సహకారంతో విజయవంతం అయిందని భక్తులందరూ భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలను వెలిగించి కన్నుల పండుగగా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందకరంగా ఉందని శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ఇచ్చిన ప్రోత్సాహంతో భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేస్తామని మాకు అన్ని విధాల సహకరించిన దాతలకు హిందూ ఐక్యవేదిక కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు.

## ఎస్సీ వసతి గృహంలో సుడా చైర్మన్ బస



**కరీంనగర్, నవంబర్ 18(నినాదం)** రాంనగర్ లోని కళాశాల ఎస్సీ వసతి గృహంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి అక్కడే విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు. విద్యార్థులందరికీ 150 రగ్గులు(బ్లాంకెట్లు) నోటు బుక్కులు, క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా,వైద్యానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని మెస్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. చలి తీవ్రత దృష్ట్యా విద్యార్థులందరికి 150 బ్లాంకెట్లు వాటితో పాటు 600 నోటు బుక్కులు,క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి అక్కడే బస చేశారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణకుమార్,మేకల నర్సయ్య,గుండటి శ్రీనివాస్ రెడ్డి,గంధం శ్రీనివాస్ గౌడ్,పెద్దిగారి తిరుపతి,వంగ హరీష్ గౌడ్,మునిగంటి అనిల్,కొట్టే ప్రభాకర్,కాంపెల్లి కీర్తి కుమార్,సిద్ది లక్ష్మన్,వార్డన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


# బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులు

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్**



**కరీంనగర్, నవంబర్ 18(నినాదం)** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి అనారోగ్యంతో సోమవారం రాత్రి కరీంనగర్ నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆయన నివాసంలో మృతి చెందడం జరిగింది. బండ సురేందర్ రెడ్డి అంతిమయాత్ర మంగళవారం నిర్వహించగా ఢిల్లీ నుండి విచ్చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్,తెలంగాణ పార్టీ నాయకులతో కలిసి బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహం పై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ మాట్లాడుతూ బండ సురేందర్ రెడ్డి రెండు దశాబ్ధ కాలంగా పార్టీ నిర్మాణానికి సేవలు చేశారని కొనియాడారు బండ సురేందర్ రెడ్డి ఆశయ సాధనకై నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ నిర్వహించిన పార్టీ జాతీయ మహాసభలు విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. బండ సురేందర్ రెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ అంతిమయాత్రలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ తో పాటు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుందర రామరాజు, రాష్ట్ర నాయకులు ఆర్ వి ప్రసాద్ గొల్లపల్లి రాజు గౌడ్, బుచ్చిరెడ్డి ,అందె బీరన్న, అతికం రాజశేఖర్ గౌడ్, రాహుల్, అఖిమ్ నవీద్, సూర్య కిరణ్, రోహిత్ బద్రీనేత ,ప్రశాంత్, దయానంద్, గణేష్ మురళి తదితరులు పాల్గొన్నారు. బండ సురేందర్ రెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్ కోరుకంటి చందర్ సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్సీ నాగదాసు లక్ష్మణరావు,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి పలు వామపక్ష పార్టీ నాయకులు న్యాయవాదులు, జర్నలిస్టు తదితరులు పెద్ద ఎత్తున బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించారు.

## ఎంపీడీవో ను సత్కరించిన బీఆర్ఎస్ నాయకులు



**వెల్గటూర్, నవంబర్ 18 (నినాదం):** వెల్గ టూర్ మండల నూత న ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన పాడి వెంకట్ ప్రసాద్ ను మండల తెరాస నాయకులు మంగళ వారం మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భం గా నూతన ఎంపీడీవో కు అభినందనలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల తెరాస పార్టీ అధ్యక్షుడు చెల్లూరి రామ్ చందర్ గౌడ్,పత్తి పాక వెంకటేష్,జూపాక కుమార్, సత్యం, గుండ జగదీశ్వర్,నర్సయ్య, రంగు తిరుపతి,కొప్పుల సురేష్, బిడారి తిరుపతి, సనిల్,రవి, భాణేష్ , పాడేటి రవి,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ మెడల్ సాధించిన తాటి పెల్లి గురుకుల విద్యార్థిని



**మల్యాల ,నవంబరు 18( నినాదం):** కరీంనగర్ జిల్లా వెలి శాలలో జరిగిన రాష్ట్రసాయి పాఠశాలల యోగ పోటీ ల లో తాటి పెల్లి గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న కమలిని అనే వి ద్యార్థిని అండర్ 17యోగా బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి లో యోగా ట్రెడిషనల్ లో సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ మానస ,పి ఇ టి మధులిక తెలిపారు. రాష్ట్ర స్థాయి లో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థిని కమలిని ని పాఠశాల సిబ్బంది , గ్రామస్తులు అభినందించారు.

# జగిత్యాల పట్టణంలో...
# ప్రభుత్వ భూముల.. పలహారం..!

### అడ్డగోలు కబ్జాలు అధికారం కట్టడి..!

### కల్పిటి అధికారుల కల్పవృక్షం జగిత్యాల





**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 14 నినాదం:** అవినీతి అంటే మీకు ఇష్టమా..! ప్రభుత్వ ఉద్యోగం గ్రీనింకు పెన్ హోదా ఉందా..? రెవెన్యూ ఇరిగేషన్ మున్సిపల్ విభాగాల్లో కీలక పోస్టులో ఉన్నారా..? రికార్డులు తారుమారు చేసే నైపుణ్యం ఉంటే రెండు చేతుల సంపాదించుకోవాలని ఉందా..? అయితే మీరు జగిత్యాల పోస్టింగ్ ప్రయత్నం చేసుకోండి..! ఎన్నేళ్లున్న ఇక్కడ మీకు బదిలీ మాటే ఉండదు. ప్రజా ప్రతినిధులను సంతృప్తి పరుస్తే చాలు. ఇక్కడే రిటైర్ అయిపో వచ్చు. భయపడకండి.. కలెక్టర్ల అధికారాలు కట్టడి చేయబడ్డాయి. ఎమ్మెల్యేను కాదని. కల్పి ట్ అధికారులకు మెమో కూడ ఇవ్వలేనంత కట్టడి..! జిల్లా మంత్రి తో పాటు ఇతర ఎమ్మెల్యేలు ఎవరు మిమ్మల్ని పట్టించుకోరు.! ఇక ఆర్టికల్ 19 సీమ దసరా చిన్నోడు అం టూ భజన చేస్తుంది . ఎందుకంటే జిల్లా జగిత్యాల నియోజక వర్గంలో ఉంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే కు క్యాబినెట్ లో మంచి పట్టుందట ఎంతటి అక్రమమైన.. కోట్ల విలువ చేసే కబ్జాలైన సక్రమేనని ముఖ్య మంత్రి కి కూడ సర్ది చెప్పగల సమర్థులట.. మీరు దోచుకోండి నేను చూసుకుంటా అనే ధైర్య వంతులట. ఆయనకు కాంట్రాక్ట్ పనులు.. కమీషన్లు తప్ప ఇంకో దాంట్లో వేలు పెట్టరట.. ఔట్సోర్సింగ్ ఉద్యోగి కూడ ఎమ్మెల్యే కనుసనల్లోనే పని చేయాలనేది ప్రత్యేక నిబంధన. ఆయన బంధు, బాడుగ , భజన వర్గం కల్పిట్ అధికారులతో కలిసి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను ఎట్లా కాజేస్తున్నారో మచ్చుకు కొన్ని చూద్దాం..!

జగిత్యాల పట్టణానికి సంబంధించి గడిచిన ఏడున్నర ఏండ్ల ఎమ్మెల్యే పదవి కాలం లో అధికారులు కబ్జాదారులు కలిసి రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ భూములను కడుపు నిండా భోంచేశారు. పట్టించుకునే దిక్కు దివానం లేదు. ప్రశ్నించే అధికారం లేదు. జగిత్యాల పట్టణంలో సర్వేనెంబర్ 380 నుంచి 342 వరకు రికార్డుల ప్రకారం 10ఎకరాల మున్సిపల్ భూమి ఉండాలి. ఇప్పుడు మచ్చుకనా కానరావడం లేదు. మోత శివారు సర్వేనెంబర్ 259 నుంచి 319 వరకు 70 ఎకరాల శిఖం భూమి. 20 ఎకరాల ఎఫ్ టి ఎల్ భూములు ఉన్నాయి. ప్రస్తుతం ఇందులో 100 కు పైగా ఇండ్లు నిర్మించారు. అక్రమంగా నిర్మించిన ఇండ్లకు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో కొన్ని మోతే గ్రామపంచాయతీ ఇంటి నెంబర్లు కేటాయించగా మరికొన్ని మునిసిపాలిటీ నుంచి కేటాయించారు. జగిత్యాల పట్టణం లోని కరీంనగర్ రోడ్డు ధరూర్ బ్రిడ్జి వద్ద ఉన్న కాలువను పూర్తిగా ఆక్రమించారు. కృష్ణానగర్ చిలకవాడ మోతే రోడ్డు కాలువపై అడ్డగోలు అక్రమ నిర్మాణాలు చేశారు. రెవెన్యూ శాఖ అప్పగించిన మున్సిపల్ స్థలాలను కాజేశారు. గొల్లపల్లి రోడ్డు లోని స్మశాన వాటికలో సర్వేనెంబర్ 639లో రికార్డు ప్రకారం 4 ఎకరాల 12 గుంటలు భూమి ఉండాలి. ప్రస్తుతం పదిహేను గుంటలు మిగిలింది. ఇది గడిచిన ఏడున్నర ఏళ్లలో పూర్తిగా కబ్జా చేశారు. ఎమ్మెల్యేకు అధికారులకు తెలియకుండానే కబ్జా జరిగిందంటే ఎవరు నమ్మరు. మోతే రోడ్డులో గల సర్వేనెంబర్ 522 బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయ సమీపంలో స్మశాన వాటిక రెండెకరాల ఆరు గుంటలు ఉండాలి ప్రస్తుతం ఎకరం 20 గుంటలే మిగిలింది . ఎమ్మెల్యే వారానికి రెండుసార్లు ఈ రోడ్డు నుంచే వెళ్తారు. ఇందులో ఎమ్మెల్యేకి ఎంత !



**అధికారులకు ఎంత..?**
**కబ్జాదారులకు ఎంత..?**

చింతకుంట స్మశాన వాటికలో సర్వేనెంబర్ 1298లో ఎకరం 37 గుంటలు రికార్డు ఉండాలి ప్రస్తుతం 15 గుంటలు మిగిలింది. ప్రధాన కూరగాయల మార్కెట్ రెండు ఎకరాల 10 గుంటల స్థలం కేటాయించారు ప్రస్తుతం 10 గుంటలు కూడా లేదు.

చింతకుంట చెరువు సర్వే నెంబర్ 1431, 1433, 34, 1435 ఎఫ్ టి ఎల్ లో ఉన్నాయి. ఎఫ్ టి ఎల్ ఇండ్ల నిర్మాణం చేయకూడదు. ఎమ్మెల్యేకు అత్యంత ప్రీతిపాత్రమైన ఇరిగేషన్ శాఖ కనుసన్నల్లో దాదాపు 10 నుంచి 15 బహుళ అంతస్తుల భవనాలు నిర్మించారు. ఈ ఇండ్ల నిర్మాణంలో ఇరిగేషన్ శాఖ ఎన్ఓసి కేటాయించగా మున్సిపల్ శాఖ ఇంటి నెంబర్లు సమకూర్చింది. ఇలా జగిత్యాల పట్టణం చుట్టూ జరుగుతున్న బరితెగింపు కబ్జాల గురించి రాసుకుంటూ పోతే శాంతాడవుతుంది. నియోజకవర్గ ఎమ్మెల్యే చేసే అభివృద్ధి ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. కలెక్టర్ల అధికారులు ఏ విధంగా కట్టడి చేయబడ్డాయో అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి మంత్రం అంటూ పెడుతూ కాంట్రాక్టు పనులు తెచ్చుకొని తన సొంత సంస్థ పేరుతో పనులు పూర్తి చేసుకొని రూపాయి ఖర్చు లేకుండా బిల్లులు తెచ్చుకుంటున్న ఎమ్మెల్యే ప్రభుత్వ భూములు కాపాడడంలో దారుణంగా విఫలమయ్యారనేది గమనార్హం.. విలువైన ప్రభుత్వ భూములను కాజేస్తున్న ఈ ముఠా ఎమ్మెల్యేను ప్రశ్నించనివ్వదు. ఈ కబ్జాల ఆట కట్టించడం కోసం కలెక్టర్లకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇక్కడ పనిచేయడం లేదు. స్వతంత్రత కోల్పోయిన కలెక్టర్లు అనేక విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఇందుకు కారణం రాష్ట్ర క్యాబినెట్లో కీలక మంత్రులు ఇద్దరు ఎమ్మెల్యే కు సపోర్ట్ చేస్తూ కలెక్టర్ల అధికారాలను కట్టడి చేస్తున్నట్లు తెలుస్తుంది ..

---

తల్లిదండ్రులకు బిగ్ అలెర్ట్

## చిన్నారులకు షుగర్ వ్యాధి ముప్పు



**ఇలా చేస్తే వెంటనే..**

గతంలో 40 ఏళ్లు దాటిన వారికి మాత్రమే వస్తుందను కున్న డయాబెటిస్ ఇప్పుడు దేశంలోని చిన్నారులను వణికి స్తోంది. షాకింగ్ ఏమిటంటే.. కేవలం 8, 9, 10 ఏళ్ల పిల్లల్లో నూ ఊబకాయం, ప్రీడయా బెటిస్, టైప్ 2 డయాబెటిస్ లక్ష ణాలు బయటపడడం ఆందోళన కలిగిస్తుంది.మారిన మన జీవన శైలి, ఫుడ్ అలవాట్లు, ఎక్కువ స్క్రీన్ సమయం, మన జన్యువులే ఈ పెను మార్పుకు కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతీయ పిల్లలు ఎదుర్కొంటు న్న ఈ షుగర్ సునామీపై పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుం దాం.

**బాల్య ఊబకాయం ఎందుకు పెరుగుతోంది?**

సీనియర్ శిశువైద్యుడు డాక్టర్ రవి మాలిక్ ప్రకారం.. గత దశాబ్దంలో భారతీయ పిల్లల జీవన విధానం పూర్తిగా మారిపోయింది. తక్కువ శారీరక శ్రమ, అల్ట్రా-ప్రాసెస్ చేసిన ఆహారాల వినియోగం పెరగడం, ఎక్కువ స్క్రీన్ సమయం -ఇవన్నీ కలిసి ఈ ఆరోగ్య సంక్షోభానికి కారణమవుతు న్నాయి.

**విషపూరిత కేలరీల దాడి**

**ఎక్కువ కేలరీలు**

నేటి పిల్లలు ఎక్కువగా ప్యాక్ చేసిన స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్, చక్కెర కలిపిన డ్రింక్స్ తీసుకుంటున్నారు. వీటిలో పోషకాలు తక్కువ, కేలరీలు చాలా ఎక్కువ. ఇలాంటి ఆహారం శరీరంలో చక్కెరను నియంత్రించే ఇన్సులిన్ హార్మోన్ సరిగ్గా పనిచేయకుండా చేస్తుంది.

**స్క్రీన్ టైమ్**

వీడియో గేమ్‌లు, ఆన్‌లైన్ క్లాసులు, మొబైల్ రీల్స్ చూడటం వంటి వాటికి ఎక్కువ సమయం కేటాయించడం వల్ల ఆరుబయట ఆడుకునే సమయం పూర్తిగా తగ్గిపోయింది. శారీరక శ్రమ తగ్గితే, జీవక్రియ దెబ్బతిని, బరువు త్వరగా పెరుగుతారు.

**సరైన నిద్ర లేకపోవడం**

పిల్లలకు ఆరోగ్యకరమైన నిద్ర చాలా అవసరం. రాత్రిళ్లు ఆలస్యంగా పడుకోవడం లేదా నిద్ర పట్టకపోవడం వల్ల హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ఇది పొట్ట చుట్టూ కొవ్వును పెంచి, చిన్న వయసులోనే షుగర్ వ్యాధి వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.

**జన్యువులు**

మన భారతీయ పిల్లలకు సహజంగానే పొట్ట చుట్టూ కొవ్వు పెరుగుతంది. పాశ్చాత్య పిల్లలతో పోలిస్తే, తక్కువ బరువు పెరిగినా కూడా వీరికి ఇన్సులిన్ నిరోధకత త్వరగా వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న బరువు పెరుగుదల కూడా ప్రీడయాబెటిస్‌కు దారితీయవచ్చు.


**ఒత్తిడికి ఆహారం**

చదువుల ఒత్తిడి, తల్లిదండ్రులతో గడిపే సమయం తగ్గడం వంటి కారణాల వల్ల చాలా మంది పిల్లలు తమ భావోద్వేగాలను నియంత్రించుకోవడానికి చక్కెర లేదా ఉప్పగా ఉండే స్నాక్స్ తింటూ ఉంటారు.

---

## వందేళ్లయినా కిడ్నీలు చెడిపోకుండా కాపాడే సూపర్ ఫుడ్..!

ఉరుకులు పరుగుల ప్రస్తుత కాలంలో చాలామంది పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా కిడ్నీలకు సంబంధించిన వ్యాధులతో సతమతమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మూత్రపిండాల (కిడ్నీలు) ఆరోగ్యం పై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మనశరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి.. ఇవి రక్తాన్ని వడపోసి శుద్ధి చేస్తాయి. వ్యర్థ పదార్థాలు, అదనపు నీటిని మూత్రం రూపంలో బయటకు పంపుతాయి. అలాగే, శరీరంలోని స్థాయిలను, ఉప్పు స్థాయిలను నియంత్రిస్తాయి.. రక్తపోటు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పర్యవేక్షి




స్తాయి.అయితే.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మనం మన ఆహారం పట్ల శ్రద్ధ వహించాలి. ముందుగా, ఎక్కువ ఉప్పు, ఎక్కువ ప్రోటీన్ తినడం మానుకోవాలి.. ఎందుకంటే ఇవి మూత్రపిండాలపై చాలా ఒత్తిడిని కలిగిస్తాయని.. అని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.ఎల్లప్పుడూ సమతుల్య ఆహారం తీసుకోండి. ఆపిల్, బెర్రీస్, పైనాపిల్, నారింజ ఇతర కాలానుగుణ పండ్లు వంటి తాజా పండ్లను చేర్చుకోండి. ఈ పండ్లలో పొటాషియం తక్కువగా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ - విటమిన్లు సమృద్ధిగా ఉండే ఈ పండ్లు వాపును తగ్గిస్తాయి. ఇంకా మూత్రపిండాల కణాలను రక్షిస్తాయి.కిడ్నీ రోగులు తమ ఆహారంలో పుష్కలంగా ఆకుపచ్చ కూరగాయలను చేర్చుకోవాలి. కాలీఫ్లవర్, క్యాబేజీ, రెడ్ బెల్ పెప్పర్స్, వెల్లుల్లి వంటి తాజా కూరగాయలతో సహా వివిధ రకాల రంగురంగుల కూరగాయలను తినండి. మీరు మీ రోజువారీ ఆహారంలో తృణధాన్యాలను కూడా చేర్చుకోవాలి. చిప్స్, ఇన్‌స్టంట్ నూడుల్స్ ప్యాక్ చేసిన జ్యూస్‌లు వంటి ఎక్కువగా ప్యాక్ చేయబడిన ఆహారాలు.. ఫ్యాక్టరీలో తయారు చేసిన ఆహారాలను నివారించండి.. ఎందుకంటే అవి మూత్రపిండాలు శరీరం రెండింటికీ హానికరం..మీ మూత్రపిండాలు ఇప్పటికే బలహీనంగా ఉంటే, ప్రత్యేక శ్రద్ధ, ఆహార నియంత్రణ అవసరం.

---




భారీగా పడిపోయిన

## బంగారం, వెండి ధరలు



గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు షాకిస్తున్నాయి. ఇటీవల కాలంలో బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరిన విషయం తెలిసిందే.. ఏకంగా లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెట్టిన ధరలు..ఆ తర్వాత 10 వేల వరకు తగ్గాయి.. అయితే.. తగ్గినట్లే తగ్గిన బంగారం ధరలు.. మళ్లీ పెరిగాయి.. ఈ క్రమంలోనే.. మళ్లీ బంగారం వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి.. గత నాలుగు రోజులుగా బంగారం, వెండి ధరలు తగ్గుతున్నాయి. రెండు రోజుల్లోనే బంగారం పై రూ.2వేల వరకు ధర తగ్గింది. తాజాగా.. మంగళవారం ఉదయం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి.. బంగారం 10 గ్రాములపై రూ.1740 మేర ధర తగ్గగా.. వెండి కిలోపై రూ.5వేల వరకు ధర తగ్గింది. అయితే.. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.. వాస్తవానికి బంగారం, వెండి ధరల్లో నిత్యం హెచ్చు తగ్గులు చోటుచేసుకుంటాయి.. ఒక్కో రోజు బంగారం, వెండి ధర తగ్గితే.. మరికొన్ని రోజులు పెరుగుతాయి..

పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. మంగళవారం (నవంబర్ 18 2025) ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.1,740 మేర ధర తగ్గి రూ.1,23,660 గా ఉంది.22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములపై రూ.1600 మేర ధర తగ్గి రూ.1,13,350 గా ఉంది.వెండి కిలోపై రూ.5వేల మేర ధర తగ్గి రూ.1,62,000 లుగా ఉంది.

**తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..**

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,660 ఉండగా.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.1,13,350 ఉంది.. కిలో వెండి ధర రూ.1,70,000 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,23,660, 22 క్యారెట్ల ధర రూ.1,13,350 గా ఉంది.. కిలో వెండి ధర రూ.1,70,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.



---

రైతన్నలకు గుడ్‌న్యూస్..

## 19న ఖాతాల్లో పీఎం కిసాన్ డబ్బులు



దేశవ్యాప్తంగా రైతులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత గురించి ఒక పెద్ద అప్‌డేట్ ఉంది. 21వ విడతను లబ్ధిదారుల ఖాతాలకు పంపే సమయం వచ్చేసింది. ప్రభుత్వం ఇప్ప టికే అధికారిక తేదీని ప్రకటించింది. పీఎం కిసాన్ పథకం 21వ విడత బుధవారం నవం బర్ 19న రైతుల ఖాతాలో జమ చేయనుంది కేంద్రం.ప్రతి సంవత్సరం లబ్ధిదారులు పీఎం కిసాన్ పథకం కింద మొత్తం రూ. 6,000 అందుకుంటారు. ఈ మొత్తాన్ని ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున మూడు వాయిదాలలో చెల్లిస్తారు. ఈ సంవత్సరం పథకం ధృవీకరణ ప్రక్రియ చాలా కఠినంగా మారినందున, నిధులను విడుదల చేసే ముందు మీరు కొన్ని అంశాలను తనిఖీ చేయాలి. ఆధార్-బ్యాంక్ లింక్, చెల్లుబాటు అయ్యే భూమి సమాచారం వంటి అవసరమైన అన్ని ధృవీకరణలను సమర్పించిన రైతులకు మాత్రమే ఈ పథకం కింద నిధులు సకాలంలో అందుతాయి. అసంపూర్ణ సమాచారాన్ని వెల్లడించే వారికి పథకం నిధులు అందడంలో ఆలస్యం కావచ్చు. అయితే దిద్దుబాటు చేసిన తర్వాత వారికి వాయిదాలు అందుతాయి.

**వీరికి రూ.4000:**

ఈ పీఎం కిసాన్ పొందుతున్న రైతులపై కేంద్రం నిఘా పెడుతోంది. అనర్హులుగా ఉండి ఈ పథకం ప్రయోజనం పొందుతున్న వారి పేర్లను తొలగిస్తోంది. అయితే కొన్ని సందర్భాలలో అర్హులైన వారి పేర్లు కూడా తొలగించింది. తర్వాత వారి వివరాలు అందిన తర్వాత మళ్లీ జాబితాలో వారి పేర్లను చేర్చుతోంది. పొరపాటున గత విడతకు ముందు తొలగించిన వారి పేర్లను మళ్లీ జాబితాలో చేర్చి గత విడతతో పాటు ఈ విడత డబ్బులు మొత్తం రూ.4000 వారి అకౌంట్లో జమ చేస్తోంది కేంద్రం. జాబితా నుండి పేర్లు తొలగించబడిన రైతులు అర్హులైతే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చు. అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చు. సమీపంలోని మీసేవా కేంద్రంలో మొబైల్ ద్వారా దీన్ని చేయవచ్చు.

**ఎలా తనిఖీ చేయాలి...**

PM-KISAN పథకంలో మీరు మీ స్థితిని తక్షణమే తనిఖీ చేయవచ్చు. దీన్ని చేయడానికి కింది దశలను అనుసరించండి:

PM-KISAN వెబ్‌సైట్‌ను సందర్శించండి

లబ్ధిదారుల జాబితాను ఎంచుకోండి.ఇప్పుడు మీ రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామ సమాచారాన్ని నమోదు చేయండి.జాబితాలో మీ పేరు కోసం సెర్చ్ చేయండి.పేరోల్ అప్‌డేట్‌ల కోసం, మీ స్థితిని తెలుసుకోండి ఎంచుకోండి.మీ ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ లేదా రిజిస్ట్రేషన్ ఐడిని నమోదు చేయండి.ఇప్పుడు మీరు వాయిదాను స్వీకరించడానికి ఆమోదించారా? లేదా అది పెండింగ్‌లో ఉందా లేదా వాయిదా వేశారా? అని తెలుసుకోవచ్చు. కొంతమంది రైతులు జాబితాలో ఉండరు. ఈ సంవత్సరం, చాలా మంది రైతులు ఈ పథకం లబ్ధిదారుల జాబితా నుండి తొలగించింది కేంద్రం. దీనికి కొన్ని

**కారణాలు:**

భూమి రికార్డులో పేరుతో సరిపోలని ఆధార్ తప్పు బ్యాంక్ ఖాతా సమాచారం.మిగిలినది eKYC.

భూమి రికార్డులు అప్‌డేట్ చేయకపోవడం అదనంగా చాలా మంది లబ్ధిదారులు ఈ పథకానికి అనర్హులుగా పరిగణించారు. ఈ జాబితాలో మీ పేరు కూడా లేకుంటే మీరు సమీపంలోని వ్యవసాయ కార్యాలయంలో మీ వివరాలను అప్‌డేట్ చేయవచ్చు.

**నవంబర్ 19 కి ముందు రైతులు చేయవలసిన ముఖ్యమైన పనులు:**

లబ్ధిదారుల జాబితాలో మీ పేరు ఉందో లేదో తనిఖీ చేయండి

మీరు ఇప్పటికే eKYC పూర్తి చేయకపోతే, ఇప్పుడే దాన్ని పూర్తి చేయండి.

మీ ఆధార్‌ను మీ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయండి

ఏవైనా భూమి రికార్డు సమస్యలు ఉంటే అప్‌డేట్ చేయండి.

---

## 30 కి.మీ కంటే ఎక్కువ మైలేజీ ఇచ్చే సీఎన్‌జీ కార్లు ?




దీవర్ మైలేజ్ కారు : భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నందున ప్రజలు ఎక్కువగా + కార్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ విభాగంలో మారుతి సుజుకి పట్టు బలంగా ఉంది.మారుతి కార్లు ఆర్థికంగా ఉండటమే కాకుండా అద్భుతమైన మైలేజీని కూడా అందిస్తాయి. మారుతి సీఎన్‌జీ కార్లు ఇప్పుడు కిలోకు 35 కి.మీ వరకు మైలేజీని అందిస్తున్నాయి. అలాగే సీఎన్‌జీ ధర కూడా తక్కువగా ఉంది. కిలోకు దాదాపు రూ. 76. అంటే ఈ కార్లు పెట్రోల్ కార్ల కంటే చౌకైనవి. మారుతి ఎం ట్రీ లెవల్ కారు ఆల్టో 10 చాలా కాలంగా ప్రజాదరణ పొం దిన ఎంపిక. ఇది 6-కంప్లైంట్ 1-లీటర్, 3-సిలిండర్ పెట్రోల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది సీఎన్‌జీ మోడ్‌లో 41 పవర్, 60 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని మైలేజ్ 31.59 కిమీ/కిలో. ధర రూ.4,81,900 నుండి ప్రారంభమవు తాయి. మారుతిలో అత్యధికంగా అమ్ముడవుతున్న కార్లలో వ్యాగన్ఆర్ ఒకటి. దీని సీఎన్‌జీ వేరియంట్ కిలోకు 34.05 కి.మీ మైలేజీని అందిస్తుంది. ధరలు రూ.588,900 నుండి ప్రారంభమవుతాయి. ఆరు ఎయిర్‌బ్యాగులు, హిల్ హోల్డ్ అసిస్ట్, రియర్ పార్కింగ్ సెన్సార్లు, ABS, EBD, స్పీడ్ అలర్ట్ సిస్టమ్, చైల్డ్ ప్రూఫ్ రియర్ డోర్ లాక్‌లతో సహా 12 కి పైగా భద్రతా లక్షణాలతో ఇది భద్రత పరంగా కూడా మెరుగ్గా ఉంది. దీని విశాలమైన క్యాబిన్, హెడ్ రూమ్ దీనిని పరిపూర్ణ కుటుంబ కారుగా చేస్తాయి. సెలెరియో మా రుతి అత్యంత ఇంధన-సమర్థ వంతమైన కారు. ఇది 35.60 కిమీ/కిలో మైలేజీని అందిస్తుంది. దీని ధర రూ.597,900 నుండి ప్రారంభమవుతుంది. ఇది డ్యూయల్‌జెట్ 1.0-లీటర్ ఇంజిన్‌తో శక్తినిస్తుంది. ఇది 66 89 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్, గేర్ బాక్స్ రెండింటిలోనూ లభిస్తుంది. కొత్త తరం స్విఫ్ట్ ఇప్పుడు సీఎన్‌జీ ఆప్షన్‌లో కూడా అందుబాటులో ఉంది. ఇందులో కొత్త 1.2-లీటర్, 3-సిలిండర్ - సిరీస్ ఇం జిన్ ఉంది. ఇది 82 పవర్, 112 టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని మైలేజ్ 32.85 కిమీ/కిలో. ధర లు రూ.744,900 నుండి ప్రారంభమవుతాయి. మారుతి డిజైర్ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కాంపాక్ట్ సెడాన్లలో ఒకటి. దీని వెర్షన్ 1.2-లీటర్, 3-సిలిండర్ ఇంజిన్‌తో పని చేస్తుంది. ఇది 70 102 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 33.73 ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంది. ధరలు రూ.803,100 నుండి ప్రారంభమవుతాయి. దీనికి 55-లీటర్ సీఎన్‌జీ ట్యాంక్ ఉంటుంది.

---

## అక్కడ ఫ్లాట్ ధర రూ.3 కోట్లు.. ఈ ప్రాంతాల్లో కేవలం రూ.70 లక్షలే..!



టైర్-2, టైర్-3 నగరాలు త్వరలో రియల్ ఎస్టేట్ రంగంలో మెట్రో నగరాలను అధిగమించబోతున్నాయి. ఆస్తి మార్కెట్ ఇప్పుడు నుండి బయటకు వెళ్లి ఈ నగరాల్లో ఊపందుకుంది.ఇది ఈ చిన్న నగరాలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా చాలా తక్కువ ధరలకు ప్రజలకు లగ్జరీ సౌకర్యాలను కూడా అందిస్తోంది. లక్నో, ప్రయాగ్‌రాజ్, డెహ్రాడూన్, మొహాలి, చండీగఢ్ వంటి నగరాలు కొత్త పెట్టుబడి కేంద్రాలుగా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ఇటీవలి అనేక రియల్ ఎస్టేట్ నివేదికలు సూచించాయి. పెద్ద నగరాలతో పోలిస్తే ఇక్కడ ఆస్తి ధరలు సరసమైనవి మాత్రమే కాదు, ఇక్కడ అభివృద్ధి సామర్థ్యం కూడా చాలా ఎక్కువ.నేడు మెట్రో నగరాల్లో ఇల్లు కొనడం సామాన్య కొనుగోలుదారునికి కష్టంగా మారినప్పటికీ, లక్నోలేదా డెహ్రాడూన్ వంటి నగరాల్లో అదే బడ్జెట్ మెరుగైన సౌకర్యాలతో కూడిన పెద్ద ఇళ్లను అందిస్తోంది. ఇంకా రాబోయే సంవత్సరాల్లో భారతదేశంలోని 100 కంటే ఎక్కువ నగరాల్లో 1 మిలియన్ కంటే ఎక్కువ జనాభా ఉంటుందని గణాంకాలు చెబుతున్నాయి. తత్ఫలితంగా టైర్-టూ, టైర్-త్రీ నగరాలు కొత్త ఆర్థిక కార్యకలాపాలు, పెట్టుబడి కేంద్రాలుగా మారడానికి సిద్ధంగా ఉన్నాయి.ఆస్తి విశ్లేషకులు, నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మూడు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్ గురుగ్రామ్, ముంబైలోని విలాసవంతమైన పరిసరాల్లో ఒక ఇంటి ధర దాదాపు రూ.3 కోట్లు అయితే అది లక్నో లేదా డెహ్రాడూన్‌లో రూ.70-80 లక్షలకు లభిస్తుంది. ఈ వ్యత్యాసం పెట్టుబడిదారులను, మొదటిసారి కలలు కనే గృహ కొనుగోలుదారులను ఈ నగరాలకు ఆకర్షిస్తోంది.

**యుపిలోని ఈ రోడ్లు రియల్ ఎస్టేట్ హాట్‌స్పాట్‌లుగా..**

ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలోని గోమతి నగర్, రాయ్ బరేలి రోడ్ నగరంలో అత్యంత డిమాండ్ ఉన్న నివాస, పెట్టుబడి ప్రాంతాలుగా మారాయి. మధ్యస్థ, ప్రీమియం హౌసింగ్ ప్రాజెక్టులకు డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. గోమతి నగర్ ఎక్స్‌టెన్షన్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న షాలిమార్ వన్ వరల్డ్ లక్నో రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్‌ను కొత్త ఎత్తులకు పెంచుతోంది. లక్నో డైనమిక్, వేగంగా మారుతున్న అభివృద్ధి ల్యాండ్‌స్కేప్ మధ్య షాలిమార్ వాలెన్సియా టవర్స్ ఒక ఆదర్శ జీవనశైలి గమ్యస్థానంగా అభివృద్ధి చెందుతోంది. ఓమాక్స్ గ్రూప్ లక్నోలో ఆదాని బలమైన ఉనికికి కూడా ప్రసిద్ధి చెందింది. రాయ్‌బరేలిఓమాక్స్ సిటీ రోడ్ సమీపంలోని అమర్ షాహీద్ పాత్‌లో ఉన్న ఒక హైటెక్ టౌన్‌షిప్ విలాసవంతమైన, సౌకర్యవంతమైన జీవనశైలికి ప్రధాన ఎంపికగా ఉద్భవించింది. ఇది సమీపంలోని అన్ని నగరాలకు అద్భుతమైన కనెక్టివిటీని అందిస్తుంది.

**పెట్టుబడి పెట్టడానికి ఇదే సరైన సమయం:**

ప్రస్తుతం లక్నో, ప్రయాగ్‌రాజ్, డెహ్రాడూన్, మొహాలి, చండీగఢ్ వంటి నగరాల్లో ఆస్తి ధరలు ఆకర్షణీయంగా ఉన్నాయి. రాబోయే 10-15 సంవత్సరాలలో ఈ ప్రాంతాలలో ధరలు అనేక రెట్లు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పార్టీ కోటా అంటే ఇక యుద్ధమే

**పార్టీ పరంగా బీ.సీ రిజర్వేషన్స్ ఇస్తే ఒప్పుకోము**

**చరిత్రలో నిలిచేలా బిసి ఉద్యమాలు**

**బిసి జేఏసి చైర్మన్ దాసరి ఉషా**



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్18(నినాదం) :** పార్టీపరంగా బీసీ కోటా అమలు చేస్తామంటే సర్కారుపై ఇక యుద్ధం తప్పదని, రాజ్యాంగ సవరణతోనే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు శాశ్వత పరిష్కారం చేకూరుతుందని బీసీ జేఏసి చైర్మన్ దాసరి ఉషా స్పష్టం చేశారు.మంగళవారం మూన్ పంక్షన్ హాల్ లో బీసీ జేఏసీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. బీసీ ఉద్యమ బలోపేతం కోసం పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా అన్ని కులలాకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జిల్లా జేఏసీలో చోటు కల్పించారు.వారందికి చైర్మన్ ఉష నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దాసరి ఉషా మాట్లాడుతూ మేమెంతో మాకంతా అనే నినాదంతో బిసి రిజర్వేషన్ల సాధంకోసం ముందుకు సాగుతామని అన్నారు.బిసిలకు 42శాతం రిజర్వేషన్లకోసం జరిగే ఉద్యమంలో అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.చరిత్రలో నిలిచేలా బహుజనుల ఉద్యమాన్ని చేపడుతామని ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్య పాలన నినాదాన్ని ఎత్తుకుంటున్న పార్టీలు ప్రజలకు మాత్రం ప్రజాస్వామ్య పద్ధతిలో రిజర్వేషన్లు అమలు పరచడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నాయని ప్రశ్నించారు.రిజర్వేషన్ల సాధన కోసం బిసిల బలి కోరుతున్నారా అని ఉషా నిలదీశారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణతో ఫోన్లో మాట్లాడిన దాసరి ఉష బీసీ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరగా, ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.బీసీ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా బిసి జెఎసి వైస్ చైర్మన్ కొండి సతీష్,జెఎసి వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, పెద్దపల్లి బీసీ యూత్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీధర్,సలేంద్ర కొమురయ్య,రజక సంఘం జిల్లా అధ్యక్షులు బొడుపల్లి లక్ష్మణ్, యాదవ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ నార్ల అంజయ్య, శాలివాహన సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాయమల్లు, బొల్లం భూమేష్,అబ్దుల్ మాలిక్ ,కందుల సదాశివులు, తోట రాజ్ కుమార్,దేవరకొండ రాజేష్, విజయగిరి శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, కలవేన రవి,చెలకల యుగేందర్ యాదవ్,ఎస్ శారద, కొమ్మరాజుల సతీష్,టీరం రవి, బోడకుంట సుభాష్, వెంకటేశ్వర్లు, భూమయ్య, దాసరి రామస్వామి, కన్నం రవీందర్,బి మల్లేశం,సదయ్య, కోమటిపల్లి రాజేందర్,అలువాల రాజేందర్, తూడి సురేష్,దొడ్డ అశోక్, ఎల్లస్వామి,బొంకూరి సదయ్య, బొంకూరి ఐలయ్య,తూడి శ్రీధర్, గాజుల రమేష్,వేముల నరేష్, మొగిలి బీరయ్య,అరుణక్క,ఈరోజు రాజేంద్రప్రసాద్,తమ్ముడు బోయిన రాజ్ కుమార్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజాభివృద్ధి

**విద్యార్థులు చెడు**

**వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**అదనపు కలెక్టర్ దాసరి వేణు**



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 18 (నినాదం):** విద్యార్థులు చదువులో రాణించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలలో నాశాముక్త్ భారత్ ఐదు సంవత్సరాల వార్షికోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 4జి, 5జి, 6జి టెక్నాలజీ పరుగులెత్తుతున్న తరుణంలో దాన్ని అందుపుచ్చుకొని మరింత ముందుకు సాగాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో జీవితం అలవర్చుకొని తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి పేరు తెచ్చేలా వ్యవహరించాలన్నారు.డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను చిత్తు చేస్తుందని డ్రగ్స్ నివారణ కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాడాలన్నారు. అనంతరం విద్యార్థులు అందరితో డ్రగ్స్ నివారించాలంటూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వనజ,ఆర్డీవో గంగయ్య,ఎం.ఈ.ఓ సురేందర్ ,సిడిపిఓ కవిత,ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,సూపరిండెంట్ రాజయ్య,ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత,కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల,మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది,కళాశాల సిబ్బంది విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్‌లో సామాజిక ప్రదర్శన



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 18 (నినాదం):** జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ స్కూల్ లో మంగళవారం సామాజిక ప్రదర్శన గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు చారిత్రక స్మారకాలు, పురాతన దేవాలయాలు, వాస్తుశిల్ప నమూనాలు, పరిశ్రమలు,అలాగే పెద్దపల్లి జిల్లా ముఖ్య ప్రదేశాలు ఆకర్షణీయ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి.కరీంనగర్ కేబుల్ బ్రిడ్జ్,ఇస్రో రాకెట్, భారత పార్ల మెంట్, ఇండియా గేట్, అయోధ్య,తిరుమల తిరుపతి దేవస్థానం,సమ్మక్క,సారలమ్మ జాతర, తాజ్ మహల్, ఎన్.టీ.పీ.సీ వంటి మోడల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అలాగే విద్యార్థులు బొమ్మలమ్మ గుట్ట, బోగుల్ల గుట్ట, అండాలమ్మ దేవాలయం,గంపేశ్వర ఆలయం,రామగిరి కిలా వంటి చాలామందికి తెలియని ప్రదేశాలను ప్రదర్శించి అవగాహన కలిగించారు. వారి కృషి,నిబద్ధత ద్వారా ఈ ప్రదర్శనకు విశేష విశేషంగా ఆకట్టుకున్నాయి.పుస్తకాల ద్వారా మాత్రమే కాక,ప్రత్యక్ష అనుభవం ద్వారా కూడా వారు చాలా నేర్చుకున్నారు.సోషల్ టీచర్లు రిజ్వాన్,తేజస్విని, కృష్ణవేణి,కావ్య మార్గదర్శకత్వం అందించారు.తల్లిదండ్రులు ఈ ప్రదర్శనను సందర్శించి విజయవంతం చేశారు.ఈ సామాజిక ప్రదర్శన ద్వారా విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత,వినూత్న ఆలోచనలను బయటకు తేచ్చే విధంగా నిలిచిందని గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్,వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక,పోషకులు, విద్యార్థులు ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

# నిర్మల్‌కు జల సంజయ్ జెన్ బాగిదారి అవార్డు

**న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**జాతీయస్థాయిలో విరాజిల్లిన నిర్మల్ జిల్లా ఖ్యాతి**

**అవార్డు లభించడం పై సంతోషం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 18.(నినాదం):** మరోసారి జాతీయ వేదికపై నిర్మల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. నిర్మల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. మంగళవారం, కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్ర మానికి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికయ్యింది. అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పందిస్తూ, జిల్లాకు జలసంచాయ్-జన్ బాగీదారి అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమిష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు. అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు వీరందరికీ చెందుతుందని తెలిపారు. అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి ఉన్నారు. నిర్మల్ జిల్లాకు జల సంచాయ్- జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు స్వీకరించిన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఆరోగ్యవంతమైన యువతే దేశానికి వెన్నుముక

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీ సీతారాం**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 18(నినాదం):** ఆరోగ్యవంతమైన యువతే దేశానికి వెన్నుముక అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీతారాం అన్నారు. మంగళవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల జెడ్పిఎస్ ఉన్నత పాఠశాలలో కరీంనగర్ శ్రీ హైందవ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జగన్మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు భద్రత కలిగి మంచి ఆహారపు అలవాటును కలిగి ఉండాలన్నారు. ఆరోగ్యవంతులైన విద్యార్థులు వారి లక్ష్యాలను చేరుకోవడానికి అనుకూలంగా ఉంటుంద న్నారు.సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం అన్నట్లుగా ఇంద్రియాలలో కెల్లా అత్యంత ముఖ్యమైన ఆవశ్యకమైన ఇంద్రియము కళ్ళను సంరక్షించుకోవడంలో విద్యార్థులు జాగ్రత్తలు వహించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ శ్రీ హైందవ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జగన్మోహన్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలను వితరణ చేశారు. అదేవిధంగా ఈ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికాన్ని ప్రకటించారు. ప్రధానోపాధ్యాయులు నారాయణ సింగ్, ఉపాధ్యాయులు మార్త రమేష్, నరసింహ చారి, ఏసుమని, సంధ్యారాణి, సింధు, రైసమ్మద్ లతో పాటుగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత, డాక్టర్ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక డబ్బులకు ఆశ చూపి ప్రజలను మోసం చేస్తున్న సైబర్ నిందితుడు అరెస్ట్




**కాగజ్ నగర్ నినాదం నవంబర్ 18:** సిర్పూరు-టీ పోలీస్ స్టేషన్ పరిధిలో జూన్ 2025లో నమోదైన సైబర్ మోసం కేసుపై దర్యాప్తు చేస్తూ, పోలీసులు, వాట్సాప్, టెలిగ్రామ్ ల ద్వారా వర్క్ ఫ్రమ్ హోమ్ అని, గూగుల్ రివ్యూస్ ఇస్తే డబ్బులు పే చేస్తామని, తక్కువ మొత్తం లో మొదట పే చేసి నమ్మించి , తరువాత క్రిప్టో కరెన్సీ అండ్ వెస్ కాయిన్ లలో పెట్టుబడులు పెడితే అధిక మొత్తం లో డబ్బులు వస్తాయని నమ్మించి, అమాయకులను మోసం చేస్తున్న సైబర్ క్రైమ్ నిందితులు ఉత్తర్ ప్రదేశ్ కి చెందిన అభిషేక్ కుమార్ ను అతని బావ రాజు అత్రి ఇంకొంత మందిని గుర్తించారు. సిర్పూర్ టీ ఎస్ ఐ సురేష్, ఏ ఎస్ ఐ చంద్రశేఖర్ పీసీ హనుమంతు, సైబర్ వారియర్స్ పీసీ వినోద్ లు నోయిడా కు వెళ్లి, నాలుగు రోజులు శ్రమించి తేదీ: 15.11.2025 రోజున అరెస్టు చేసి నిందితుడు అభిషేక్ కుమార్ తండ్రి చందన్ సింగ్, నివాసం నగ్లాఅంద గ్రామం, అరెస్టు చేసిగోవర్ధన్ తాలూకా, మథుర జిల్లా, ఉత్తరప్రదేశ్ ను నోయిడా నందు అరెస్ట్ చేసి, అక్కడ కోర్టు నందు హాజరు పరిచి ట్రాన్సిట్ వారంటీ కరెంట్ పైన సిర్పూర్ టౌన్ కు తీసుకురావడం జరిగింది. అతనిని విచారించి, మరిన్ని వివరాలు సేకరించి, సైబర్ క్రైమ్ చేయడంలో నిందితుడు ఉపయోగించిన సెల్ఫోన్ను స్వాదీన పర్చుకోవడం జరిగింది, నిందితుడు తన ఆధార్ పాన్ వివరాలు ఉపయోగించి బ్యాంక్ అఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఎయిర్టెల్ ప్రెమెంట్స్ బ్యాంక్, తదితర బ్యాంక్ ఖాతాలను తెరిచి, వాటిని మోసపూరిత డబ్బు లావాదేవీలకు వినియోగించినట్లు అంగీకరించాడు. నిందితున్ని ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుంది. సిర్పూర్-టి కి చెందిన బాధితుడి నుండి నిందితులు అందరూ కలిసి సుమారు 5,00,000 లక్షలు వరకు మోసం చేసి తీసుకొని, కేవలం 10,000 వేలు మాత్రమే తిరిగి ఇచ్చినట్లు దర్యాప్తులో బయటపడింది. నిందితుడు అభిషేక్ కుమార్ , తనకు అందిన డబ్బులను వెంటనే తన బావ రాజు అత్రికి పంపించి, ఇద్దరూ ఖర్చు చేసేవారని తేలింది. ఇట్టి కేసులో మిగతా నిందితులను కూడా పట్టుకుంటామని కౌటాల సీఐ బి. సంతోష్ కుమార్ తెలిపరు. ఈ కేసును విజయవం తంగా ఛేదించిన ఎస్ ఐ సురేష్, ఏ ఎస్ ఐ చంద్రశేఖర్, కానిస్టేబుల్ హనుమంతు, వినోద్ లను ఎస్ పి అభినందించారు. ప్రజలు ఇలాంటి సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా మోసం జరిగినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు

# కాంగ్రెస్ డివిజన్ ఇన్చార్జిలు ప్రజా ప్రతినిధులా..?

**చట్టానికి లోబడి రెవెన్యూ అధికారులు పనిచేయాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంత్ గౌడ్**



**గోదావరిఖని నవంబర్ 18 (నినాదం):** రామగుండం నియోజకవర్గంలో ప్రజాస్వామ్య బద్ధంగా కాకుండా కాంగ్రెస్ నాయకుల రాచరిక పాలన కొనసాగుతుందని, రెవెన్యూ అధికారులు అండదండలతో కాంగ్రెస్ నాయకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేర్గు హనుమంతు గౌడ్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలకు అమలవుతున్న కళ్యాణ లక్ష్మి పథకంలో రామగుండం ఎమ్మెల్యే చేతుల మీదుగా, రెవెన్యూ అధికారుల నేతృత్వంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉండగా..రెవెన్యూ అధికారులు ఇవ్వాల్సిన సమాచారాన్ని డివిజన్ ఇన్చార్జిల పేరిట ఇప్పిస్తూ, గౌరవ ఎమ్మెల్యే చేతుల మీద ఇవ్వాల్సిన చెక్కుల పంపిణీని అత్యుత్సాహంతో డివిజన్ ఇన్చార్జుల చేతుల మీదుగా ఇప్పిస్తూ గతంలో సోషల్ మీడియాలో పబ్లిసిటీ చేయడం రెవెన్యూ అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయడమేనని, ప్రజాస్వామ్యంలో చట్టానికి లోబడి మాత్రమే అధికారులు వ్యవహరించాలని తెలిపారు. ఇటీవల మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్ల కాల పరిమితి ముగియగా కనీసం డివిజన్ల లో మాజీ కార్పొరేటర్లకు లేని ప్రోటోకాల్ కాంగ్రెస్ డివిజన్ ఇన్చార్జ్ లకు ఎక్కడిది అని హనుమంత్ గౌడ్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్యే స్థానాన్ని గౌరవిస్తామని, డివిజన్ ఇన్చార్జిల పేరుతో అధికారిక కార్యక్రమాలు రెవెన్యూ అధికారుల అండతో చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదని హితవు పలికారు. అత్యవసర పరిస్థితులలో ఏదైనా కారణాలవల్ల క్యాంప్ ఆఫీసులో చెక్కులు పొందలేని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తిరిగి సంబంధిత ఎమ్మార్వో కార్యాలయంలో చెక్కులు పొందవచ్చని ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత రెవెన్యూ అధికారులకు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## బీసీల ఐక్యత చాటేందుకు కృషి

**బీసీ జేఏసీ కన్వీనర్‌గా బొంకూరి ఐలయ్య యాదవ్**



**సుల్తానాబాద్, నవంబర్ 18 (నినాదం):** బీసీల ఐక్యత చాటేందుకు తనవంతు కృషి చేస్తా నని నూతన మండలబిసి జేఏసీకన్వీనర్ బొంకూ రి ఐలయ్య యాదవ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష మంగళవారం సుల్తానా బాద్ మండల బీసీ జేఏసీ కన్వీనర్‌గా బొంకూరి ఐలయ్య యాదవ్‌ను నియమించారు.ఈ సందర్భం గా బొంకూరి ఐలయ్య మాట్లాడుతూ, మండల బీ సీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అ న్నారు. గ్రామాల వారీగా బీసీల సమస్యలను సేక రించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప రిష్కరించేందుకు కృషి చేస్తాననితెలిపారు.తన నియమకానికి సహకరించిన చైర్మన్ దాసరి ఉషకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల బీసీ జేఏసీ కా ర్యకలాపాలను మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఇంటెలిజెన్స్ డి. జి.కి విన్నవించిన ఎమ్మెల్యే పటేల్**



**నిర్మల్ ప్రతినిధి,(బాసర) నవంబర్ 18.(నినాదం) :** బాసర లో చత్రపతి శివాజీ మహారాజ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మంగళవారం హైదరాబాదులో తెలంగాణ ఇంటలిజెన్స్ డిజి విజయ్ కుమార్ ను కలిసి విన్నవించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠినంగా ఉండాలన్నారు. దేశం కోసం, ధర్మరక్షణ కోసం పనిచేసిన మహానీయులను కించపరచడం సరికాదన్నారు. నిందితులను కఠినంగా శిక్షిం చాలని మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల న్నారు. అనంతరం లా అండ్ ఆర్డర్ ఎడీజిపి మహేష్ భగవత్ ను కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణపై వారితో మాట్లాడారు

# మత్తు రహిత భారత దేశమే మన లక్ష్యం

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**




**సుల్తానాబాద్, నవంబర్ 18(నినాదం):** మత్తు రహిత భారత దేశమే మన లక్ష్యమని ము న్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్ స్పష్టం చేశా రు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నషా ము క్తభారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.డ్రగ్స్ ముక్త భారత్ గా తీర్చిదిద్దడమే ల క్ష్యంగా మెప్మా ,మున్సిపల్ సిబ్బంది ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులతో నెహ్రూ చౌక్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు నియంత్రణ కోసం జరుగుతున్న పోరాటంలోప్రతి ఒక్కరూ భా గస్వామ్యం కావాలని, డ్రగ్స్ రహిత జీవన శైలి అ నుసరిస్తూ, మన చుట్టూ ఉన్న ఎవరు డ్రగ్స్ బారి న పడకుండా మన వంతు కృషి చేయాలని తెలి పారు. యువత జీవితాలను డ్రగ్స్ మహమ్మారి నాశనం చేస్తుందని, సరదా కోసం కూడా ఎటువం టి చెడు అలవాట్ల వైపు దృష్టి సారించవద్దని సూ చించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికా రి ఆరేపల్లి రాజయ్య, మేనేజర్ అలీముద్దీన్, ప్రిన్సి పల్ రత్నాకర్ రెడ్డి, మెప్మా సీఈఓ స్వరూప, ప్రభు త్వ పాఠశాల విద్యార్థులు, ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంను కలిసిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి,( హైదరాబాద్) నవంబర్ 18.(నినాదం) :** సౌత్ సెంట్రల్ రైల్వే జి. ఎం. శ్రీ వాస్తవ్ ను హైదరాబాద్ లో మంగళవారం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కలిశారు. సయగావ్ అండర్ బ్రిడ్జి నిర్మాణం, అన్ని రైళ్ల ను బాసరలో స్టాప్ ఉండే విధంగా చూడాలని కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరకు దేశం నలుమూలల నుండి భక్తులు వస్తారని వ్యవస్థను మరింత మెరుగుపరచాలని కోరారు. బాసర రైల్వే స్టేషన్లో ఆగాల్సిన రైళ్లు, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఆయన వెంట సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఉన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ తల్లి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**యువ నాయకులు బోస్లే బాజీరావు పటేల్**



**నిర్మల్ ప్రతినిధి, (బాసర్) నవంబర్ 18.(నినాదం) :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లోని బాసర మండల కేంద్రంలో ఒక వర్గానికి చెందిన దుండగుడు హిందువులు ఆరాధ్య దైవంగా భావించే చత్రపతి శివాజీ మహారాజ్ తల్లి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది, దీనికి నిరసనగా హిందూ సంఘాలు, కుల సంఘాలు, గ్రామ యువకులు, పెద్దలు, నియోజకవర్గ యువ నాయకులు బాజీరావు, బిజెపి మండల అధ్యక్షులు పుట్నాల సాయినాథ్, మాజీ అధ్యక్షులు కిషోర్ దేశాయ్, ప్రతాప్ రావు,, మాజీ జెడ్పిటిసి అధ్యక్షులు రాజేశ్వర్, బిజెపి బాసర మాజీ టౌన్ అధ్యక్షులు సుభాష్ యాదవ్ ,రమేష్ , గంగాధర్, మారుతి పటేల్, శివాజీ, యోగేష్ , యువకులు ప్రధాన రహదారి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఏఎస్పీతో మాట్లాడుతూ దుండగున్ని ఎట్టి పరిస్థితిలో వదులద్దని, కఠినాతి కఠినంగా శిక్షించాలని కోరడం జరిగింది, ఏఎస్పి అవినాష్ హామీ మేరకు నిరసన కార్యక్రమం విరమించడం జరిగింది.

# తక్షణమే పత్తి కొనుగోలు చేయాలి

**రైతులను ముంచుతున్న ప్రభుత్వ నిభంధనలు**

**ఎకరాకు 7 క్వింటాళ్ల నిబంధన ఎత్తివేయాలి**

**పత్తి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) :** పత్తి కొనుగోలు మార్కెట్ యార్డు లో తక్షణమే ఏర్పాటు చేసి, ఎలాంటి నిబంధనలు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లిలో వ్యవసాయ మార్కెట్ ఎదురుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ జడ్పీ చైర్మన్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్,రామగుండం మాజీ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరకంటి చందర్లతో కలిసి సి.సి.ఐ పత్తి కొనుగోళ్లలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను సడలించి రైతుల వద్ద నుండి పత్తిని కొనుగోలు చేయాలని రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అకాల వర్షాలు అతివృష్టి కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేయాల్సింది పోయి,పత్తి సీ.సీ.ఐ కొనుగోళ్లలో తెచ్చిన మార్పులు రైతులను మరింతగా ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిబంధనలను తక్షణమే ఉపసంహరించుకొని రైతుల వద్ద నుండి వెంటనే పత్తి కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల వద్ద నుండి ఎకరాకు కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనే నిబంధన సరికాదని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నిబంధనను తీసుకురావడం దారుణమని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. ఒకవైపు తేమశాతంతేమ శాతం, మరోవైపు యాప్ లలో నమోదు చేయాలంటూ కొర్రీలు,ఎల్1,ఎల్ 2 ల పేరిట దూర భారం,పక్కనే ఉన్న జిన్నింగ్ మిల్లుకు తీసుకుపోయే అవకాశం లేకుండా,ఏ జిల్లాలో ఆ జిల్లాలో అంటూ ఎక్కడో ఉన్న జిన్నింగ్ మిల్లులకు అమ్ముకోవాలని పేర్కొనడం,ఇలాంటి అనేక నిబంధ నలతో రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన విమర్శించారు. ?పత్తి కొనుగోలు కేంద్రాలను కేవలం జిన్నింగ్ మిల్లుల్లో కాకుండా,రైతులు తమ పంటను అమ్ముకోవడానికి అనువుగా ఉండేలా మార్కెట్ యార్డుల్లోనే అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వరి,పత్తి,మొక్కజొన్న వంటి పంటలు అకాల వర్షాల కారణంగా దెబ్బతిని, రైతులు ఏమాత్రం కోలుకోలేని పరిస్థితిలో ఉన్నారని,ఇలాంటి సమయంలో దారుణమైన ఆంక్షలు, నియమాలు పెట్టి రైతులను ఇబ్బంది పెట్టడం శోచనీయమని అన్నారు. తక్షణమే కొనుగోలు నిబంధనలను ఎత్తివేసి, రైతులు ఎక్కడ వీలైతే అక్కడ అమ్ముకునే పరిస్థితిని తీసుకురావాలని,అలాగే నష్టపోయిన రైతుల కడగండ్లను,కష్టాలను తుడిచివేసే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, పెద్దపల్లి జిల్లా మాజీ రైతు సమన్వైనా అధ్యక్షుడు అశోక్ రెడ్డి,మాజీ ఎం.పీ.పీ సంపత్,స్రవంతి మోహన్ రావు, సింగిల్ విండో చైర్మన్ సందీప్,పట్టణ అధ్యక్షుడు పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్,గణపతి,మండల అధ్యక్షుల బిరెడ్డి వెంకట్ రెడ్డి,రాంరెడ్డి,జిల్లా టీఆర్ఎస్వి యూత్ ప్రెసిడెంట్ కొయ్యడ సతీష్ గౌడ్,సుర శ్యామ్,రాజమల్లు,సదానంద,బైరాన్ రమేష్,గొడుగు మల్లేష్,జంగా శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ మోబిన్,చంద్రశేఖర్, పెంచల శ్రీధర్,స్వామి,కార్తీక్,బిక్షపతి, ఖమ్మం పల్లి దుర్గయ్య, విజయ,పాపయ్య,కప్పల ప్రవీణ్, సలేంద్ర రాములు,తీగల సదయ్య, సంజీవ్ రెడ్డి,బి.ఆర్.ఎస్ నాయకులు మరియు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్వాసిత మహిళలకు ప్రలోభాలు

దారికి రానందుకు

# బెదిరింపులు?

## బరితెగిస్తున్న బూడిద మాఫియా

**ఓ మహిళను సహకార సంగంలోంచి తొలగించిన వైనం**

**కుందనపల్లి నిర్వాసితులకు అండగా ఎంపీ వంశీ**

**ఢిల్లీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ**

**బూడిత తీతలో అనుమతిలేని మిషన్లు**

**పట్టించుకోని ఎన్టీపీసీ బాధ్యులు**




**గోదావరిఖని, నవంబరు 18(నినాదం):** పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ యాష్ పాండును కొళ్లగొడుతున్న బూడిద మాఫియా పూర్తిగా బరితెగించింది.తొలుత బుజ్జగించి వినకుంటే వ్యక్తిగత వేదింపులకు గురిచేస్తోంది.ప్రాజెక్టు భూములిచ్చి సర్వం కోల్పోయిన నిర్వాసితుల పరిస్థితి చివరకు దయనీయంగా మారింది. నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకున్న మిషన్ ను అక్రమంగా నిలిపివేసి ఎన్టీపీసీ యాజమాన్యం అనుమతుల్లేని మిషన్లకు ఎంట్రీ ఇచ్చింది. తద్వారా సదరు మాఫియాతో యాజమాన్యం చేతులుకలిపిందనేది స్పష్టమవుతోంది.

**జరిగింది ఇది ...**

ఎన్టీపీసీ యాష్ పాండ్ భూ నిర్వాసితులైన కుందనపల్లి,మొగల్ పహాడ్ గ్రామాల ప్రజలకు ఇక్కడి బూడిద మాఫియాకు కొద్దిరోజులుగా వివాదం సాగుతోంది. స్థానికత్వంతో సహా అన్ని అనుమతులతో బూడిద టెండర్ దక్కించుకున్న ఈ నిర్వాసిత కాంట్రాక్టర్లను పనులు చేసుకోనీకుండా మరో గ్యాంగ్ అడ్డుకుంది.



కాగా సదరు గ్రామస్తులు పోలీసుల్ని సైతం ఆశ్రయించినా ఫలితం లభించకపోవటంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న సదరు బూడిద మాఫియా కొత్తనాటకానికి తెరలేపినట్లు తెలిసింది. సోమవారం రాత్రి ఆ గ్రామాల మహిళల్ని కలిసి ఒక్కో గ్రూపు నుండి ఇద్దరు చొప్పున మొత్తం 20 మహిళా గ్రూపులకు ఎంతో కొంత ఇస్తామని ఆశచూపారు.దానికి అక్కడి మహిళలు ఆగ్రహం వ్యక్తంచేస్తూ మాఫియా మెంబర్లను తరిమివేసినట్లు తెలిసింది. దీంతో అక్కడి ఓ మహిళపై పగపెంచుకున్న సదరు మాఫియా వాళ్ల బాస్ తో చెప్పి సంఘం నుండి ఆమె సభ్యత్వాన్ని తొలగించినట్లు సమాచారం. ఇది తెలిసి ఆ మహిళ బోరున విలపిస్తోంది.

**రెండింటికి అనుమతులు, ఐదింటితో పనులు....**

ఇలా ఉండగా అన్ని రకాల అనుమతులతో వెళ్లిన నిర్వాసిత కాంట్రాక్టర్ల మిషన్ను పక్కన పెట్టించిన ఎన్టీపీసీ యాజమాన్యం, అక్కడ ఓ మూడు మిషన్లు అక్రమంగా నడుస్తున్నా పట్టించుకోవటంలేదు. పైగా వాటికి రక్షణ కల్పిస్తోంది. దీంతో ఇదేమి న్యాయమని యాజమాన్యాన్ని ప్రశ్నిస్తూ మాఫియాతో ఏమైనా కుమ్మక్కయ్యారా అని నిర్వాసిత కాంట్రాక్టర్లు నిలదీస్తున్నారు.

**బాధితులకు ఎంపీ భరోసా....**

కాగా కొద్దిరోజులుగా తమకు జరుగుతున్న అన్యాయాన్ని స్థానిక ఎంపీ వంశీకి బాధితులు చెప్పుకున్నట్లు సమాచారం. స్పందించిన ఆయన ఢిల్లీలోని ఎన్టీపీసీ ప్రధాన బాధ్యులు, విజిలెన్స్,సిబీఐ తదితరుల దృష్టికి విషయాన్ని చేరవేసి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# మాదకద్రవ్యాలతో జీవితాన్ని విచ్ఛిన్నం చేసుకోవద్దు

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.. ఎస్పీ నారాయణ రెడ్డిల హితవు**




**వికారాబాద్, నవంబర్ 18 (నినాదం):** వికారాబాద్ జిల్లాలో మిషన్ పరివర్తన భారత్( నషాముక్తుభారత్ ) కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల అనంతగిరిపల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని వారు సన్మార్గంలో నడిచినప్పుడే మెరుగైన భావిభారత పౌరులుగా రూపాంతరం చెందుతారని అన్నారు. వారి నడవడికపైనే దేశ ప్రగతి రాతచక్రాలు కదులుతాయని హితవు పలికారు. నేటి యువత దేశానికి ఆయువుపట్టని పురోగతికి పునాదులని ఆయన అభి వర్ణించారు. సమాజంలో నేడు కొందరు చెడు వ్యాసనాలకు అలవాటు పడి బంగారు భవితను చేజేతుల నాశనం చేసుకుంటున్న వారి పట్ల సమాజం ఆందోళన చెందుతున్నదని ఆయన అన్నారు. నేడు స్వచంధంగా ప్రతి యువకుడు ఈ విషయంలో భాగస్వాములై సాటి వారిని మేల్కొలపాలని పిలుపునిచ్చారు. దేశ పునర్నిమాణంలో యువత ప్రధాన భూమికను పోషించాలని సూచించారు. రోజు రోజుకు సమాజమంతా ఆయా విధాల కలుషితంతో నిండిపోయిందని అందులో భాగంగానే నషాముక్తుభారత్, మిషన్ పరివర్తన భారత్ కార్యక్రమాన్ని మాదకద్రవ్యాల నియంత్రణ మండలి వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహణలో భాగంగా విద్యార్థులకు చదువుతున్నటువంటి విద్యార్థులు ఎటువంటి మాదకద్రవ్యాల అలవాటు పడకుండా జీవితాన్ని అందంగా తీర్చిదిద్దుకోవాలని భావిస్తూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో మీలో ఎవరు ఏ స్థాయికి ఎదుగుతారో తెలియదని మీలో కొందరు ఐఏఎస్, ఐపీఎస్, రాజకీయ నాయకులు, తదితర రంగాల్లో రాణించే ఆణిముత్యాలు ఉంటారని భవితకు పూలబాటలు వేసుకునే అరుదైన అవకాశం విద్యార్థి దశగా సాగాలన్నారు. సమాజంలో లభించే డ్రగ్స్, పొగత్రాగడం,పాన్ పరాగ్ గంజాయి వంటి మత్తు పదార్థాలు, మత్తునిచ్చే చాక్లెట్లు, మత్తు పానీయాలకు అలవాటు పడకుండా జాగ్రత్త పడాలని తెలియజేశారు. విద్యార్థులు భవిష్యత్తు పైననే దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ప్రభుత్వం అంధించిన సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలలో ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని ఉపాధ్యాయులు దేవుళ్ళతో సమానమని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో అత్యంత పేదవిద్యార్థులు మాత్రమే విద్యాభ్యాసం చేస్తారాని వారికి సరైన న్యాయం చేయాలని చెప్పారు. విద్యార్థులు సహితం కుటుంబ పరిస్థితులను తల్లిదండ్రుల ఆశయాలను బేరిజు వేసుకుని మసులుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ కె నారాయణరెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ అనేవి మనిషి జీవితాన్ని నాశనం చేస్తాయని మనిషి ఎదగడాన్ని అడ్డుకుని జీవిత లక్ష్యానికి ఆటంకంగా మారుతాయని అన్నారు. విద్యార్థి దశ ఉన్నతమైనదని చెప్పారు. ఈ దశలోనే ఏది సాధించాలన్నా సాధించడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. డ్రగ్స్ లాంటి మాదక ద్రావ్యాలకు అలవాటు పడినట్లయితే జీవితం పూర్తిగా నాశనం అవుతుందని హెచ్చరించారు. పాడై యిపోయిన వ్యక్తి తోపాటు వారి కుటుంభానికి, మిత్రులకు సమాజానికి దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన మిత్రులు, కుటుంబ సభ్యులు ఎవరైనా ఉన్నట్లయితే 1098 చైల్డ్ హెల్ప్ లైన్,లేదంటే 14446 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని అన్నారు ఈ నంబర్ల ఫోన్ చేసినట్లయితే ఎటువంటి ఇబ్బంది ఉండదని అన్నారు. సమాచారం అంధించిన వారి పేర్లను గొప్యంగా ఉంచుతారని చెప్పారు. ఎవరైతే డ్రగ్స్ భారీనా పడ్డారో వారికి సరైనా %జూ%కౌన్సిలింగ్ ఇచ్చి డ్రగ్స్ నుంచి విముక్తులను చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాఠశాల ఆవరణను, వసతి గదులను,భోజనశాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని విద్యలో ముందుండే విధంగా చూడాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మేము డ్రగ్స్ అలవాటు పడమని డ్రగ్స్ నియంత్రణలో భాగస్వామ్యం అవుతామని అధికారులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా మాదకద్రవ్యాల నియంత్రణ గోడపత్రికను విడుదల చేశారు. పాఠశాల సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ జేజే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మా పాఠశాలలోని విద్యార్థులకు ఎటువంటి అసభ్యకర ప్రవర్తనలు గాని, డ్రగ్స్ అలవాట్లు కాని ఏలాంటివి దూరలావాట్లు లేవని తెలియజేస్తూ మీరు సూచించిన సూచనలను తప్పనిసరిగా పాటిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థులకు గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్,ఎస్పీ, నిర్వహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూవో కృష్ణవేణి, డిపిఆర్ఓ చెన్నమ్మ, ఈవో గీత ఐసిపిఎస్ అరుణ సఖి, సిఏ యశోద, ఎఫ్ఎల్సి రాందాస్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ సరసన మరోమారు రమ్యకృష్ణ

యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు.తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు.ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి ముద్దు గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది. రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్- రమ్యకృష్ణ జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి. 1998 తరువాత ఈ జంట మళ్లీ కలిసి కనిపించలేదు. దాదాపు 27 ఏళ్ళ తరువాత మరోసారి ఈ జంట ఈ రీమేక్ తో కలవనున్నారు.



అప్పటి కెమిస్ట్రీ ఇప్పుడు కూడా వర్క్ అవుతూ అవుతుందని అంటున్నారు. మరి ఇందులో ఎంత నిజముంది అనేది తెలియాల్సి ఉంది.



## జక్కన్న వ్యాఖ్యలపై వానరసేన మండిపాటు



ఇటీవల హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'వారణాసి' సినిమా టైటిల్స్ గ్లింప్స్ వేడుకలో జక్కన్న చేసిన వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బతీశాయని రాష్ట్రీయ వానరసేన ఎస్ఎస్ రాజమౌళిపై సరూర్ నగర్ పోలీసుకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, రాజమౌళి పై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన కార్యక్రమంలో సాంకేతిక సమస్య తలెత్తింది. రాజమౌళి బాధతో పాటు అసహనానికి గురయ్యారు. స్టేజి మీద ఆయన మాట్లాడుతూ.. 'నాకు దేవుడి మీద నమ్మకం లేదు. నా తండ్రి విజయేంద్రప్రసాద్ నాతో మాట్లాడుతూ.. 'టెన్షన్ పడకు. అంతా హనుమ చూసుకుంటాడు. వెనకుండి నడిపిస్తాడు' అన్నారు. కానీ, సాంకేతిక లోపం కారణంగా ఈవెంట్ ఆగినపుడు ఇలాగేనా నడిపించేది అని కోపం వచ్చింది. నా భార్య రమాకు హనుమాన్ అంటే చాలా ఇష్టం. కానీ, ఎందుకిలా అయిందని నాకు కోపం వచ్చింది' అని అన్నారు. హనుమంతుడిపై చేసిన వ్యాఖ్యలు వివాదం కొనసాగుతుండగా 'వారణాసి' టైటిల్పై ఫిల్మ్చాంబర్లో మరో నిర్మాత ఫిర్యాదు చేశారు.

## త్వరలోనే ఉస్తాద్ భగత్ సింగ్ పూర్తి

NINADAM CINEMA

### దర్శకుడు హరీష్ శంకర్ కీలక ప్రకటన



గబ్బర్సింగ్ తర్వాత పవర్స్టార్ పవన్ కల్యాణ్ , హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' కొన్ని సన్నివేశాలు మినహా ఈ చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తయింది. మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సాంగ్లో వింటేజ్ లుక్ను రివీల్ చేశారు. మళ్లీ ఇప్పటిదాకా సినిమా గురించి ఎలాంటి అప్డేట్ లేదు. అయితే సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ త్వరలోనే రిలీజ్ చేస్తామంటూ ఇటీవల టీమ్ చిన్న హింట్ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా దర్శకుడు హరీష్ శంకర్ అధికారికంగా వెల్లడించారు. అల్లరి నరేష్ హీరోగా నటించిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్కు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్డేట్ గురించి అడగ్గా... 'చిన్న కరెక్షన్... ఉస్తాద్ గురించి చిన్న న్యూస్ ఉండదు. పెద్ద న్యూస్ ఉంటుంది. డిసెంబరులో ఫస్ట్ సాంగ్ వస్తుంది. త్వరలోనే డేట్ చెబుతాం. డిసెంబర్ 31కి మీకు జోష్ వస్తుందందని చెప్పగా ఫ్యాన్స్ ఫుల్ జోష్ ఫీలయ్యారు. పవన్కల్యాణ్ సరసన రాశీఖన్నా, శ్రీలీల నాయికలుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల రాశీఖన్నా కూడా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. అలాగే పవన్కు సంబంధించిన షూట్ మొత్తం పూర్తయింది.

## పట్టాలకెక్కనున్న జై హనుమాన్



తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృందం నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్తే అవుతుంది.అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, రెమ్ షో ఎంటర్టైన్మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్ఛాంబర్లో పెట్టారు. వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.

## మహారాణి నయన అడుగు పెట్టింది



నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఎన్బీకే 111' వర్కింగ్ టైటిల్తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేశారు. మంగళవారం నయన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సినిమాలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియో పంచుకున్నారు త్వరలోనే ఈ చిత్రం నుంచి మరిన్ని అప్డేట్స్ వస్తాయని వెల్లడించింది. నవంబర్ 26న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు తెలిపింది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787